



19 వ వసంతంలోకి ...

# సూర్య

నేటి దినపత్రిక
www.suryaa.com

ఉత్తరాంధ్ర
విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం

బుధవారం 04-02-2026 పేజీలు : 21

# నేడు 'మహా' బడ్జెట్

- రూ. 4,047 కోట్లతో ముసాయిదా సిద్ధం
- బుధవారం కౌన్సిల్ ముందుకు రానున్న అంచనాలు - రూ.1018.18 కోట్లతో ఇంజనీరింగ్‌కు సింహభాగం
- ఆదాయంపై ఆస్తి పన్ను ఆశలు

(వార్త 6వ పేజీలో )



## ఇండియన్ ఫ్లీట్ రివ్యూ కు

# కట్టుదిట్టమైన భద్రత..!




6 లో

## ఐఎఫ్ఆర్ కు బీచ్ రోడ్డును

# ఆకర్షణీయంగా తీర్చిదిద్దండి



- జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

2వ పేజీలో



## రైల్ రోబోకాప్ "ఏఎస్‌సి అర్జున్"

# అద్భుత విజయం

- డేటా బేస్ తో నేరస్థుల గుర్తింపు
- పాత నేరస్థుల అరెస్ట్

విశాఖపట్నం, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్: ఇటీవల విశాఖపట్నం రైల్వే స్టేషన్ లో రైల్వే డిఆర్ఎం లలిత్ బ్రో చేతుల మీదుగా ప్రారంభించిన రైలు రోబోకాప్ అర్జున్ రోబో అద్భుత ప్రతిభ కనబరిచింది పాత నేరస్తులను పసిగట్టి పట్టించి ఇచ్చింది ఔరా అనిపించింది.

(తరువాయి 2వ పేజీలో)

## సూపర్ బజార్ సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులో

# కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు



2వ పేజీలో

## మల్కాపురంలో అక్రమ

# పిడిఎస్ రైస్ గుట్టు రట్టు..

- పేదల బియ్యంపై దొంగల కన్ను
- మల్కాపురం పోలీసుల మెరుపు దాడి
- 25 బ్యాగ్‌లతో ఒక టన్ను బియ్యం స్వాధీనం
- కేసు నమోదు దర్యాప్తు ప్రారంభం

2వ పేజీలో



# మల్కాపురంలో అక్రమ పిడిఎస్ రైస్ గుట్టు రట్టు..

**మల్కాపురం, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** విశాఖ నగరంలో అక్రమ బియ్యం వ్యాపారంపై మల్కాపురం పోలీసులు కొరడా ఝుళిపించారు. మల్కాపురం పోలీసు స్టేషన్ పరిధిలోని బాపూజీ కాలనీ-ప్రకాశ్ నగర్ ప్రాంతంలో అక్రమంగా నిల్వ చేసిన పౌర సరఫరాల బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. పక్కా సమాచారంతో నిర్వహించిన దాడుల్లో 25 బ్యాగ్‌లతో సుమారు ఒక టన్ను అక్రమ పిడిఎస్ బియ్యంను స్వాధీనం చేసుకున్నారు. పేదలు,నిరుపేదలకు అందాల్సిన ప్రభుత్వ బియ్యాన్ని దారి మళ్లించి అక్రమంగా నిల్వ చేసి, ఇతర ప్రాంతాలకు తరలించే ప్రయత్నం జరుగుతున్నట్లు పోలీసుల దృష్టికి వచ్చింది. వెంటనే అప్రమత్తమైన మల్కాపురం పోలీసులు ప్రత్యేక బృందాలతో ప్రకాష్ నగర్ ప్రాంతంలో తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో భారీ మొత్తంలో పిడిఎస్ బియ్యం బయటపడటంతో అధికారులు అవాక్కయ్యారు. అక్రమంగా నిల్వ చేసిన బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు,ఈ వ్యవహారానికి సంబంధించి సీఐ గోలాగని అప్పారావు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ అక్రమ రవాణా వెనుక ఎవరి ప్రమేయం ఉందన్న అంశంపై లోతుగా విచారణ చేపడుతున్నట్లు తెలిపారు. గతంలో కూడా ఇలాంటి అక్రమ కార్యకలాపాలు జరిగాయా? ఎవరికెవరికీ సంబంధాలు ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. ప్రభుత్వ పథకాలను దుర్వినియోగం చేస్తూ పేదల హక్కులను హరిస్తే సహించేది లేదని పోలీసులు స్పష్టం చేశారు. అక్రమ బియ్యం నిల్వలు, రవాణాపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నగరమంతటా ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై నిఘా మరింత పెంచినట్లు వెల్లడించారు.ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని, పిడిఎస్ బియ్యం అక్రమంగా నిల్వ చేయడం లేదా తరలించడం గురించి సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. పోలీసుల చురుకైన చర్యలతో అక్రమ బాగోతాన్ని బట్టబయలు చేశారు.

# రైల్ రోబోకాప్ "ఏ ఎస్ సి అర్జున్" అద్భుత విజయం

మొదటిపేజీ తరువాయి

ఈ సంఘటన మంగళవారం నాడు విశాఖపట్నం రైల్వే స్టేషన్లో జరిగింది. విశాఖపట్నం రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల భద్రతను పటిష్టం చేయడంలో ఒక కీలక మైలురాయి నమోదైంది ఏఐ (ఏ ఐ) ఆధారిత ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ (ఎఫ్ ఆర్ ఎస్) కలిగిన " అర్జున్" రోబో సాయంతో, రికార్డుల్లో ఉన్న పాత నేరస్థులను రియల్ టైమ్‌లో గుర్తించి పట్టుకోవడం సాధ్యమైంది.ఈ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఈ విధంగా ఉన్నాయి ?సోమవారం రాత్రి సుమారు 20:10 గంటల సమయంలో, నిఘా మరియు గస్తీలో ఉన్న "ఏ ఎస్ సి అర్జున్" రోబో, ఒక అనుమానితుడి ముఖాన్ని తన డేటాబేస్‌లోని నేరస్థుల చిత్రాలతో పోల్చి చూసింది.అవి మ్యాచ్ అవ్వగానే వెంటనే విశాఖపట్నం ఆర్పీఎఫ్ సిసిటివి కంట్రోల్ రూమ్‌కు అలర్ట్ పంపింది. అలర్ట్ అందుకున్న సిసిటివి హెడ్ కానిస్టేబుల్ బి.ఎస్. నారాయణ లైవ్ ఫీడ్‌ను పరిశీలించి, వెంటనే ఆన్ డ్యూటీ సబ్ ఇన్‌స్పెక్టర్ వి. కీర్తి రెడ్డి మరియు వాల్తేర్ డివిజన్ క్రైమ్ ప్రివెన్షన్ డిటెన్షన్ స్క్వాడ్ బృందాన్ని అప్రమత్తం చేశారు. అప్రమత్తమైన బృందం సమన్వయంతో తనిఖీలు చేపట్టి, హడప శివ (39 ఏళ్లు) మరియు అతని అనుచరుడు జి. బంగారును విజయవంతంగా పట్టుకున్నారు. నేర చరిత్ర వీరిద్దరి వద్ద ఎటువంటి ప్రయాణ టిక్కెట్లు లేకపోవడంతో ఆర్పీఎఫ్ పోస్టుకు తరలించి విచారించగా విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి వీరిద్దరూ రాయగడ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హార్డ్‌కోర్ పాత నేరస్థులు. వీరిపై గత కొన్ని సంవత్సరాలుగా దొంగతనం, దోపిడీ, డకాయితీ, దాడి మరియు ఆయుధ చట్టం కింద అనేక తీవ్రమైన కేసులు ఉన్నాయని తెలిసింది.అనంతరం వీరిని జీఆర్పీ విశాఖపట్నంకు అప్పగించి, ఆర్పీఎఫ్ మరియు జీఆర్పీ బృందాలు సంయుక్తంగా విచారణ చేపట్టాయి. నిందితులు ఎటువంటి అనుమతి లేకుండా స్టేషన్‌లోకి ప్రవేశించినట్లు మరియు ఎంట్రీ పాయింట్ వద్దనే ఏఐ టెక్నాలజీ ద్వారా దొరికిపోయినట్లు నిర్ధారించారు. వీరిపై భారతీయ రైల్వే చట్టం, 1989 ప్రకారం చర్యలు తీసుకున్నారు మరియు తదుపరి చర్యల కోసం రాయగడ పోలీసులకు సమాచారం అందించారు. ఈ సందర్భంగా ?డివిజనల్ రైల్వే మేనేజర్ శ్రీ లలిత్ బోహ్రా మాట్లాడుతూ "రద్దీగా ఉండే బహిరంగ ప్రదేశాల్లో నేరస్థులను గుర్తించడంలో ఏఐ ఆధారిత టెక్నాలజీ ఎంత ప్రభావవంతంగా పనిచేస్తుందో ఈ ఘటన నిరూపించిందని రైల్ రోబోకాప్ 'ఏ ఎస్ సి అర్జున్' ద్వారా ప్రయాణికుల భద్రతను మరింత మెరుగుపరుస్తున్నాము అని తెలియజేసారు.

# ఐఎఫ్ఆర్ కు బీచ్ రోడ్డును ఆకర్షణీయంగా తీర్చిదిద్దండి

**• జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**



**విశాఖపట్నం, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ నౌకాదళ సమీక్ష (ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ) కు దేశ విదేశాల నుండి ఎంతోమంది అతిథులు వస్తారని అందుకు విశాఖ బీచ్ రోడ్డును ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. ఈ నెల 15వ తేదీ నుండి జరుగనున్న ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ కొరకు జీవీఎంసీ పనులపై ఆర్కే బీచ్ పరిసర ప్రాంతాలను జీవీఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ ముందుగా ఆర్కే బీచ్ వద్ద ఒక పొర వేసిన బీటీ రోడ్డును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 15న నిర్వహించే ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూకు ఎంతోమంది దేశ విదేశాల నుండి అతిథులు వస్తారని అందుకు విశాఖ బీచ్ రోడ్డును ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించామన్నారు. బీచ్ రోడ్డులో , బీచ్ లో వ్యర్థాలు లేకుండా పారిశుధ్య కార్మికులతో వ్యర్థాలను ఎప్పటికప్పుడు తరలించాలని, బీచ్ క్లీనింగ్ మిషన్ల సహాయంతో ఇసుకలోని వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని , రాత్రి పారిశుధ్య పనులపై నిత్య పర్యవేక్షణ జరపాలని ప్రజా ఆరోగ్య అధికారులను ఆదేశించారు. విద్యుత్ దీపాలు, సోలార్ లైటింగ్ అన్ని పూర్తిస్థాయిలో వెలిగేలా నిరంతర పర్యవేక్షణ జరుపుతూ తగిన చర్యలు చేపట్టాలని, ఫుట్ పాతులను మరమ్మతులు చేపట్టి పెయింటింగ్ పనులు, రోడ్డు మార్కింగ్ లు పూర్తి చేయడంతో పాటు సెంటర్ మీడియన్లను వ్యర్థాలు లేకుండా ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను, హార్టికల్చర్ అధికారులను ఆదేశించారు. ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, ప్రజా ఆరోగ్య విభాగం అధికారులు ఇంటర్నేషనల్ ఫీట్ రివ్యూ పూర్తయ్యేవరకు సంయుక్త కార్యాచరణ చేపట్టి సంబంధిత పనులను వెంటనే పూర్తయ్యేలా చూడాలన్నారు. విశాఖ లో నిర్వహించే ఫ్లీట్ రివ్యూ కు విశాఖ మ్యూజియమును అతిథులు, సందర్శకులు సందర్శిస్తారని అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేయడంతో పాటు మ్యూజియంను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ పి. నల్లనయ్య ,ప్రధాన ఇంజనీరు పీవీ సత్యనారాయణ రాజు, ఈస్ట్ జోన్ జోనల్ కమిషనర్ కె .శివప్రసాద్, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్, పర్యవేక్షక ఇంజనీర్లు సంపత్ కుమార్ ఏడుకొండలు తిరుమలరావు, కార్యనిర్వాహక ఇంజనీర్లు గంగాధర్, మురళీకృష్ణ ,సహాయక వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రంగాతో అంబటి కి పోలికా?



**విశాఖపట్నం, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** వంగవీటి రంగా వంటి మహా నాయకుడితో అంబటి రాంబాబు ను పోల్చడం సిగ్గుచేటని వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పేదల కోసం ప్రాణాలు అర్పించిన వంగవీటి రంగా స్థాయికి అంబటిని తీసుకురా వడం వైసీపీ నాయకుల దిగ జారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని రంగా వంటి నేతతో పోల్చడం అవమానకరమని ఆయన వ్యాఖ్యానించారు. వంగవీటి రంగా పేరు పలకడానికి కూడా అర్హత లేని వ్యక్తిని ఆయనతో సరిపోల్చడం ప్రజల మనోభావాలను దెబ్బతీసే చర్యగా పేర్కొన్నారు. కాపులపై దాడులు అంటూ కులాల మధ్య చిచ్చు పెట్టేందుకు వైసీపీ కావాలనే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. వంగ వీటి రంగా, ముద్రగడ వంటి అంశాలను రాజకీయ ప్రయోజనాల కోసం వాడటం సరికాదని స్పష్టం చేశారు. హింస, దాడులు వైసీపీ పాలనకు గుర్తులుగా మారాయని విమర్శిం చారు. తిరుపతి లడ్డూ విషయంలో నిజాలు వెలుగు లోకి రావడంతో వాటిని ఎదుర్కోలేక కులాల ప్రస్తావన తెరపైకి తెస్తున్నారని అన్నారు. గుడివాడ అమర్నాథ్ చేసిన వ్యాఖ్యలు భయం, అసహనంతో చేసిన ఆరోపణలేనని పేర్కొంటూ, వైసీపీ తన రాజకీయ పంథాను మార్చుకోకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఒక ప్రకటన లో హెచ్చరించారు.

# సూపర్ బజార్ సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**విశాఖపట్నం, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** సూపర్ బజార్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలు, పత్రాల పరిశీలన, స్టాంప్ డ్యూటీ వసూలు విధానాలపై సమగ్రంగా పరిశీలించారు. ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. ప్రభుత్వ, ప్రయివేటు భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో అనుసరిస్తున్న విధానాలు, అవలంబిస్తున్న పద్ధతులు, నిబంధనలు తదితర అంశాలపై కూలంకషంగా అడిగి తెలుసుకున్నారు. సేవల్లో ఎలాంటి జాప్యం జరగకుండా, పారదర్శకంగా అందించాలని అధికారులను ఆదేశించారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా, నిబంధనల ప్రకారం పని చేయాలని, ప్రతి దరఖాస్తుదారుడికి సమానంగా సేవలు అందేలా చూడాలన్నారు. రికార్డుల నిర్వహణలో లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని, సిబ్బంది హాజరు, పనితీరుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో వేచి ఉన్న పౌరులతో మాట్లాడిన కలెక్టర్ సేవలపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా రిజిస్ట్రార్ ఉపేంద్ర, సబ్ రిజిస్ట్రార్ కనకరత్నం, ఇతర అధికారులు ఉన్నారు.

# పద్మనాభం లో వైసీపీ కమిటీల నియామకాన్ని పరిశీలించిన సిరమ్మ



**పద్మనాభం, ఫిబ్రవరి 03, మేజర్‌న్యూస్:** మంగళవారం పద్మనాభం మండల వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీ గ్రామస్థాయి కమిటీల నియామకం మరియు డిజిటలైజేషన్ ప్రక్రియపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె, 'చిన్న శ్రీను సోల్జర్స్' అధ్యక్షురాలు సిరి సహస్ర(సిరమ్మ) హాజరై డిజిటలైజేషన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సిరమ్మ మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి గ్రామ కమిటీలు కీలకమని, ప్రతి కార్యకర్త వివరాలను డిజిటలైజ్ చేయడం ద్వారా పార్టీ యంత్రాంగాన్ని మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లవచ్చని పేర్కొన్నారు. జగనన్న ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పద్మనాభం మండల ఎంపీపీ కంటుబోతు రాంబాబు, స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు మరియు చిన్న శ్రీను సోల్జర్స్ పాల్గొన్నారు.

# కెరియర్ నిర్మాణంపై దృష్టిసారించండి



**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 03, మేజర్‌న్యూస్:** కెరియర్ నిర్మాణంపై దృష్టిసారించాలని ఏయూ వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్ సూచించారు. సాయంత్రం ఏయూ అర్థశాస్త్ర విభాగం వద్ద నిర్వహించిన సంధ్య (నా విభాగం-నా కుటుంబం) కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ విద్యార్థులు స్వేచ్ఛగా తమ ఆలోచనలను పంచుకోవాలన్నారు. తరగతి గదిలో పాఠ్యాంశాలను వినడంతో పాటు పరిశోధన పత్రాలు రచించడం వంటి అంశాలపై దృష్టిసారించాలని సూచించారు. వర్తమాన, శాస్త్ర అంశాలపై ప్రసంగాలు ఇవ్వాలన్నారు. బడ్జెట్పై విద్యార్థులు ఒక చర్చ వేదికను ఏర్పాటు చేసి విశ్లేషన ఇవ్వాలన్నారు.ఇటువంటి కార్యక్రమాలు విభాగంలో విద్యార్థుల మధ్య సత్సంబంధాలను పెంపొందిస్తాయన్నారు. తమ ఆలోచనలు, సమస్యలు స్వేచ్ఛగా విభాగ ఆచార్యులతో పెంచుకునే వేదికగా దీనిని నిలపాలన్నారు. త్వరలో కళాశాల వారీగీ విభిన్న విభాగాలను కలుపుతూ ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించాలని విద్యార్థులు అందించిన సూచనలను వీసీ స్వీకరించారు. విద్యార్థులకు తాము నిరంతరం అందుబాటులో ఉంటామన్నారు.విద్యార్థు నుంచి విలువైన సూచలను స్వీకరించారు. హాస్టల్ మెస్ల నిర్వహణ, పారిశుధ్యం, భోజన శాలల్లో పరిశుభ్రత, మెనూ తయారీలో విద్యార్థుల భాగస్వామ్యం, ప్లేస్మెంట్స్ కల్పనలో శిక్షణ, విద్యార్థులు సహపాఠ్య కార్యక్రమాల నిర్వహణ, వైఫై సదుపాయం కల్పన,ఆర్.ఓ వాటర్ అందుబాటులో ఉంచడం తదితర అంశాలను చర్చించారు. విదేశీ విద్యార్థులతో మాట్లాడారు.

# త్రాగునీటి బోరుకు శంకుస్థాపన

**– కార్పొరేటర్ కెల్లా – వార్డు అధ్యక్షులు ఏడువాక**



**ఆరిలోవ, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 13వ వార్డు పరిధి భగత్ సింగ్ నగర్ లో నూతన మంచినీటి బోర్ కు వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ , టిడిపి వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు, కూటమి నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భగత్ సింగ్ నగర్ లో తాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నామని స్థానికులు తెలియపరచడంతో తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు సహకారంతో త్రాగునీటి బోర్ కు శంకుస్థాపన చేశారు . రానున్న వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని నీటి కొరత ఉన్న ప్రాంతాలలో త్రాగునీటి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కొండపల్లి సతీష్, ప్రధాన కార్యదర్శి తురకపూడి బాలస్వామి, సీనియర్ నాయకులు యల్లమిల్లి సురేష్, యువత అధ్యక్షులు వడిసెల శ్రీను కూటమి నాయకులు జగన్ నాగేశ్వరరావు స్థానిక సంఘం అధ్యక్షులు చిన్నారావు, సంఘ సభ్యులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో 2వ డి ఆర్ యూ యూ సి సమావేశం




**విశాఖ సిటీ, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్:** 'విశాఖపట్నంలో 2025–26 2వ డి ఆర్ యూ యూ సి సమావేశం జరిగింది. ప్రయాణీకుల సౌకర్యాలు మరియు సేవలపై దృష్టి సారించారు. ఈ సమావేశానికి వాల్టేర్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బోహ్రా అధ్యక్షత వహించారు. విశాఖపట్నం సౌత్ ఏం ఎల్ ఏ వంశీ కృష్ణ శ్రీనివాస్, చాంబర్ ఆఫ్ కామర్స్, పరిశ్రమలు, సాంస్కృతిక సంఘాలు, ప్రయాణీకుల సంఘాలు, ప్రత్యేక ఆసక్తి గల సమూహాలు ఎంపీల నామినీలు పాల్గొన్నారు. సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ డి ఆర్ యూ యూ సి కార్యదర్శి కె. పవన్ కుమార్ డివిజన్ అభివృద్ధి కార్యకలాపాలు, పనితీరు విజయాల సంక్షిప్త సమీక్షను అందించారు. భారతీయ రైల్వే సేవలను మెరుగుపరచడానికి విలువైన సూచనలు, సలహాలు మరియు అభిప్రాయాన్ని పంచుకోవాలని కోరారు. సభ్యులు ప్రయాణీకుల సౌకర్యాలపై సూచనలు చేశారు, వీటిలో దివ్యాంగజన్ కోసం మెరుగైన సౌకర్యాలు, ప్రత్యేక మరియు సాధారణ రైళ్ల ప్రవేశపెట్టడం, రైలు ఫ్రీక్వెన్సీ పెంచడం, రైలు పేరు పెట్టడం మరియు సేవల మెరుగుదల ఉన్నాయన్నారు.

## రోగులకు ఉచిత వైద్య సేవలు



**ఆనందపురం, ఫిబ్రవరి 03, మేజర్‌న్యూస్:** మిందివానిపాలెం సమీప విశ్వనాథ్ ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ముచ్చెర్ల గ్రామంలో జరుగుతున్న ప్రత్యేక శిబిరంలో మంగళవారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ మేరకు గ్రామస్థులకు వైద్య ఆరోగ్య విషయాలపై అవగాహన కల్పించారు. డాక్టర్ రామోహన్ రావు గారు (జనరల్ సర్జన్) మరియు అతని బృందం వైద్య శిబిరంలో పాల్గొన్నారు, రోగులకు ఉచితంగా సేవలు అందించారు మరియు ఉచితంగా మందులు ఇచ్చారు. కళాశాల ప్రధానాచార్యులు పి.ఉమాదేవిగారు, ఎన్ఎస్ఎస్ అధికారిణి ఎ.సౌధామిని గారు మరియు పి. భవ్య గారు కార్యక్రమాలకు సారథ్యం వహించారు.

# కమిషనరేట్‌లో సీఐల మకాం?



- కుర్చీలకు అతుక్కుపోయిన ఎస్.హెచ్.ఓ లు..!!
- పెద్ద ఎత్తున అవినీతి ఆరోపణలు ఉన్న షరా మాములే..!
- ఆరోపణలు వచ్చిన ఎస్సైల పై సీపీ ఇప్పటికే చర్యలు
- ఇంకా కదపని సిఐల పోస్టింగ్లు!!
- సివిల్ కేసులలో కొందరు సిఐల బరితెగింపు..!!
- రాజకీయ అండదండలతో ఇష్టారాజ్యం..!
- సిపి ఆదేశాలు బేఖాతర్
- సిపి తన మార్క్ పాలన చూపించాలని ప్రజల విజ్ఞప్తి

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ, శాంతి భద్రతలను కాపాడటంలో అహర్నిశలు శ్రమిస్తూ, నేరాల నియంత్రణకు కృషి చేస్తూ, నేరస్థులకు చుక్కలు చూపెడుతున్న విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ఒక మంచి అధికారిగా గుర్తింపు పొంది, అందరి చేత ప్రశంసలు అందుకుంటున్నారు.కానీ ఆయన ఆదేశాలను పలు పోలీస్ స్టేషన్లలో సిఐ లు ఖాతర చేయకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. పోలీస్ శాఖకు చెడ్డ పేరును తీసుకువస్తున్నారనే విమర్శలు ఇప్పుడు వచ్చిపడుతున్నాయి సిఐ ల నిర్లక్ష్యం వల్ల చాలా వరకు పోలీస్ స్టేషన్లలో పెండింగ్ కేసుల సంఖ్య పెరుగుతూ వస్తునట్లు తెలుస్తోంది. ఇప్పటికే అన్ని పోలీస్ స్టేషన్లకు సిపి ఖచ్చితంగా ఆదేశాలు జారీ చేశారు. పోలీస్ స్టేషన్లో నమోదైన ప్రతి కేసును త్వరగా తన పరిష్కరించాలని సిపి తెలియజేయడం జరిగింది. అయితే కొన్ని పోలీస్ స్టేషన్లో కేసులు త్వరగతిన చేదించి బాధితులకు న్యాయం చేస్తున్నారు. మరి కొన్ని పోలీస్ స్టేషన్లలో అందుకు విరుద్ధంగా ఉంది. దీనికి కారణం ఆయా స్టేషన్లలో సంవత్సరాలుగా తిష్ట వేసుకుని కూర్చున్న అధికారులే అనే విమర్శలు వచ్చి పడుతున్నాయి. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అప్పటి ఎస్సై లపై ఒక్కసారే 110మందికి స్థాన చలనం కలిగించారు. వీరిలో కొంతమందికి బదిలీలు కాగా మరి కొంత మందికి పోస్టింగులు ఇవ్వడం జరిగింది. మరి కొంతమందిని రేంజ్ కు పంపించడం జరిగింది.ఆ సమయంలోనే అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న సిఐ ల మీద కూడా చర్యలు ఉంటాయనే ప్రసారం జోరుగా సాగింది. కానీ అది జరగలేదు. ఎక్కువగా ఆదాయం వచ్చి పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న కొందరు సిఐలు తమ కుర్చీని వదలకుండా అక్కడే అతుక్కుపోయి ఉన్నారు. రాజకీయ నేతల అండదండలు,సామాజిక వర్గం తో తమ కుర్చీని కాపాడుకుంటూ వస్తున్నారు. సిపి పలు చర్యలు తీసుకుంటున్నప్పటికీ కూడా నేతల అండదండలతో ఉన్నచోటే సంవత్సరాలుగా ఉంటూ అవినీతి కార్యకర్తలకు పాల్పడుతూ వస్తున్నారని ఆరోపణలు మూట గట్టుకుంటున్నారు. విశాఖ కమిషనరేట్ ను వదలకుండా ఉన్న సిఐలపై తక్షణమే ఒక నిర్ణయం తీసుకోవాలని సీపీ నిర్ణయం తీసుకున్నట్లు కూడా తెలుస్తుంది. గత ప్రభుత్వం నుండి ఇప్పటి కూటమి ప్రభుత్వం వరకు చాలామంది సిఐలు ఇక్కడే తిష్ట వేసుకుని కూర్చున్నారు. కొన్నేళ్లుగా ఆరోపణలు వస్తున్న సీఐ లపై బదిలీ ప్రస్తావన లేకపోవడం రాజకీయ ఒత్తిళ్ల కారణమే అని సమాచారం. సిటీ మొహం చూడని వారు రేంజ్ తో పాటు అనేక వింగ్స్ లో ఉండిపోయినట్లు తెలుస్తుంది. ఏసీబీ, సిఐడి, ట్రాన్స్ కో, విజిలెన్స్ పలు వింగ్స్ లలో ఉన్న సీఐ లకు సిటీ మోక్షం కరువైందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రస్తుతం కొందరు సీఐ లపై వచ్చిపడుతున్న ఆరోపణల పై సీపీ ఇంటెలిజెన్స్ తో నిఘా పెడితే వీరి అవినీతి బాగోతాలు బట్టబయలవుతాయని అంటున్నారు. రాజకీయ నేతలతో బాగా దగ్గరగా ఉండడం తో సివిల్ కేసుల్లో కొందరు సీఐ లు బరితెగిస్తూ అడ్డగోలుగా అక్రమార్జన చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. సీపీ చెప్పిన కేసుల్లో కూడా సీఐ లకు పొలిటికల్ పవర్ ఉండడంతో సీపీ ఆదేశాలు బేఖాతర్ చేస్తూ ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. కొన్ని స్టేషన్లలో ఎమ్మెల్యేలు, షాడో ఎమ్మెల్యేలకు రెడ్ కార్పెట్ వేస్తున్న అధికారుల తీరుపై కూడా ఆగ్రహం వ్యక్తం అవుతుంది. సంవత్సరాలకు ఒకే చోట ఉన్న సిఐలు భారీ ఎత్తున అవినీతికి పాల్పడుతూ, పెద్ద మొత్తంలో ఆస్తులు కూడగడుతున్నారు.అత్యధికంగా సివిల్ తగాదాలు అధికంగా ఉన్న స్టేషన్ల అధికారుల తీరుపై బహిరంగంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అలాగే విధులలో నిర్లక్ష్యం వహిస్తూ, నేరస్తుల పట్ల మెతకక వైఖరి ప్రదర్శిస్తూ, పోలీసు శాఖకు చెడ్డ పేరును తీసుకువస్తున్నారు. ఈ కారణంగా ఆయా పోలీస్ స్టేషన్లలో క్రైమ్ రేటు పెరుగుతూ వస్తుంది.రౌడీ షీటర్ల విషయంలో నిఘా లేకుండా వదిలేస్తున్న వైనం వల్ల ఆసాంఘిక కార్యకలాపాలు పెరుగుతున్నాయి. ఎక్కడికక్కడ గొడవలు, కొట్లాట్లలు,దోపిడీలు జరుగుతున్నాయి. పోలీసుల తీరు వల్ల కొన్ని స్టేషన్ ల పరిధిలో రౌడీ గ్యాంగ్లు యాక్టివ్ గా ఉంటున్నాయి. చీటింగ్ కేసుల్లో, భూ తగదాల్లో, సర్టిఫికెట్ల ఇష్యూ ల్లో కాసులు వర్షం కురుస్తూ ఉండటంతో ఈ కేసులు పట్ల సిఐలు ఎక్కువ శ్రద్ధ కనబరుస్తున్నారని ఆరోపణలకు వస్తున్నాయి. రెండు చేతులా సంపాదిస్తూ, భారీగా ఆస్తులను కూడబెడుతున్న అధికారులపై తగు చర్యలు తీసుకోకుండా ఉండటం వల్ల పోలీసు శాఖ గౌరవం మంట గలుస్తుందని కొందరు సీనియర్ పోలీసు అధికారులు వాపోతున్నారు. గత వైసిపి ప్రభుత్వం లో పనిచేసిన అధికారులు నేడు కూటమి ప్రభుత్వం లో కూడా అవే పోలీస్ స్టేషన్లలో నేటికీ కొనసాగుతూ తమ అవినీతి కార్యకలాపాలను కొనసాగిస్తూ ఉండటం విమర్శలకు తావిస్తుందని పలువురు అంటున్నారు. సిపి క్రమశిక్షణతో పనిచేస్తూ, సహా ఉద్యోగులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా, స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారుల పట్ల గౌరవంగా మెలుగుతూ, వారిచ్చే ఫిర్యాదును తీసుకొని, దానిని పరిష్కరించేందుకు అధికారులు అందరూ సమర్థవంతంగా పనిచేయాలని, అలా కానీ ఎడల శాఖ పరమైన చర్యలు తప్పవని ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తూ హెచ్చరించడం జరిగింది.కానీ చాలామంది సిఐలు ఆయన మాట పట్టించుకోకుండా అన్ని శాఖల్లో గుట్టు గా పైసా వసూల్ చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. సీపీ 2.0 మళ్ళీ మొదలు పెడితే మార్పు షురూ అవుతుందని ప్రజలు అంటున్నారు. అవినీతికి పాల్పడే అధికారుల పై ఖచ్చితంగా సిపి చర్యలు తీసుకోవాలని, అదే క్రమంలో ఒకే చోట ఎక్కువ కాలం తిష్ట వేసుకుని కూర్చున్న సిఐలకు స్థానచలం కలిగించే విధంగా నిర్ణయం తీసుకొని, తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.




## ఫిబ్రవరి 12 సమ్మెను జయప్రదం చేయాలి

### - సమస్యలపై ప్రజాసంఘాల నిరసన




**దేవరాపల్లి, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం కార్మికులకు అన్యాయం చేసే విధంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, ఆశా, కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12న జరుగు సమ్మె ను జయప్రదం చేయాలని ప్రజా సంఘాల నాయకులు కోరారు. ఈ సమ్మెలో ఆశా కార్యకర్తలు, అంగన్వాడి, మధ్యాహ్న భోజన కార్మికులు, విఓఏలు, బ్యాంకు ఉద్యోగులు, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ కాంట్రాక్టు ఉద్యోగులు, ముఠా కార్మికులు, టాపి కార్మికులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు వి. వి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. దేవరాపల్లి పి హెచ్ సి వద్ద మంగళవారం ఆశా, అంగన్వాడీల కార్యకర్తలు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ ను కేంద్ర బిజెపి ప్రభుత్వం నవంబర్ 21 నుంచి అమలకు పూనుకున్నదని, ఇది కార్మికులను కట్టు బానిసలుగా చేయడమేనని అన్నారు. కార్మికులకు ఉపయోగపడే ఒక్క అంశం కూడా లేదని అన్నారు. పోరాడి సాధించుకున్న 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచటం, పర్మినెంట్ ఉద్యోగాలు లేకుండా ఫిక్స్ డిటర్మ్ ఎంప్లాయిమెంట్ పద్ధతిని అమలు చేయటం వంటి అనేక దుర్మార్గమైన నిర్ణయాలు లేబర్ కోడ్స్ లో ఉన్నాయని అన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్టులకు నూరు శాతం బడ్జెట్ ను కేటాయించాలని మండల కేంద్రంలో తహసీల్దార్ కి వినతి పత్రం అందజేశారు. అందుకే దేశంలో కార్మిక వర్గం యావత్తు ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయని ఈ సమ్మెలో కార్మిక వర్గం అంతా పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి డి. వెంకన్న, సిఐటియు మండల నాయకులు బి.టి. దొర, ఇందిర, జ్యోతి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అనంతరం సమ్మె నోటీసును ఆశా కార్యకర్తలు మెడికల్ ఆఫీసర్లకు అందజేశారు.

## ఇంటర్ విద్యార్థి మృతిపై విచారణ చేపట్టండి

- చైతన్య కళాశాల నిరక్ష్యం వలనే విద్యార్థి మృతి
- హాస్టళ్లలో ఏ జరుతొంది. తోటి విద్యార్థులే హత్య చేశారా?
- తల్లిదండ్రులు, గ్రామ నాయకులతో ధర్నా
- శాంతిభద్రతలకు విఘాతం లేకుండా పోలీసులు బందోబస్తు



**అనకాపల్లి, జనవరి 3, మేజర్‌న్యూస్:** జిల్లాలోని బుచ్చయ్యపేట మండలం బంగారు మెట్ట గ్రామానికి చెందిన మొల్లి పవన్ కుమార్ (17) విజయవాడ దగ్గర పోరంకి శ్రీ చైతన్య కాలేజీలో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు. పవన్ కుమార్ ను అత్యంత కిరాతకంగా చంపిన వారిని అరెస్ట్ చేయాలని, మృతుడు కుటుంబానికి శ్రీ చైతన్య యాజమాన్యం పరిహారం చెల్లించాలని అనకాపల్లి శ్రీ చైతన్య కాలేజీ వద్ద విద్యార్థి, ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వాహించారు. ఈ సందర్భంగా యాదవ సక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బర్నికాన బాబురావు మాట్లాడుతూ శ్రీ చైతన్య కాలేజీలో సీనియర్ ఇంటర్ చదువుతున్న, తోటి విద్యార్థులు దారుణంగా కొట్టి చంపడం జరిగిందని, కానీ శ్రీ చైతన్య కాలేజీ యాజమాన్యం మృతిని బంధువులని, పోలీసులన్నీ తప్పు దోవ పట్టించి ఆత్మహత్యగా చిత్రీకరించడానికి తీవ్రంగా ఖండించారు. ఎవరైతే విద్యార్థి మృతికి కారణమయ్యారో వారిని అరెస్ట్ చేయాలని, అదేవిధంగా సాక్షాదారాలను రూపుమాపటానికి ప్రయత్నించిన యాజమాన్యం పైన కూడా కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కుటుంబానికి శ్రీ చైతన్య కాలేజీ యాజమాన్యం కోటి రూపాయలు పరిహారం ఇవ్వాలని కోరారు. జిల్లా యాదవ సంక్షేమ సంఘం ప్రదాన కార్యదర్శి సబ్బి శ్రీనువాసరావు, చోడవరం నియోజకవర్గం అద్యక్షులు మొల్లి ప్రసాద్, బి సి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు న్యాయవాది బంధం వెంకటరమణ, ఆంధ్రప్రదేశ్ గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర అద్యక్షులు గంటా శ్రీరామ్, యాదవ సంఘం నాయుకులు కోనా గురయ్య తదితరులు మాట్లాడుతూ అత్యంత నిర్లక్ష్యంగా యాజమాన్యం నిర్లక్ష్యం, పర్యవేక్షణ, లోపం వల్ల విద్యార్థుల చేత



కిరాతకమైన దాడికి గురై మృతిచెందిన పవన్ కుమార్ ని హత్యను రూపుమాపడానికి ప్రయత్నించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మృతుడు కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. అనంతరం పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా సంఘటన జరిగిన ప్రాంతానికి విషయం తరలించి పరిష్కారించాలని, సదరు యాజమాన్యంతో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ సీఐ ప్రేమ్ కుమార్, రూరల్ సీఐ అశోక్ కుమార్, కశింకోట సీఐ స్వామినాయుడు, ఎస్ఐలు శ్రీనివాసరావు, రవికుమార్, మనోజ్ కుమార్, సిబ్బంది, ఎస్.ఎఫ్.ఐ జిల్లా అద్యక్లులు ఎం. బాలాజీ, కార్యదర్శి పి. విజయ్, సహాయకార్యదర్శి కృపా, ప్రజా సంఘాల నాయుకులు బర్నికాన నరసింహామూర్తి, పంచదార్ల సూరిబాబు, మొల్లి ప్రసాద్, మొల్లి సన్నిబాబు, గోకివాడ కోటేశ్వరరావు, వియ్యపు సింహాచలం, పల్లా సతీష్, కారుకొండ కన్నా, మొల్లి నాగు, ఎ ఎస్ ఎప్ వియ్యపు రాజు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి గుండాల దౌర్జన్యం అరికట్టాలి

### - అంబటి రాంబాబు జోగి రమేష్ దాడి హేయమైన చర్య - కూటమినేతలపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు - వైఎస్ఆర్సిపి ఎలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ






అచ్చుతాపురం ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్.. ఎలమంచిలి నియోజకవర్గం లో పోలీస్ స్టేషన్లో పిర్యాదు దేశంలో ప్రసిద్ధిగాంచిన తిరుపతి లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందని లిముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు కూటమి నేతలు చేసిన ప్రచారం పూర్తిగా అసత్యమని కోర్టుకు సమర్పించిన ఎస్ఐటీ చార్జ్‌షీట్‌లో స్పష్టంగా నిర్ధారణ అయ్యింది. కోర్టులో నిజాలు వెల్లడైనప్పటికీ, ఎస్ఐటీ చార్జ్‌షీట్‌కు విరుద్ధంగా, పట్టణ కేంద్రాలలో నెయ్యి కల్తీ అంశాన్ని వక్రీకరిస్తూ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి , వై.వి. సుబ్బా రెడ్డి భూమన కరుణాకర్ రెడ్డి ఫోటోలతో తప్పుడు, అపవాదులు కలిగించే పోస్టర్లు ఏర్పాటు చేసి, వాటిని సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తూ ప్రజల్లో శాంతి భద్రతలకు భంగం కలిగించే ప్రయత్నం చేస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ లిఅనకాపల్లి జిల్లా, ఎలమంచిలి నియోజకవర్గం వైయస్సార్లికాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ గారులిఎలమంచిలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, "కోర్టులో నిజాలు తేలిన తర్వాత కూడా కావాలని అసత్య ప్రచారాలు చేయడం ప్రజలను తప్పుదారి పట్టించడమే కాకుండా, శాంతి భద్రతలకు ముప్పుగా మారుతుంది. ఇటువంటి చర్యలపై కఠిన చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలి"అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఒ వైఎస్సార్ సీపీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ బోదెపు గోవింద్, యలమంచిలి మాజీ ఎంపీపీ బొద్దపు ఎర్రయ్య దొర, మండల పార్టీ అధ్యక్షులు కొల్లి త్రినాధ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు, కౌన్సిలర్ గొర్లె వెంకట్, పిల్ల త్రినాధ్, రాపేటి సంతోష్, దుధి నరసింహమూర్తి తదితర మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.




# భూ హక్కులకు శాశ్వత భద్రత

**– నందిగాంలో రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ – ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు**



**భోగాపురం, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్ :** భూముల రీ–సర్వే ద్వారా రైతుల భూ హక్కులకు శాశ్వత భద్రత కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు అన్నారు. మండలంలోని నందిగాం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఏపి రీసర్వే ప్రాజెక్టు లో భాగంగా నూతన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో బంగార్రాజు ముఖ్య అతిథిగా పాల్గొని అర్హులైన రైతులకు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. పారదర్శకంగా సాగుతున్న ఈ ప్రక్రియ రైతులకు ఎంతో ఉపయోగకరంగా మారుతుందని తెలిపారు. భూ వివాదాలకు ముగింపు పలికి, రైతులకు న్యాయం చేకూర్చేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ సందర్భంగా బంగార్రాజుని గ్రామస్థులు పలు సమస్యలను ఆయనకు వివరించగా వాటికి సానుకూలంగా స్పందించి తగు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భోగాపురం మండల పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ, తహసీల్దార్ రమణమ్మ, సర్పంచ్ గరె. మురళి మోహన్, ఏఎంసీ డైరెక్టర్ గరె వెంకటరమణ, పార్టీ నాయకులు, అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నేటి నుంచే మహిమాన్విత పార్వతమ్మ జాతరోత్సవం



**పూసపాటిరేగ, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్ :** కొప్పెర్ల ప్రాంత ఇలవేల్పు పార్వతమ్మ జాతరోత్సవం బుధవారం నుంచి మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. అమ్మవారి పూర్వ వృత్తాన్ని ఒకసారి గుర్తు చేసుకుంటే విజయనగరం జిల్లా కోరుకొండ గ్రామానికి చెందిన పార్వతమ్మ మెట్టినిల్లు అయిన పూసపాటిరేగ మండలం కొప్పెర్ల గ్రామానికి రామారావుకు వివాహం నిమిత్తం రాగా వారి సంసారం సుఖ సంతోషాలతో సజావుగా సాగిపోయేది. అనంతరం తర్వాత కాలంలో బిడ్డకు జన్మనిచ్చేందుకు కన్నవారింటికి వెళ్లిన పార్వతమ్మ పండంటి బిడ్డకు జన్మనిచ్చే సమయంలో తమ్ముడు వెంకట్రావుకు తన బిడ్డను చేసుకోమని ఆనతి ఇచ్చి తనకు విష్ణుమూర్తి పిలుపుమేరకు వెళ్ళిపోతున్నాను అంటూ చెప్పినట్లు చెబుతుంటారు. తర్వాత ఆమెకు నిర్వహించిన దహన సంస్కారాల అనంతరం వారి భర్త రామారావు కు కలలో కనిపించి తనుకు దహన సంస్కారాలు చేసిన చోట పసుపు కుంకుమలు ప్రత్యక్షమవుతాయని, భూలోకమున తనను కొలిచేందుకు సంచరిస్తానని, తనకు ప్రత్యేకంగా గుడిని నిర్మించి పసుపు కుంకుమలతో జాతరోత్సవాలను నిర్వహించాలని కోరడంతో 1971లో గుడిని నిర్మించారు. అప్పట్నుంచి ప్రతి యాట ఉత్తరాయిణంలో మార్గశిర మాసంలో జాతర ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ జాతరోత్సవానికి ఉత్తరాంధ్రకు చెందిన వారే కాకుండా విజయవాడ పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు కూడా విచ్చేసి అమ్మవారికి పసుపు గాజులు, చీరలను చూపి మొక్కుబడులను తీర్చుకుంటారు.

పిల్లలు పుట్టనివారు కూడా అమ్మవారిని దర్శించుకుంటే పిల్లలు పుడతారు అన్నది భక్తుల ప్రగాఢ విశ్వాసం. బుధవారం నుంచి ప్రారంభం కానన్నా ఈ జాతరోత్సవం మూడు రోజులపాటు వైభవంగా సాగనుండడంతో ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు ప్రత్యేక చర్యలు చేపట్టారు. అమ్మవారు గుడి ప్రాంగణం చుట్టూ ప్రత్యేక లైట్ల ఏర్పాటుతోపాటు అమ్మవారిని సుందరంగా, రమనీయంగా తీర్చిదిద్దారు. అమ్మవారిని దర్శించుకునేందుకు కట్టుదిట్టమైన ప్రత్యేక ఏర్పాట్లు చేయగా, ఈ మూడు రోజులపాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు.

# బొబ్బిలి నియోజకవర్గ పరిధిలోని రైల్వే సమస్యలను పరిష్కరించాలి

**విశాఖ లోని రైల్వే డిఆర్ఎంను కలిసిన ఎమ్మెల్యే బేబినాయన**



**బొబ్బిలి, ఫిబ్రవరి 03 (మేజర్ న్యూస్) :** బొబ్బిలి నియోజకవర్గం పరిధిలో రైల్వే శాఖకు సంబంధించిన పలు సమస్యలను గురించి విశాఖ పట్టణంలో రైల్వే డీఆర్ఎంని మంగళవారం శాసనసభ్యులు ఆర్.వీ.ఎస్.కె.కె. రంగారావు (బేబీ నాయన) కలిసి చర్చించడం జరిగింది. వీటిలో ప్రధానంగా గతంలో బొబ్బిలి రైల్వే స్టేషన్ లో ఉన్న వ్యాగన్ లోడింగ్ పాయింట్ ను డొంకినవలసకు మార్చడం వలన, సుమారు 300–400 మంది కళాసీ సోదరులకు ఉపాధి లేకుండా పోయిందని, బొబ్బిలిలో మళ్లీ లోడింగ్ పాయింట్ ఏర్పాటు చేసేవిధంగా పునరాలోచించాలని కోరారు. అలాగే బాడంగి మండలం, డొంకినవలస స్టేషన్లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి అసంపూర్తిగా ఉండిపోవడంవలన ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారని, ఆ మార్గంలో వెళ్లి 1–2 మరణించడం జరిగిందని డీఆర్ఎం దృష్టికి తీసుకువెళ్లారు. కాబట్టి, తక్షణమే ఆఫుట్ ఓవర్ బ్రిడ్జిని పూర్తిచేసి, డొంకినవలస నుంచి తెంటువలస, పెద్దపల్లి, పింద్రంగివలస, వీరసాగరం ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు చేపట్టాలని కోరారు. బొబ్బిలి పట్టణం, మల్లమ్మపేట గ్రామ ద్వారకానగర వాసులకు మరియు రైల్వే స్టేషన్ మధ్యలో రివాల్వింగ్ డోరును ఏర్పాటు చేస్తే, వారు ప్రయాణించవలసిన దూరం తగ్గుతుందని తెలియజేశారు. బొబ్బిలి పట్టణ రైల్వే స్టేషన్లో ప్రయాణికులకు కావలసిన వసతులు, మౌలిక సదుపాయాలు వీలైనంత త్వరగా ఏర్పాటు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన డీఆర్ఎం వీలైనంత తొందరగా ఈ సమస్యలను పరిష్కరించేవిధంగా చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యే బేబినాయనతో పాటు తెంటు చిరంజీవి మాస్టారు, నంబియార్ వేణు గోపాలరావు, కళ్యంపూడి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# భీమవరం గ్రామంలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం



**బాడంగి, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్ :** మండలంలోని భీమవరం గ్రామంలో మంగళవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి జి. సూర్య ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు ఈ–పంట ను ఏపీఐఎంఎస్ 2.0 పోర్టల్ ద్వారా స్వయంగా నమోదు చేసుకునే విధానంపై అవగాహన కల్పించారు. రైతులు తాము వేసుకున్న పంట వివరాలను ఈ యాప్‌లో నమోదు చేసుకుంటే, వాటిని గ్రామ వ్యవసాయ సహాయకులు పరిశీలించి ఆమోదించిన అనంతరం రైతుకు సంబంధించిన పంట వివరాలు అధికారిక వెబ్‌సైట్‌లో నమోదు అవుతాయని ఆయన తెలిపారు. దీని ద్వారా పంటల వివరాలు ప్రభుత్వ రికార్డుల్లో సక్రమంగా నమోదవుతాయని వివరించారు. అదేవిధంగా, ప్రకృతి వ్యవసాయం సిబ్బందికి ఆయన భీమవరం గ్రామంలో మట్టి నమూనాలు సేకరించే విధానంపై కూడా శిక్షణ ఇచ్చారు. మట్టి నమూనాల ద్వారా పంటలకు అవసరమైన పోషకాలపై సరైన సూచనలు ఇవ్వవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం సిబ్బంది, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

# రైతు సేవలో పిఎసిఎస్.. ఆర్థికాభివృద్దే ప్రభుత్వ ధ్యేయం

**– పిఎసిఎస్ చైర్మన్ వంగపండు అలివేణి**






**దత్తిరాజేరు (మేజర్ న్యూస్):** గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు అత్యంత కీలకమైన సేవలను ప్రభుత్వము ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల( పిఎసిఎస్) ద్వారా అందించడం జరుగుతుందని పోరలి పీఏసీ చైర్మన్ వంగపండు అలివేణి అన్నారు. మంగళవారం మేజర్ న్యూస్ ముఖా ముఖి కార్యక్రమంలో ఈమె ప్రత్యేకంగా మాట్లాడారు. స్వల్పకాలిక రుణాలు, ఎరువులు, విత్తనాలు పంపిణీ, బ్యాంకింగ్ సౌకర్యాలు అందించడం జరుగుతుందన్నారు. ఇటీవల రబీ సీజన్లో పిఎసిఎస్ పరిధిలో ఉన్న గ్రామాలలో రైతులు మొక్కజొన్న సాగుపై దృష్టి సారించడంతో తద్వారా, సాగు విస్తీర్ణం గణనయంగా పెరిగిందన్నారు. ఈ నేపథ్యంలో రైతులకు సకాలంలో ఎరువులు అందించడంతో పంట దిగుబడికి దోహద పడుతుందన్నారు. రైతుల అవసరాల దృష్ట్యా ఇటీవల 48 టన్నులు ఎరువులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా రైతు సేవా కేంద్రాల ద్వారా వ్యవసాయ శాఖ అధికారిణి ఆధ్వర్యంలో ఎరువులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అలాగే రైతులకు విత్తనాలు అందించడం, తక్కువ వడ్డీకి స్వల్పకాలిక పంట రుణాలు, మరియు దీర్ఘకాలిక రుణాలు అందజేయడం జరుగుతుందన్నారు. పిఎసిఎస్ లు బలోపేతానికి ప్రభుత్వం నాబార్డ్ వంటి సంస్థల సహకారంతో కొత్త మల్టీపర్పస్ పిఎసిఎస్ గాతయారు చేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలు అమలు చేయడంలో పిఎసిఎస్ లు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని, రైతులకు అమలు చేయడానికి తమ వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు.

# ఇండియన్ ఫ్లీట్ రివ్యూ కు కట్టుదిట్టమైన భద్రత..!

- అన్ని శాఖలతో విస్తృత స్థాయి సమీక్ష
- 14 నుంచి 25 వరకు నగరం హై అలర్ట్
- నేవీ, పోలీస్,ఇతర శాఖల విభాగాలతో సమన్వయం
- 137 దేశాల నుండి అతిధిలు రాక
- అతిథుల భద్రత పై ప్రధాన ప్రాధాన్యం
- ట్రాఫిక్ డైవెర్షన్ పై సమీక్ష లో ప్రధాన చర్చ
- అన్ని శాఖల అధికారులు సీపీ దిశ నిర్దేశం..!

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)




విశాఖ మహా నగరం మరోసారి అంతర్జాతీయ స్థాయి ప్రతిష్టాత్మక కార్యక్రమాలకు వేదిక కానుంది. ఈ నెల ఫిబ్రవరి 14 నుంచి 25వ తేదీ వరకు నగరంలో నిర్వహించనున్న అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ఆర్), మిలాన్ నౌకాదళ విన్యాసాలు, ఐయాన్స్ - కాన్క్లేవ్ ఆఫ్ చీఫ్స్ కార్యక్రమాల నేపథ్యంలో నగరంలో భద్రతా ఏర్పాట్లపై పోలీస్ యంత్రాంగం పూర్తి స్థాయిలో దృష్టి సారించింది. ఈ కీలక కార్యక్రమాలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా విజయవంతంగా నిర్వహించాలనే లక్ష్యంతో విశాఖ నగర కాన్ఫరెన్స్ హాల్‌లో పోలీసు కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి, ఐపీఎస్ ఆధ్వర్యంలో అన్ని శాఖలతో సమన్వయంతో మంగళవారం సమావేశం నిర్వహించారు. అన్ని శాఖలతో విస్తృత స్థాయి సమీక్ష ఈ సమావేశంలో నగర పోలీసు ఉన్నతాధికారులతో పాటు నేవీ అధికారులు, బ్యూరో ఆఫ్ ఇమ్మిగ్రేషన్ అధికారులు, ఎయిర్‌పోర్టు, సీ పోర్టు అధికారులు, సీఐఎస్ఎఫ్, ఫిషరీస్ శాఖ, రైల్వే పోలీసు, ఫైర్ డిపార్ట్‌మెంట్, ట్రాఫిక్ పోలీసు అధికారులు, ఏడీసీపీలు, ఏసీపీలు, సంబంధిత సీఐలు పాల్గొన్నారు. అంతర్జాతీయ ప్రతినిధులు, విదేశీ నౌకాదళాధిపతులు, విశిష్ట అతిథుల రాకపోకలు, వారి భద్రత, కార్యక్రమాల నిర్వహణలో అన్ని శాఖల పాత్రపై సుదీర్ఘంగా చర్చించారు. భద్రతే ప్రధాన లక్ష్యం ఈ సమావేశంలో ముఖ్యంగా ఇమ్మిగ్రేషన్ వ్యవస్థ, బందోబస్తు ఏర్పాటు, భద్రతా చర్యలు, కార్యక్రమాలు జరిగే ప్రాంతాలు, పార్కింగ్ ఏర్పాట్లు,నో-డ్రోన్ జోన్ అమలు, విశిష్ట అతిథుల రోడ్డు మార్గాలు, ప్రతినిధుల రాకపోకల సమన్వయం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు.అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాలు కావడంతో ఎలాంటి చిన్న తప్పిదం కూడా జరగకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని పోలీసు కమిషనర్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.కట్టుదిట్టమైన నిఘా -- సమన్వయ చర్యలునగరంలోని కీలక ప్రాంతాల్లో అదనపు బందోబస్తు, ఆధునిక నిఘా వ్యవస్థల వినియోగం, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా ప్రత్యామ్నాయ మార్గాల ఏర్పాటు, సముద్రతీర ప్రాంతాల్లో ప్రత్యేక భద్రత, డ్రోన్ వినియోగంపై కఠిన నియంత్రణలు అమలు చేయాలని నిర్ణయించారు.అలాగే అన్ని శాఖల మధ్య నిరంతర సమాచార మార్పిడి ఉండేలా ప్రత్యేక సమన్వయ వ్యవస్థను ఏర్పాటు చేయాలని, ప్రతి విభాగం తన బాధ్యతలను స్పష్టంగా నిర్వర్తించాలని కమిషనర్ సూచించారు. విశాఖ ప్రతిష్ట మరింత పెరగాలి ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాల విజయవంతమైన నిర్వహణతో విశాఖ నగర ప్రతిష్ట అంతర్జాతీయ స్థాయిలో మరింత పెరుగుతుందని, అందుకు ప్రతి అధికారి అంకితభావంతో పనిచేయాలని డా. శంఖబ్రత బాగ్చి స్పష్టం చేశారు. నగర పోలీసు యంత్రాంగం సమన్వయంతో, అప్రమత్తతతో ముందుకు సాగుతూ, ప్రపంచ దృష్టిని ఆకర్షించేలా ఈ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధమవలని కోరారు.



# నేడు 'మహా' బడ్జెట్



**విశాఖపట్నం, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** మహా విశాఖ నగర పాలక సంస్థ 2026--27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ. 4,047.12 కోట్ల భారీ ముసాయిదా బడ్జెట్‌ను సిద్ధం చేసింది. మేయర్ పీలా శ్రీనివాసరావు అధ్యక్షతన బుధవారం జరగనున్న ప్రత్యేక కౌన్సిల్ సమావేశంలో ఈ బడ్జెట్‌పై చర్చించి, సభ్యుల ఆమోదం తెలపనున్నారు. ఇప్పటికే జీవీఎంసీ కమిషనర్‌తో పాటు స్టాండింగ్ కమిటీ ఈ ముసాయిదాకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఇప్పుడు కౌన్సిల్ నిర్ణయం కీలకంగా మారింది.

### ఆదాయం ఎక్కడి నుంచి?

నగరపాలక సంస్థకు వివిధ రూపాల్లో వచ్చే ఆదాయ మార్గాలను ముసాయిదాలో స్పష్టంగా పొందుపరిచారు. ప్రధాన వనరులు: ఆస్తి పన్ను ద్వారా రూ. 550 కోట్లు, ఖాళీ స్థలాల పన్ను (వీఎల్‌టీ) ద్వారా రూ. 85 కోట్లు, స్థిరాస్తుల బదలాయింపు ద్వారా రూ. 200 కోట్లు సమకూరుతుందని అంచనా వేశారు. అలాగే టౌన్ ప్లానింగ్ ద్వారా రూ. 543 కోట్లు, ప్రాజెక్టుల గ్రాంట్ల కింద రూ. 550 కోట్లు, అమృత్ పథకం ద్వారా రూ. 162 కోట్లు రానున్నాయి. మార్కెట్లు, షాపింగ్ కాంప్లెక్స్ వేలం, అద్దెలు తదితరాల ద్వారా రూ. 123.26 కోట్లు వస్తుందని లెక్కగట్టారు.

### ఇంజనీరింగ్‌కు అగ్రభాగం

నగర అభివృద్ధి, మౌలిక సదుపాయాల కోసం భారీగా నిధులు కేటాయించారు. ప్రధానంగా రోడ్లు, డ్రైన్లు, భవనాలు వంటి సివిల్ పనుల కోసం ఇంజనీరింగ్ విభాగానికి రూ.1018.18 కోట్లు కేటాయించారు. అలాగే ప్రజారోగ్య విభాగానికి రూ. 455.94 కోట్లు, నీటి సరఫరాకు రూ. 260.08 కోట్లు ఖర్చు చేయాలని నిర్ణయించారు. అదే విధంగా సాధారణ పరిపాలనకు రూ. 375.82 కోట్లు, విద్యుత్ దీపాలకు రూ.12.91 కోట్లు, పార్కులు, సెమిట్రీలకు రూ.36.14 కోట్లు, విద్య కోసం రూ. 2.25 కోట్లు ప్రతిపాదించారు.

### బడ్జెట్‌పై వైసీపీ వ్యూహమేంటి?

బడ్జెట్ సమావేశం సజావుగా సాగుతుందా లేదా అన్నది ఇప్పుడు చర్చనీయాంశమైంది. గత సమావేశంలో వైసీపీ, కూటమి కార్పొరేటర్ల మధ్య జరిగిన బాహాబాహీ, ఘర్షణ నేపథ్యంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. మేయర్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్న వైసీపీ కార్పొరేటర్లు, ఈ సమావేశానికి హాజరవ్వడంపై సందిగ్ధంలో ఉన్నారు. ఈ బడ్జెట్‌పై ఎటువంటి అభ్యంతరాలు లేవనెత్తుతారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కౌన్సిల్ ఈ బడ్జెట్‌ను ఆమోదించిన అనంతరం తుది ఆమోదం కోసం రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తారు. ఆర్థికంగా నగరాన్ని మరో మెట్టు ఎక్కించేలా ఈ బడ్జెట్ అంచనాలు ఉన్నాయని పాలకపక్షం చెబుతుంటే.. ఇదంతా అంకెల గారడీలా ఉందని ప్రతిపక్ష వైసీపీ సభ్యులు ఆరోపిస్తున్నారు.

## పిల్లలను ప్రభుత్వ పాఠశాలలలోనే చదివించాలి




**శృంగవరపుకోట, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్:** పిల్లలను ప్రభుత్వ పాఠశాలలలోనే చదివించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు చెలికాని ముత్యాలు అన్నారు.యుటిఎఫ్ ఆధ్వర్యంలో మన ఊరు మన బడి అనే కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని శివరామరాజుపేట గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో మన ఊరు మనబడి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ముత్యాలు మాట్లాడుతూ ప్రజలందరూ తమ పిల్లలను ప్రభుత్వం స్కూల్లో చేర్పించి ప్రభుత్వం ఇచ్చే మంచి విద్యను మంచి ఉపాధ్యాయులతో మంచి నడవడితో విద్య బుద్ధులు పిల్లలందరూ నేర్చుకుంటారని తల్లిదండ్రులు అందరు కూడా తమ పిల్లలను ప్రభుత్వ స్కూల్లో చేర్పించి మన ఊరు స్కూలును గవర్నమెంట్ ఆస్తులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళ అదృశ్యం



**భీమిలి, ఫిబ్రవరి 03, మేజర్‌న్యూస్:** తగరపువలస ప్రాంతా నికి చెందిన ఆదర్శనగర్ లో నివాసం ఉంటున్న కొల్లి కిరణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు భీమిలి పోలీసు వారు తెలియజేసిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇతని తండ్రి అప్పల రాము పదవి విరమణ పొందిన ఆర్మీ ఉద్యోగి, తల్లి ఆదిలక్ష్మి గృహిణి. కిరణ్ తల్లి ఆదిలక్ష్మి మానసిక స్థితి బాగులేనందున వైద్యం చేయించుకుంటుందని, అప్పుడప్పుడు తన తండ్రితో గొడవపడి అలిగి వెళ్లి తిరిగి సాయంత్రం కి ఇంటికి తిరిగి వచ్చేదని, ఫిబ్రవరి రెండో తారీఖున ఇదేవిధంగా అలిగి ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయి తిరిగి రాలేదని కొల్లి కిరణ్ ఫిర్యాదు చేయడం జరిగినది అని పోలీసు వారు తెలియజేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం హెడ్ కానిస్టేబుల్ ఎ అప్పలరాజు కు అప్పజెప్పడం జరిగిందని పోలీసు వారు తెలియజేశారు.

## అంతర్ యూనివర్శిటీల

## జాతీయ సేవా శిబిరానికి 'అనుపమ' ఎంపిక



**విశాఖపట్నం, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్:** ఎంవీపీ కాలనీలోని ఆళ్వార్‌దాస్ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ థర్డియర్ చదువుతున్న కింతలి అనుపమకు ఒక మంచి అవకాశం దక్కింది. తమిళనాడు పాలెం జిల్లాలోని పెరియర్ యూనివర్శిటీ అనుబంధ కళాశాల వివేకానంద ఆర్ట్స్, సైన్స్ కళాశాలలో వారం రోజుల పాటు అంతర్ యూనివర్శిటీల జాతీయ సేవా శిబిరం నిర్వహించనున్నారు. ఈ శిబిరానికి ఏయూ తరపున వివిధ కళాశాలలకు చెందిన 10మంది ఎనఎసఎస్ వలంటీర్లను ఎంపిక చేశారు. ఆ పది మందిలో అనుపమ ఉన్నారు. దీంతో మంగళవారం ఆమెను ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జగదీశ్వరరావు, యాజమాన్యం, సిబ్బంది అభినందించారు.

# శ్రీముఖలింగేశ్వరుని ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

- ఫిబ్రవరి 15 నుంచి 18 వరకు మహాశివరాత్రి వేడుకలు
- భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కలెక్టర్ ఆదేశం



**శ్రీకాకుళం/ నరసన్నపేట, ఫిబ్రవరి 03, మేజర్‌న్యూస్:** శ్రీముఖలింగ క్షేత్రంలో మహాశివరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తితో కలిసి ఆయన ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. జలుమూరు మండలం శ్రీముఖలింగంలో ఫిబ్రవరి 15 నుంచి 18 వరకు నాలుగు రోజుల పాటు ఈ ఉత్సవాలు జరగనున్నాయని, చివరి రోజు చక్ర తీర్థ స్నానాలు మధ్యాహ్నం 12 గంటల నుంచి నిర్వహిస్తామన్నారు. గతంలో జరిగిన లోపాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి ఏర్పాట్లు పక్కాగా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. భక్తుల దర్శనానికి సంబంధించి క్యూలైన్లు, బారికేడ్ల ఏర్పాటులో ఎక్కడా జాప్యం జరగకూడదని సూచించారు. వంశధార నదిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించేందుకు వీలుగా తగినంత నీటి నిల్వ ఉంచాలి. తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, జనరేటర్ల సౌకర్యం ఉండాలి. విద్యుత్ వైరింగ్‌ను ముందే తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉత్సవాల సమయంలో పారిశుధ్యం ప్రధాన సమస్యగా మారకుండా తగినంత మంది కార్మికులను నియమించాలని జిల్లా పంచాయతీ అధికారికి కలెక్టర్ సూచించారు. రోడ్లకు ఇరువైపులా ఉన్న తుప్పలను తొలగించాలని ఆర్అండ్‌బీ అధికారులను ఆదేశించారు. అత్యవసర వైద్య సేవల కోసం 104, 108 వాహనాలను సిద్ధంగా ఉంచాలని, ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ.. చక్రతీర్థ స్నానాల రోజు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఎస్పీ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. క్షేత్ర పరిసరాల్లో సీసీ కెమెరాల నిఘా ఏర్పాటు చేస్తున్నామని, నదిలో గజ ఈతగాళ్లను నియమిస్తున్నామని చెప్పారు. భారీ సంఖ్యలో పోలీసు బలగాలను మోహరిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ లక్ష్మణామూర్తి, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ప్రసాద్ పట్నాయక్, ఆలయ ఈవో ఏడుకొండలు, డీపీఓ భారతి సౌజన్య, ఇన్చార్జి ఆర్డీవో జయదేవీ, ఆర్ అండ్ బి ఎస్ఈ సత్యనారాయణ సత్యనారాయణ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అనిత, ఫైర్ ఆఫీసర్ మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు చేపట్టండి...

- వైసీపీ నాయకులు పోలీసులకు ఫిర్యాదు




**నరసన్నపేట, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్:** నరసన్నపేట నియోజకవర్గ వైసీపీ శ్రేణులు తిరుమల లడ్డు ఘటనపై వైసిపి నాయకులపై తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పవిత్రమైన తిరుమల లడ్డులో జంతువుల కొవ్వు కలిసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూటమి నేతలు చేసిన ఆరోపణలు నేపథ్యంలో దర్యాప్తు సంస్థలు కోర్టుకు సమర్పించిన చార్జీషీట్‌లో జంతువుల కొవ్వు కలవలేదని నిర్ధారించిన నేపథ్యంలో హిందువుల మనోభావాలను కించపరిచిన కూటమి నేతలపైన వాస్తవలు వెలుగులోకి రావడంతో దిక్కుతోచని కూటమి నేతలు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా ఫ్లెక్సీలను పెడుతూ, ఆ ఫ్లెక్సీలపై వైయస్సార్సీపి పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఫోటో మాజీ టీటీడీ ఛైర్మన్లు వై.వి. సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి ఫోటోలను వేసి ఇంకనూ ఆరోపణలను ఆపాదిస్తూ ఉన్నారు. నీచమైన ఆలోచనలను కొనసాగిస్తూ, దాడులకు తెగబడుతూ( అంబటి రాంబాబు, భూమన కరుణాకర్ రెడ్డి, శ్రీమతి విడదల రజిని, బ్రహ్మనాయుడు , జోగి రమేష్ పైన) ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో శాంతి భద్రతల సమస్యను సృష్టించడానికి, మరొపక్క వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీని అప్రతిష్టపాలు చేస్తున్నారని వైసిపి నాయకులు మీడియా ఎదుట అన్నారు. మాజీ ఉపముఖ్యమంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ ఆదేశాలు మేరకు యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య సూచనలు మేరకు నరసన్నపేట పట్టణం పోలీసు స్టేషన్‌లో ముఖ్యమంత్రి, కూటమి నేతలు చేసిన అబద్ధపు ఆరోపణలపైన మరియు పోస్టర్లపైన ఎవరి పేరు లేని వైనం, ప్రింటింగ్ సంస్థ పేరు లేకపోవడం, ఎవరు ఈ ఫ్లెక్సీలను ఆయా ప్రదేశాలలో ఏవరు ఏర్పాటు చేశారో తెలియని పరిస్థితులలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేసిన వారిపైన చర్యలు తీసుకోవాలని,నరసన్నపేట నియోజకవర్గ ముఖ్య నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు.

# ఉపాధి ఏపీవో అవినీతి లెక్కలు తేల్చేది ఎప్పుడు...?

- ఎంక్వయిరీ కి ముహూర్తం చూస్తున్న ఉన్నతాధికారులు - ఆందోళనలో లబ్ధిదారులు



**సంతబొమ్మాలి, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్:** 2014 -19 సంవత్సరంలో లబ్ధిదారులకు పెండింగ్ బిల్లులు చెల్లించకుండా 12 లక్షల 33వేల 350 రూపాయలు తనకు అనుకూలంగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ ఖాతాలకు మళ్లించిన ఉపాధి హామీ ఎపిఓ పంగ నరసింహమూర్తి అవినీతి లెక్కలు తేల్చేది ఎప్పుడు అంటూ లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే మండలంలోని 18 పంచాయతీల్లో సంతబొమ్మాలి, ఆర్ హెచ్ పురం, దండు గోపాలపురం, వడ్డీ తాండ్ర, చెట్ల తాండ్ర, ఆరికవలస, తాళ్లవలస, పాలతలగం, బోరుభద్ర, మలగం ,కొల్లిపాడు, కోటపాడు, మేఘవరం, లక్కీ వలస, లింగూడు, కాపు గోదాయవలస, నరసాపురం, గోవిందపురం పంచాయతీల్లో పెండింగ్ బిల్లులు ఎన్టీఆర్ స్వగృహ, మినీ గోకులం, ఆర్టికల్చర్, గ్రావెల్ రోడ్డు, ఏన్యు ప్లాంటేషన్ సంబంధించి పెండింగ్ బిల్లులు గత ఏడాది ఆగస్టు నెలలో 12 లక్షల 33 వేల 350 రూపాయలు లబ్ధిదారులకు చెల్లించాలని ప్రభుత్వం అందించింది. అయితే ఆ బిల్లులు లబ్ధిదారులకు చెల్లించకుండా ఏపీవో నరసింహామూర్తి తనకు అనుకూలంగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ ఖాతాలకు లక్షల రూపాయలు లబ్ధిదారులు బిల్లులను జమ చేయించారు. కాపు గోదాయవలస ఫీల్డ్ అసిస్టెంట్ అంగ ధనుంజయ భార్య మాణిక్యం ఖాతాకు మూడు లక్షల 7వేల 379 రూపాయలు, సంతబొమ్మాలి ఫీల్డ్ అసిస్టెంట్ కింజరాపు కృష్ణమూర్తి ఖాతాకు 74 వేల973 రూపాయలు, కాకరపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ ఇప్పి పుణ్యవతి ఖాతాకు 43 వేల 026 రూపాయలు, ఆకాశ లక్కవరం ఫీల్డ్ అసిస్టెంట్ భర్త పరపటి అప్పలరాజు ఖాతాకు 51వేల185 రూపాయలు, వడ్డీ తాండ్ర ఫీల్డ్ అసిస్టెంట్ కొండల వైకుంఠ రావు ఖాతాకు 13 వేల053 రూపాయలు ఇలా తమకు అనుకూలమైన ఫీల్డ్ అసిస్టెంట్ ఖాతాలకు లబ్ధిదారుల బిల్లులను ఏపీఓ నరసింహుమూర్తి జమ చేశారు. ఐదు నెలలు కావస్తున్న లబ్ధిదారులకు బిల్లులు చెల్లించలేదు. దీంతో ఈ విషయం బయటకు పొక్కడంతో ఏపీవో అవినీతిపై వరుస కథనాలు పత్రికల్లో వచ్చాయి. దీనిపై డుమ పిడి స్పందించి టెక్కలి ఏపిడి పి.శైలజకు విచారణ చేయవలసిందిగా ఆదేశించారు. రోజులు గడుచుతున్న విచారణ మాత్రం జరగలేదు. ఏపీడి శైలజ విచారణ చేయకుండా కాలయాపన చేస్తూ అవినీతికి పాల్పడిన ఉపాధి ఏపీఓ నరసింహమూర్తికి కొమ్ము కాయడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. అవినీతిపై పత్రికల్లో కథనాలు వచ్చిన, ఉన్నతాధికారులు ఆదేశించిన విచారణకు వెనకడుగు వేయడంపై ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారుల నుండి తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. సుమారు 200 మంది లబ్ధిదారులు వద్దకు వెళ్లి విచారణ చేపడితే అసలు విషయం తెలుస్తుందని అంటున్నారు. విచారణలో న్యాయం జరగకపోతే జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని పలువురు లబ్ధిదారులు అంటున్నారు.




# చిన్నారుల కంటికి.. ప్రభుత్వ రక్ష

: ఎమ్మెల్యే గొండు శంకర్



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్:** పాఠశాల విద్యార్థులు చిన్న వయసులోనే కంటి సమస్యల పట్ల అవగాహన కలిగి ఉండాలని, దృష్టి లోపాలను ఆదిలోనే గుర్తిస్తే మెరుగైన ఫలితాలు ఉంటాయని శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ అన్నారు. మంగళవారం స్థానిక ఎన్టీఆర్ మున్సిపల్ హైస్కూల్‌లో నిర్వహించిన కంటి పరీక్షల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చదువులో వెనుకబడకుండా ఉండాలంటే కంటి చూపు ప్రధానమని, ప్రభుత్వం అందిస్తున్న ఈ ఉచిత వైద్య సదుపాయాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం 'విద్యార్థులను చేర్పించండి - వారి తలరాతలు మార్చండి' అనే గోడపత్రికను ఆయన ఆవిష్కరించారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమ వివరాలను జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రామ్ మేనేజర్ డాక్టర్ ఎస్. పుష్పలత వెల్లడించారు. జిల్లాలోని 30 మండలాల్లో గల 855 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 1.08 లక్షల మంది విద్యార్థులకు స్క్రీనింగ్ పూర్తి చేసినట్లు తెలిపారు. 18 ప్రత్యేక బృందాల ద్వారా నిర్వహించిన ఈ పరీక్షల్లో 5,595 మందికి దృష్టి లోపాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. ఈ ప్రక్రియలో 1,082 మంది ఉపాధ్యాయులకు ముందస్తుగా శిక్షణ ఇవ్వడం వల్ల క్షేత్రస్థాయిలో పరీక్షలు వేగంగా సాగాయని వివరించారు. దృష్టి లోపాలు ఉన్నట్లు తేలిన 5,550 మంది విద్యార్థులకు ఈ నెలాఖరులోగా ఉచితంగా నాణ్యమైన కళ్లద్దాలను పంపిణీ చేస్తామని జిల్లా ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె. అనిత తెలిపారు. తీవ్ర సమస్యలు ఉండి శస్త్రచికిత్స అవసరమైన 11 మంది విద్యార్థులకు 'ఎన్టీఆర్ వైద్య సేవ' ద్వారా ఉచితంగా ఆపరేషన్లు చేయించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎం.ఈ.ఓలు ఎన్. కృష్ణ, సుజాత, అర్బన్ మెడికల్ ఆఫీసర్ ప్రత్యూష, ప్రధానోపాధ్యాయులు డి.ఎస్.వి. భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు.

# 6 వ తేదీన పిడిఎస్ బియ్యం వేలం



**మెలియాపుట్టి, ఫిబ్రవరి 03, మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మెలియాపుట్టి మండలం ఏం ఎల్.ఎస్. పాయింట్లో 6ఏ కేసు ద్వారా సీజ్ చేయబడిన 2.13 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం ను ఈ నెల 6వ తేదీ శుక్రవారం ఉదయం 10:30 గంటలకు మెలియాపుట్టి మండల స్టాక్ పాయింట్ వద్ద వేలయం నిర్వహించబడుతుందని తాసిల్దార్ బి .పాపారావు మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలవారు వేలం పాటలో పాల్గొవాలని కోరారు. వేలం పాటలో పాల్గొన్నవారు ముందు రోజు స్థానిక బియ్యం గోడౌన్ లో నాణ్యతలను పరిశీలించుకోవచ్చు అన్నారు. అలాగే రేగులపాడు నుండి పెద్దమడి అప్షోర్ డైవర్షన్ రోడ్డు వంతెన నిర్మాణ పనులను తాసిల్దార్ బి .పాపారావు పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలు పాటించే త్వరగా పూర్తి చేయాలన్నారు. ఆయనతో పాటు సీనియర్ అసిస్టెంట్ జగన్మోహనరావు, తదితరులు ఉన్నారు.

# పార్వతీపురం / మన్యం జిల్లా



## అవార్డు గ్రహీత డాక్టర్ హేమాక్షికి సన్మానం



**సీతానగరం, ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్ :** ఉత్తమ ఆయుర్వేద వైద్యాధికారి అవార్డు పొందిన సీతానగరం మండలం బూర్జ ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారిణి డాక్టర్ టి. హేమాక్షి కి ఆయుష్ సిబ్బంది, బూర్జ గ్రామస్థులు మంగళవారం ఘనంగా సన్మానం చేశారు. గ్రామాల్లో విస్తృతంగా వైద్య శిబిరాలు, అవగాహన కార్యక్రమలతో ఆయుర్వేద వైద్య సేవలు అందజేసినందుకుగాను ఆయుష్ శాఖ ప్రాంతీయ ఉప సంచాలకులు ప్రతిపాదనలతో గణతంత్ర దినోత్సవం రోజున జిల్లా కలెక్టర్ డా.ఎన్. ప్రభాకరరెడ్డిచే ఉత్తమ ఆయుర్వేద వైద్యాధికారి అవార్డు పొందిన సందర్భంగా ఆయుష్ సిబ్బంది, గ్రామస్థులు డా.హేమాక్షిని దుశ్శాలువ, పుష్పగుచ్ఛాలతో సత్కరించి సన్మానపత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో బూర్జ గ్రామ సర్పంచ్ గుజ్జల దాసు, ఆయుష్ సిబ్బంది పద్మ, పైడితల్లి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.


## శంబర శ్రీ పోలమాంబను దర్శించుకున్న ఎమ్మెల్యే విజయ్ చంద్ర



**పార్వతీపురం, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్ :** పార్వతీపురం: మక్కువ మండలం శంబరలో గల శ్రీ పోలమాంబ అమ్మవారిని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర మంగళవారం ఉదయం దర్శించుకున్నారు. అమ్మవారి మారువారం పండుగ సందర్భంగా ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యేకు స్థానిక టిడిపి నాయకులు ఆలయ అధికారులు అర్చకులు ఘన స్వాగతం పలికారు అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే విజయ్ చంద్ర ప్రత్యేక పూజలు చేయగా ఆయనకు అర్చకులు తీర్థ ప్రసాదాలు చేసి ఆశీర్వదించారు ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం శ్రీ శంబర పోలమాంబ అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు.ఈ ప్రాంత ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ప్రభుత్వం అండ

### సీఎం సహాయనిధి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే జగదీశ్వరి



**గరుగుబిల్లి, ఫిబ్రవరి, 3 (మేజర్ న్యూస్) :** అనారోగ్యంతో బాధపడు తున్న నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని అవసరమైన ప్రతి ఒక్కరికి ముఖ్య మంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం అందజేయడం జరుగు తుందని కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి అన్నారు. గుమ్మలక్ష్మీపురంలోని క్యాంప్ కార్యాలయంలో మంగళవారం కురుపాం నియోజకవర్గం శాసనస భ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి మండల పరిధి లోని వల్లరిగుడబ గ్రామానికి చెందిన శివ్వాం సంతోష్ కుమార్‌కు ముఖ్య మంత్రి సహాయనిధి నుండి మంజూ రైన 1,41,020 రూపాయల చెక్కు ను మండల పరిషత్తు అధ్యక్షులు ఉరిటి రామారావు, సర్పంచ్ లు అంబటి రాంబాబు, రౌతు గోవింద నాయుడు తదితరుల సమక్షంలో అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి మాట్లాడుతూ ముఖ్య మంత్రి సహాయ నిధి నుంచి బాధ్యత కుటుంబాలకు తక్షణ సహాయం అందించడం ద్వారా ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. పేదలకు ఆరోగ్య సమస్యలు ఎదురైతే వైద్యం చేయించుకో లేని పరిస్థితి ఉన్న వాళ్లకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈమేరకు ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు బాధితులకు ఆర్థిక సహాయం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద అందజేయడం జరుగుతుందని ఎమ్మెల్యే జగదీశ్వరి వెల్లడించారు. ఈకార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటినాయుడు (రాంబాబు), వల్లరిగుడబ గ్రామ పంచాయతీ సర్పంచ్ రౌతు గోవిందనాయుడు, తోటపల్లి ఎంపిటిసి సభ్యులు మరడాన సింహాచలంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సుందర పాలకొండకు అందరు సహకరించాలి

– పాలకొండలో మెగా క్లీన్ డ్రైవ్ – స్వచ్ఛ పాలకొండగా తీర్చిదిద్దడమే లక్ష్యం – జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి







**పాలకొండ (మేజర్ న్యూస్) :** సుందర పాలకొండగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లా కలెక్టర్ డా.ఎన్. ప్రభాకర రెడ్డి కోరారు. పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో పాలకొండలో భారీ ఎత్తున స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించారు. గత రెండు పర్యటనల్లో గమనించిన అపరిశుభ్రతను దృష్టిలో ఉంచుకుని, జిల్లా కలెక్టర్ డా.ఎన్. ప్రభాకర రెడ్డి మున్సిపల్ అధికారుల ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక డ్రైవ్‌ను చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా వీధులు, కాలువల్లో పేరుకుపోయిన చెత్తను చూసి జిల్లా కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. ముఖ్యంగా స్థానిక హోటళ్లు, దుకాణాల యజమానులు పరిశుభ్రత పాటించక పోవడంపై తీవ్రంగా మందలించారు.

ఆహార పదార్థాలపై దుమ్ము పడుతున్నా పట్టించుకోని హోటల్ యజమానులకు, పరిసరాలను అపరిశుభ్రంగా ఉంచే షాపుల వారికి గట్టి హెచ్చరికలు జారీ చేశారు. తక్షణమే మార్పు రాకపోతే వారి లైసెన్సులను రద్దు చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను కలెక్టర్ ఆదేశించారు. అలాగే ఇంటి చెత్తను రోడ్ల మీద, కాలువల్లో వేయడంపై అధికారుల విస్మయం వ్యక్తం చేశారు. వందల ఏళ్ల చరిత్ర ఉన్న కోనేరులో ప్లాస్టిక్ కవర్లు వేయడం అత్యంత విచారకరమన్నారు. ఇకపై పట్టణంలో ఎక్కడైనా చెత్త వేస్తే ఉపేక్షించేది లేదని సబ్ కలెక్టర్, తహశీల్దార్, మున్సిపల్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీచేసారు. మున్సిపల్ చెత్త సేకరణ వాహనాలు వచ్చినప్పుడే చెత్తను అందజేయాలని, నిబంధనలు ఉల్లంఘించే వారికి నోటీసులు జారీ చేయాలని సూచించారు. అపరిశుభ్ర పరిస్థితులకు కారణమయ్యే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చివరగా, పాలకొండను ఒక అందమైన మరియు ఆరోగ్యకరమైన పట్టణంగా మార్చడానికి ప్రతి ఒక్క పౌరుడు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. అనంతరం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. ఈ పర్యటనలో జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, పార్వతీపురం, పాలకొండ సబ్ కలెక్టర్లు వైశాలి, పవార్ స్వప్నిల్ జగన్నాథ్, డిఎస్పి ఎం.రాంబాబు, మునిసిపల్ కమీషనర్ రత్నరాజ్, మండల ప్రత్యేక అధికారి డా.ఎస్.మన్మథ రావు, తహసీల్దార్ రాధాకృష్ణ, ఎంపిడిఓ రంగరాజు,టిడిపి ఇంచార్జ్ పడాల భూదేవి, గంట సంతోష్, గండి రామినాయుడు, ఇతర ప్రజాప్రతినిధులు, రెవిన్యూ, సచివాలయ, మునిసిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తొలి జాతర తలపించిన పోలమాంబ మారు జాతర

- అమ్మవారిని దర్శించుకున్న వేలాది భక్తజనం - భక్తులతో కిటకిటలాడిన వనం గుడి, చదురు గుడులు
- కిక్కిరిసిన క్యూ లైన్లు , బారులు తీరిన భక్తులు - జనసంద్రమైన గోముఖినదీ తీరం
- వనం గుడి , చదురు గుడిలో అమ్మవారిని దర్శించుకున్న భక్తిలు - దేవదాయ శాఖ ఏర్పాట్లు భేష్..



**మక్కువ, ఫిబ్రవరి 3, (మేజర్ న్యూస్) :** శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి జాతరలో భాగంగా మారు జాతర తొలి జాతరను తలపించే విధంగా మంగళ వారం నాడు శంబర గ్రామంలో ఘనంగా జరిగింది. వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. చదురు గుడి, వనం గుండిల్లో అమ్మవారిని దర్శించుకునేందుకు వేల సంఖ్యలో భక్తులు క్యూ లైన్లో నిల్చున్నారు. అమ్మవారి దర్శించుకునేందుకు ఏర్పాటు చేసిన క్యూ లైన్లు సైతం నిండిపోవడంతో భక్తులు దారిపొడిగిన బార్లు తీరారు. ఊహకి అందని విధంగా ఉదయం తొమ్మిది గంటల నుండి చదురు గుడి, వనం గుడి ప్రాంగణాలంతా భక్తులతో కిటకిటలాడాయి. చదురు గుడి సమీపంలో గోముఖీ నదీ ఏ తీరం భక్తులతో జనసంద్రమైంది. పవిత్ర గోముఖీ నదిలో భక్తులు స్నానమాచరించి నియమ నిష్ఠలతో పోలమాంబను దర్శించుకున్నారు. దేవదాయ శాఖ ఏర్పాటు చేసిన ఉచిత దర్శనం, ప్రత్యేక దర్శనం, శీఘ్ర దర్శనం క్యూ లైన్ ల ద్వారా భక్తులు వెళ్లి పోలమాంబను దర్శించుకున్నారు. తల నీలాలు సమర్పించుకునే భక్తులు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఏర్పాటుచేసిన ప్రత్యేక కేశఖండన ప్రదేశంలో సమర్పించుకున్నారు. అధిక శాతం మంది మహిళా భక్తులు అమ్మవారికి ముడుపులు మొక్కుబడులు చెల్లించుకున్నారు.

వనం గుడి వద్ద అమ్మవారి ప్రతిరూపంగా భావించే వేప చెట్టుకు ప్రత్యేక పూజలు ఆచరించారు. మారు జాతర పురస్కరించుకొని అధిక సంఖ్యలో పోలీస్ శాఖ భద్రతా చర్యలు చేపట్టింది. సాలూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ పి రామకృష్ణ పోలీస్ కంట్రోల్ రూమ్ నుంచి భద్రత ఏర్పాట్లు పర్యవేక్షించారు. మక్కువ ఎస్ఐ, పి.వెంకటరమణ తమ సిబ్బందితో కలిసి జాతరలో భద్రతా చర్యలు చేపట్టారు. మారు జాతరను పురస్కరించుకొని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయ కార్యనిర్వహణాధికారి బి శ్రీనివాస్ భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. క్యూ లైన్ లో నిలిచునే భక్తులకు తాగునీటి సరఫరా చేశారు. ప్రసాదాలు అందుబాటులో ఉంచారు. మారు జాతర సందర్భంగా అమ్మవారి దేవాలయాలను రకరకాల పుష్పాలతో సుందరంగా అలంకరించారు. మారుజాతరకు విచ్చేసిన భక్తులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో ఏర్పాటు చేసిన వినోద కార్యక్రమాలను తిలకించి ఆనందించారు.





# మహిళా సంఘాల ఆర్థిక స్వావలంబనతో ఆదర్శ గ్రామాలే లక్ష్యం

## డిఆర్‌డిఎ అదనపు సంచాలకులు డా.రత్నాకర్



**బాడంగి, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్ :** మహిళా సంఘాల్లోని ప్రతి మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందడంతో పాటు గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా విజన్ బిల్డింగ్--3 కార్యక్రమాన్ని రూపొందించినట్లు డి ఆర్ డి ఏ అదనపు సంచాలకులు డాక్టర్ డి. రత్నాకర్ తెలిపారు. జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఎ. చిరంజీవితో కలిసి ఆయన మంగళవారం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బాడంగి మండలం వెలుగు కార్యాలయంలో మండల సమాఖ్య కార్యవర్గ సభ్యులకు నిర్వహించిన విజన్ బిల్డింగ్ మాడ్యూల్--3 శిక్షణ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ శిక్షణను మూడు విడతలుగా నిర్వహిస్తున్నట్లు వివరించారు.తొలి విడత విజన్ బిల్డింగ్ కార్యక్రమంలో ప్రతి సంఘ సభ్యురాలు, సంఘం తమకంటూ ఒక స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకొని అభివృద్ధి చెందేలా అవగాహన కల్పించామని తెలిపారు. రెండో విడతలో గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, పరిశుభ్రత పెంపొందిస్తూ ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడంపై దృష్టి సారించినట్లు పేర్కొన్నారు.మూడవ విడత కార్యక్రమంలో మండల సమాఖ్య స్థాయి నుంచి క్షేత్ర స్థాయి వరకు మహిళా సభ్యుల కలలు నిజం అయ్యేలా కార్యాచరణ ప్రణాళికలు రూపొందిస్తామని ఈ సందర్భంగా వెల్లడించారు. మహిళలు కేవలం అప్పులు తీసుకొని తిరిగి చెల్లించడానికే పరిమితం కాకుండా, సుస్థిరమైన జీవనోపాధులు ఏర్పాటు చేసుకొని పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం రత్నకుమార్, ఎల్‌సిసిసి శ్రీహరిరావు, సిసిలు బాలకృష్ణ, సింహాచలం, వివో ఏఎస్ తదితరులు పాల్గొన్నారు.

# కుమిలి కాలువను కప్పేయడం దుర్మార్గ చర్య

## కప్పేసిన కాలువను పునర్ధరించుకుంటే ఆందోళన సిద్ధమంటున్న గ్రామస్తులు



**పూసపాటిరేగ, ఫిబ్రవరి 3 (మేజర్ న్యూస్) :** చంపావతి గ్రోయింగ్ నుంచి వచ్చే కుమిలి కాలువ పూసపాటి పాలెం వద్ద కప్పేయడంతో గ్రామస్తులు మండల తెదేపా అధ్యక్షులు పతివాడ శంకర్రావు, సాగు నీటి సంఘం అధ్యక్షుడు మహంతి నర్సి నాయుడు, తెదేపా జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు రౌతు స్వామినాయులతో కలిసి మంగళవారం నిరసన తెలిపారు. ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి కాలువను పూర్తిగా కప్పేయడం వలన వందలాది ఎకరాల భూములు బీడుగా మారుతాయని, కప్పేసిన కాలు భూమిని తక్షణం పునరుద్ధరించాలని లేకుంటే ఎటువంటి ఆందోళనకైనా సిద్ధమంటూ తెదేపా నాయకులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో భారీ ఎత్తున మహిళలు కూడా పాల్గొని తన నిరసనకు మద్దతు తెలిపారు. దీనితో సాగునీటి జల శాఖ జేఈ విద్యాసాగర్ నిరసన జరిగే ప్రదేశానికి చేరుకొని, నిరసన కారులను సముదాయించే ప్రయత్నం చేశారు. వచ్చేవారం సోమవారం కప్పేసిన కాలువ ను పునర్ధస్తామని, అంతవరకు సమయం కావాలంటూ జేఈ విద్యాసాగర్ గడువు కోరడంతో నాయకుడు కూడా అందుకు అంగీకరించడంతో సమస్య సద్దుమణిగింది.

# అందత్వ నివారణే ప్రభుత్వ ధ్యేయం: వైద్యాధికారి డా.గోపాలకృష్ణ



**కొత్తవలస ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్ :** జాతీయ అందత్వ నివారణ సంస్థ విజయనగరం వారి ఆధ్వర్యంలో 25 మంది పాఠశాల విద్యార్థులు కి ఉచితంగా కళ్ళద్దాలు పంపిణీ: ఆప్తాల్మిక్ ఆఫీసర్ ఈశ్వరరావు అంతత్వ నివారణే ప్రభుత్వ చేయమని వైద్యాధికారి డాక్టర్ గోపాలకృష్ణ అన్నారు ఈ మేరకు ఆయన మండలంలోని వియ్యంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల డా " బి. ఆర్. అంబేద్కర్ బాలికల గురుకులం లో ప్రిన్సిపాల్ ఎన్.వి.ఎస్. లక్ష్మీ ఆధ్వర్యంలో మంగళవారం వైద్యాధికారి డా" గోపాలకృష్ణ, సర్పంచ్ పులిబంటి జ్యోతి కలసి 13 మంది విద్యార్థులు కి కళ్లద్దాలు పంపిణీ చేశారు. జిల్లా పరిషత్ హై స్కూల్ లో ప్రధానోపాధ్యాయులు గోవింద రాజు ఆధ్వర్యంలో లో సర్పంచ్, వైద్యాధికారి 12 మంది విద్యార్థులు కి ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ. ఓ. నరసింహారావు, హెచ్. ఎస్. ఈశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్ సత్యారావు, ఏ. ఎన్. ఎమ్. లక్ష్మీ, స్టాఫ్ నర్స్ దీప, ఆశ వర్కర్ వరలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మార్చి 1న విశాఖపట్నంలో సాగర ఘోష నిరసన

**– ఎపిసిపిఎస్ఇఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరిమి రాజేశ్వరరావు డిమాండ్**



**విజయనగరం, ఫిబ్రవరి, 3 మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్)ను తక్షణమే రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఎపిసిపిఎస్ ఇఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరిమి రాజేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మార్చి 1న విశాఖపట్నంలో భారి నిరసన చేపట్టనున్నామని తెలిపారు. విజయనగరం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో "సాగర ఘోష" పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కరిమి రాజేశ్వరరావు మాట్లాడుతూ కీలక అంశాలను ప్రస్తావించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటై రెండేళ్లు పూర్తి కావస్తున్నా, సిపిఎస్ ఉద్యోగుల సమస్యలపై కనీస స్పందన లేకపోవడం విచారకరమని అన్నారు. ఏడాది లోపు పరిష్కార మార్గం చూపిస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం విస్మరించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండేళ్లుగా నిరంతర పోరాటాలు చేస్తున్నా, ప్రభుత్వం పట్టించుకోకపోవడం ఉద్యోగుల పట్ల వారికున్న నిర్లక్ష్యాన్ని సూచిస్తోందని విమర్శించారు. మార్చి 1వ తేదీన విశాఖపట్నం ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల గాంధీ విగ్రహం సాక్షిగా "సాగర ఘోష" పేరుతో భారీ నిరసన ప్రదర్శన చేపట్టనున్నట్లు రాజేశ్వరరావు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ఉద్యోగులందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పూర్వపు ప్రధాన కార్యదర్శి ఎల్.వి. యుగంధర్, ఎపిసిపిఎస్ ఇఎ తాత్కాలిక జిల్లా అధ్యక్షులు జి. సతీష్ కుమార్, పిపిజిఇఎ జిల్లా నాయకులు బాలాభాస్కర్, పక్కి భూషణ్ రావు, ఎం. ఆదినారాయణ ఇతర కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# పారాది గ్రామంలో పట్టుబడిన పిడిఎస్ బియ్యం



**బొబ్బిలి, ఫిబ్రవరి 03: మేజర్ న్యూస్ :** మండలంలోని పారాది గ్రామంలో 9 బస్తాలు (4.45) క్వింటాళ్ల బియ్యాన్ని మంగళవారం స్వాధీనం చేసుకున్నామని సిఎస్‌డిటి రెడ్డి సాయి కృష్ణ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారాది గ్రామంలోని పసుమర్తి నాగరాజు వారి ఇంటిలో అక్రమంగా నిల్వ ఉంచిన పిడిఎస్ బియ్యం 9 బస్తాలు ౼ం 4.45 కేజీలను పట్టుకొని సీజ్ చేయడం జరిగినది. తదుపరి సదరు పీడీఎస్ బియ్యమును పారాది గ్రామ డీలర్ వారికి అప్పగించడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ రవి తదితరులు పాల్గొన్నారు.

# యూనిఫైడ్ సర్వేను వేగవంతం చేయాలి : ఎంపిడిఓ రవికుమార్



**బొబ్బిలి, ఫిబ్రవరి 03: మేజర్ న్యూస్ :** బొబ్బిలి మండలంలో కోమటి పల్లి, కలవారాయి, జగన్నాథపురం గ్రామంలో యూనిఫైడ్ సర్వే తనిఖీ చేస్తున్న స్థానిక ఎంపీడీవో రవికుమార్ సచివాలయం సిబ్బంది ని ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం మండలం లోని పలు సచివాలయాలను పర్యవేక్షించారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే గురించి సూచనలు జారీ చేయడం అయింది. ఈరోజు కోమటిపల్లి గ్రామంలో 104 వైద్య సేవలు సందర్శించిన స్థానిక ఎంపీడీవో రవికుమార్. వారి వెంట ఏవో అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల నిర్మాణాలను ఉగాదిలోగా పూర్తి చేయాలి



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 3 (మేజర్ న్యూస్) :** అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణాన్ని ఉగాదిలోగా పూర్తిచేయాలని ప్రత్యేకాధికారి, జిల్లా హౌసింగ్ అధికారి మురళీ మోహన్ ఆదేశించారు. నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి జరజాపుపేటలోని జగన్న కాలనీని వైస్ చైర్మెన్ సముద్రపు రామారావుతో కలిసి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడారు. కాలనీలో అసంపూర్ణంగా ఉన్న 80 ఇళ్లను ఉగాది లోగా పూర్తి చేయాలని చెప్పారు. కార్యక్రమంలో ఎ ఎంసి డైరెక్టర్ ఎంఎం నాయుడు, నాయకులు నల్లి శ్రీనివాసరావు, తుమ్ము నారాయణమూర్తి, మాతా మురళి, నాగార్జున, ఎఇ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వందేమాతరం శత గళార్చన కార్యక్రమంలో కొండగుంపాం విద్యార్థులకు ప్రశంసా పత్రాలు



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్ :** వందేమాతరం శత గళార్చన కార్యక్రమంలో మండలంలో కొండగుంపాం ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రశంసా పత్రాలు లభించాయి. వందేమాతరం గీతం రచించి వంద సంవత్సరాలైన సందర్భంగా భారతి విజయనగరం సంస్థ అధ్యక్షులు చివుకుల లక్ష్మి విజ్ఞాన భారతి ఉన్నత పాఠశాలలో వందేమాతరం శత గళార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ పోటీలలో జీవశాస్త్రం ఉపాధ్యాయులు సత్యప్రకాష్ మార్గదర్శకత్వంలో విద్యార్థులు పాల్గొని ప్రశంసా పత్రాలు, మెమొంటోలు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాలరావు, ఉపాధ్యాయులు, సిబ్బంది మంగళవారం అభినందించారు.

## రైతులు ఈ పంట బుక్ చేసుకోవాలి



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్ :** ప్రతి రైతు ఈ పంటబుక్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పి.శ్రీలక్ష్మి చెప్పారు. మండలంలో పారసాం గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పంట బుక్ చేసుకుంటేనే ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలు పొందొచ్చని చెప్పారు. ఎపీఎఐఎంఎస్ యాప్‌లో రైతులు తమ సొంత పొలాన్ని నమోదు చేసుకోవాలని సూచించారు. ఏపీఎఫ్ఆర్‌లో రైతు నమోదు తప్పనిసరి అని చెప్పారు. రైతు కిసాన్ కేంద్రానికి వెళ్లి 11 అంకెల నెంబరుతో పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకాలు, ఎరువుల రాయితీ పొందొచ్చని చెప్పారు.

## విజయనగరం పాలిటెక్నిక్ విద్యార్థినుల అద్భుత ప్రతిభ

**- రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్‌లో గోల్డ్, సిల్వర్**



**విజయనగరం టౌన్, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్ :** తిరుపతిలోని ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ముగిసిన రాష్ట్ర స్థాయి ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో భీమిలి ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులు అద్భుత ప్రదర్శన పొంది విజేతలుగా నిలిచారు. చెస్ విభాగంలో కర్రోతు సాయి జాన్వీ శ్రీ మొదటి స్థానం సాధించి స్వర్ణ పతకాన్ని సాధించగా, షటిల్ బ్యాడ్మింటన్ సింగిల్స్‌లో దివ్య రెండో స్థానం పొంది రజత పతకం గెలిచింది. అదే సమయంలో సివిల్ విభాగ అధ్యాపకుడు రాకేష్ కూడా షటిల్ బ్యాడ్మిం టన్ సింగిల్స్‌లో మొదటి స్థానం సాధించి కళాశాలకు గౌరవం తీసుకొ చ్చారు. ఈ విజయాలపై ప్రిన్సిపాల్ డా. సి.హెచ్.మురళికృష్ణ, విభాగాధి పతులు, ఇన్‌చార్జ్ పీడీ శ్రీవిద్య తోటి విద్యార్థులను అభినందించారు. విజేతలు మార్చి మాసంలో కేరళలో జరిగే సౌత్ జోన్ పోటీల్లో పాల్గొననున్నట్లు కళాశాల వర్గాలు తెలిపాయి.

## పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీలో పాల్గొన్న జెసి



**గుర్ల, ఫిబ్రవరి 3 (మేజర్ న్యూస్) :** మండలంలో గరికవలస గ్రామంలో పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.సేధు మాధవన్ పాల్గొన్నారు.మంగళవారం అక్కడి రైతులకు ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు.తప్పులు లేని పాసు పుస్తకాలను పంపిణీ చేయాలని, ఎటువంటి లోటుపాట్లు ఉన్నా సరిదిద్దాలని జెసి అధికారులకు ఆదేశించారు. అనంతరం గ్రామంలో ఉన్న రేషన్ డిపో నెం.221045ను జెసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. డిపోలోని స్టాకును,రికార్డులను పరిశీలించారు.ప్రభుత్వ ఆదేశాలు మేరకు నాణ్యమైన సరుకులను సకాలంలో అందజేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ పాస్ పుస్తకాలు పంపిణీలో ఎటువంటి ఇబ్బందులు ఉన్న రెవెన్యూ సిబ్బంది సకాలంలో స్పందించి రైతులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. జేసీతో పాటు మండల తాహసీల్దార్ ఆదిలక్ష్మి, సిఎస్‌డిటిలు, ఆర్ఎస్డిటిలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మా భూములు లాక్కుని మాపై తప్పుడు కేసులు పెడుతున్న వారి నుండి మాకు న్యాయం చేయండి

**- సిపిఐ పార్టీకి వినతిపత్రం అందజేసిన భూ బాధితులు**



**బొబ్బిలి, ఫిబ్రవరి 03: మేజర్ న్యూస్ :** బొబ్బిలి పట్టణ పరిధిలో ఉన్న మల్లంపేటకు చెందిన నిరుపేదలకు 1991లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరాగాంధీ ల్యాండ్ సీలింగ్ మిగులు భూములను ఒక్కొక్క కుటుంబానికి ఒక ఎకరం చొప్పున మెట్ట భూమిని ఐటిఐ కాలనీ బొబ్బిలి రాజుల గెస్ట్ హౌస్ రోడ్డు మధ్య గొల్లపల్లి రెవెన్యూ పరిధి సాగు భూమి పట్టాలు ఇచ్చినట్లు లబ్దిదారులు తెలిపారు .ఆ భూమిని లబ్ధిదారుల మైన మాకు అప్పగించడం జరిగిందని. ఆనాటి నుంచి ఈనాటి వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఇస్తున్నటువంటి అన్నదాతసుఖీభవ మరియు పీఎం కిసాన్ వంటి పథకాలు మేము సాగు చేస్తున్న ఈ భూమిపై మాకు అందుతున్నాయని తెలిపారు. అయినప్పటికీ స్థానిక శాసనసభ్యులు మరియు బొబ్బిలి రెవెన్యూ యంత్రాంగం మాపై తప్పుడు కేసులు పెట్టి మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వారి నుండి మాకు న్యాయం జరిగే విధంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాయకత్వం మాకు సహకరించాలని కోరుతూ సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణకు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఒమ్మి రమణ మాట్లాడుతూ ఏదైతే ల్యాండ్ సీలింగ్ కింద మిగులు భూమిని పేదలకు ఇచ్చారో ఆ భూమిని పేదలకు ఇవ్వాలని గత కొంతకాలంగా పూర్తి హక్కులు కలిగి ఉన్న రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి వస్తున్నటువంటి పథకాలు అంటున్నప్పటికీ బొబ్బిలి రెవెన్యూ యంత్రాంగం తప్పుడు పద్ధతుల్లో భూ రికార్డులు మార్చడం అన్యాయమన్నారు. ఈ ల్యాండ్ సీలింగ్ భూములే కాకుండా గొల్లపల్లి రెవెన్యూ పరిధిలో చాలావరకు ప్రభుత్వ భూములు ఒక విఆర్ఓ చేతివాటంతో వందలాది ఎకరాలు అన్యాక్రాంతం అయ్యాయని ఆరోపించారు. ఇందిరమ్మ కాలనీ బినామీ ఇల్లు పట్టాల వ్యవహారంలో ప్రధాన భూమిక పోషించారని అన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ యంత్రాంగం స్పందించాలి. తప్పుడు పద్ధతుల్లో భూ రికార్డులను తారుమారు చేసి అసలైన పేద రైతులకు పేదలకు అన్యాయం చేస్తే సహించేది లేదు. మల్లంపేట పేద రైతులు చేస్తున్న పోరాటానికి సిపిఐ పార్టీగా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న. మల్లంపేటభూ బాధితరైతులు వేణుగోపాల్, ఎం. సుశీల, అల్లు సంతోష్. బెవర అప్పలనాయుడు, మర్రపు లక్ష్మి, తెంటు బలరాం, ఎం వేణుగోపాల్ పాల్గొన్నారు.

## వైసీపీ జిల్లా యువజన విభాగ కార్యవర్గ సభ్యుడిగా తోట వాసు నియామకం



**విజయనగరం టౌన్, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతంలో భాగంగా, పార్టీ కేంద్ర కమిటీ అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు మరియు భీమిలి సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) జిల్లా యువజన విభాగ కార్యవర్గ సభ్యుడిగా తోట వాసును నియమించారు. ఈ నియామకంపై సంతోషం వ్యక్తం చేసిన తోట వాసు, తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించిన చిన్న శ్రీను కి, తన ఎదుగుదలకు ప్రోత్సాహం అందించిన చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మకు కృతజ్ఞతలు తెలిపారు.

**మర్యాదపూర్వక కలయిక, ఘన సత్కారం :**

మంగళవారం ధర్మపురిలోని నివాసంలో చిన్న శ్రీను ని జిల్లా యువజన విభాగ అధ్యక్షుడు అల్లు అవినాష్‌తో కలిసి తోట వాసు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, పూల బొక్కా అందజేసి కృతజ్ఞతాభావంతో సత్కరించారు. అదేవిధంగా, పార్టీ బాధ్యతల్లో ప్రోత్సాహం అందించిన సిరమ్మను అల్లు అవినాష్, యువజన విభాగ కార్యకర్తలు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. పార్టీ బలోపేతానికి శక్తివంతంగా కృషి చేస్తానని తోట వాసు హామీ ఇచ్చారు.

## పార్టీ బలోపేతానికి కష్టపడి పని చేయండి గుర్తింపు ఉంటుంది



**గుర్ల, మేజర్ న్యూస్ :** వైయస్సార్సీపి బలోపేతానికి పాటుపడిన ప్రతి ఒక్క కార్యకర్తకు పార్టీలో సముచిత స్థానం ఇవ్వడం జరుగుతుందని వైఎస్ఆర్సిపి నాయకురాలు డాక్టర్ బొత్స అనూష తెలిపారు. మంగళవారం మండలంలోని ఆనందపురం గ్రామంలో పార్టీ గ్రామ కమిటీల నియంకాల్లో ఆమె పాల్గొన్నారు. మండల పరిషత్ నిధులతో రూ.4లక్షలతో మంజూరైన సీసీ రోడ్డును ఆమె ప్రారంభోత్సవం చేశారు.కొత్తగా కమిటీ సభ్యులుగా ఎన్నికైన వారిని ఆమె అభినందించి దిశానిర్దేశం చేశారు.పార్టీ పటిష్ట కు నిరంతరం కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజా క్షేత్రంలో ఎండ గడుతూనే గతంలో పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జనానికి జరిగిన మంచిని తెలియజేయాలి అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పొట్నూరు సన్యాసినాయుడు, జడ్పిటిసి సీర అప్పలనాయుడు, స్థానిక నాయకులు మీసాల అప్పలనాయుడు, సర్పంచ్ సత్యవతి, ఎంపీటీసీ సభ్యులు, చీర సంతోష్ కుమార్, గ్రామ పార్టీ పెద్దలు పాల్గొన్నారు.

## ఏపీ మోడల్ స్కూల్లో విద్యార్థులకు ఉచిత కంటి అద్దాల పంపిణీ



**లక్కవరపుకోట, ఫిబ్రవరి 3 (మేజర్ న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, జిల్లా అంధత్వ నివారణ సంస్థ మార్గదర్శకత్వంలో లక్కవరపుకోట మండలంలోని ఏపీ మోడల్ స్కూల్లో విద్యార్థులకు ఉచిత కంటి అద్దాల పంపిణీ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్.కోట శాసన సభ్యురాలు కోళ్ల లలిత కుమారి ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థుల కు కళ్లద్దాలు అందజేశారు అనంతరం ఆమె మాట్లాడుతు గౌరవ విద్యా శాఖామంత్రి నారా లోకేష్ విద్య, వైద్య రంగాలను ప్రోత్సహించడంలో గట్టి పునాది వేస్తున్నారని, ఈ రెండు రంగాల్లోనూ అనేక నూతన పథకాలు మరియు విధానాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో జాతీయ ఆరోగ్య మిషన్ కింద రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతోందని ఆమె తెలిపారు. మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ పరీక్షల తరువాత, లక్కవరపుకోట ఏపీ మోడల్ స్కూల్కి చెందిన 15 మంది విద్యార్థులకు ఈ రోజు కంటి అద్దాలు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. పది మరియు ఇంటర్మీడియట్ తరగతుల విద్యార్థులందరికి మంచి మార్కులు తెచ్చుకోవాలి అని ముందస్తు శుభాకాంక్షలు ఎమ్మెల్యే తెలిపారు త, రాబోయే పబ్లిక్ పరీక్షల్లో అందరూ ఉన్నత ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ పుట్టా శ్రీను, పీహెచ్సీ డాక్టర్ అనిల్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు, పేరెంట్లు పాల్గొన్నారు.

## ఇంటర్ నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో సత్తా చూపిన
# ఎల్.కోట శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియంశీ స్కూల్ విద్యార్థులు



**లక్క వరపు కోట ఫిబ్రవరి 3 (మేజర్ న్యూస్) :** లక్క వరపు కోట మండల కేంద్రం విశాఖ అరకు ప్రధాన రహదారి ప్రక్కన గల శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు విశాఖపట్నం మెట్రో సిటీ లో గల స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియంలో జనవరి 30, 31 అలాగే ఫిబ్రవరి 1 వ తేదీలలో నిర్వహించిన 9 వ ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో విజయనగరం జిల్లా నుంచి పాల్గొని కాంశ్య పథకం సాధించి తమ సత్తా చాటారు ఈ పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులు పాల్గొనగా వీరికి కటావిభాగంలో బ్రాంజ్ మెడల్ వచ్చింది అని, విద్యార్థులు శుభం కుమార్ 5వ తరగతి మరియు లక్ష్ దీప్ సింగ్ 3వ తరగతి చదువుతున్నారు అని తెలిపారు.

పాఠశాల డైరెక్టర్ విలాసిన్ విద్యార్థులను మంగళవారం పాఠశాల లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం లోడైరెక్టర్ విలాసిన్ తో పాటు కరెస్పాండెంట్ విష్ణు ప్రిన్సిపాల్ రాజీవ్ తదితరులు అభినందించారు ,చీఫ్ కోచ్. లక్ష్మణరావు ఆంధ్ర ప్రదేశ్ చీఫ్ రిఫరీ గా వ్యవహరించారు అని ఈ పోటీలలో మొత్తం 10 దేశాలకు చెందిన కరాటే క్రీడా కారులు పాల్గొన్నారు ఆని ఇంతటి గట్టి పోటీలలో తమ స్కూల్ విద్యార్థులు పథకం సాధించి స్కూల్కి జిల్లాకి మంచి పేరు తేవడం ఆనందం గా ఉందని డైరెక్టర్ అలాగే కరెస్పాండంట్ లు తెలిపారు తమ పాఠశాలలో ఉత్తమ విద్యా విధానం తో పాటు ఎక్స్ట్రా కర్రీక్యూలర్ ఆక్టివిటీస్ కి ప్రాధాన్యత ఇస్తూ శారీరక మానసిక వికాసం కి ఉపయోగ పడే ప్రణాళికల తో బోధన చేస్తున్నట్టు వారు తెలిపారు ఈ సందర్భంగా విద్యార్థులకు పథకం సాధించేలా తయారు చేసిన కరాటే కోచ్ని అభినందించారు.

# మెరకముడిదాంలో బొత్స అనూష తుఫాన్.!

### - దూసుకెళ్తున్న బొత్స తనయ - మండలవ్యాప్తంగా సుడిగాలి పర్యటన
### - మన కుటుంబం -మన కార్యకర్త పేరుతో మమేకం - కమిటీల నియామకంతో బిజీబిజీ
### - తండ్రికి తగ్గ తనయగా స్థానికులు ప్రశంసలు



**మెరకముడిదాం ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి వర్యులు బొత్స సత్యనారాయణ కుమార్తె, డాక్టర్ బొత్స.అనూష మంగళవారం బైరి పురంలో మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మాజీ జడ్పీటీసీ కోట్ల. విశ్వేశ్వర రావు గారి సారథ్యంలో "ఎంపీపీ ప్రతినిధి తాడ్డి. వేణుగోపాల రావు సూచనలతో మన కుటుంబం – మన ఊరు" కార్యక్ర క్రమాన్ని స్థానిక మాజీ సర్పంచ్ పప్పుల. కృష మూర్తి, వైస్ ఎంపీపీ కె.పార్వతి, వైసిపి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి, కొర్లాం సర్పంచ్ బూర్లె. నరేష్ కుమార్, వైసీపీ సీనియర్ నాయకుడు సత్తారు. శ్రీనివాస రావు, గరివిడి జడ్పీటీసీ వాకాడ. శ్రీనులతో కలిసి "మన కుటుంబం– మన ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల తర్వాత స్తబ్ధుగా మారిన మెరకముడిదాం వైసీపీలో బొత్స తనయ డాక్టర్ అనూష రూపంలో నవ్యోత్సాహం తొణికిసలాడుతోంది. ఎక్కడ చూసినా ఎక్కడ విన్నా ఆమె పేరు ప్రతిధ్వనిస్తోంది. మండల రాజకీయాల్లో ఆమె అరంగేట్రం సంచలనంగా మారింది. మండలంలో వైసీపీకి పూర్వవైభవమే లక్ష్యంగా ఆమె వేస్తున్న ఆడుగులు ప్రత్యర్ధిపార్టీల్లో చర్చనీయాంశంగా మారుతోంది. పార్టీకి పూర్తిస్థాయిలో జవసత్వాలు చేకూర్చడమే ధ్యేయంగా వ్యూహాత్మక కదలికలు పరిశీలకవర్గాలను సైతం ఆశ్చర్యపరుస్తోంది. 'మన కుటుంబం–మన కార్యకర్త' పేరుతో ఆమె పార్టీ శ్రేణులతో మమేకమవుతున్న తీరు ప్రజలను సైతం ఆకట్టుకుంటోంది. సార్వత్రిక ఎన్నికల్లో బొత్స ఓటమి తర్వాత నైరాశ్యంలో మగ్గుతున్న కేడర్ కు అనూష ప్రవేశం ఆశాకిరణమైంది. వైద్యవృత్తిలో ఉంటూ రాజకీయాలకు కొత్త అయినప్పటికీ, అనుభజ్ఞులను మించినరీతిలో వ్యూహాత్మకంగా ఆమె వ్యవహరిస్తున్న తీరు నాయకులు,కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం రగుల్చుతోంది. తండ్రి బొత్స చాణక్యం, మేనమామ చిన్నశ్రీను నాయకత్వం.. రెంటినీ పుణికిపుచ్చుకున్నట్టుగా అనూష అడుగులు చెప్పకనే చెబుతున్నాయి. మండల రాజకీయాల్లో కాలుమోపిందే తడవుగా కుగ్రామాల్లో సైతం సుడిగాలి పర్యటనలు చేస్తూ, ప్రజల్లో కలసిపోతూ, శ్రేణులతో మమేకమవుతూ, తానున్నాననే భరోసా కల్పిస్తూ, కుటుంబ సమస్యలు అడిగి తెలుసుకుంటూ, అవకాశమున్నమేర ఇతోధికంగా ఆదుకుంటూ, ఇంకోవైపు, పార్టీ నేతలతో భేటీలతో బిజీబిజీగా ఉంటూ, వచ్చే స్థానిక ఎన్నికల్లో విజయమే హద్దుగా వ్యూహారచనలు చేస్తూ, ఇంకోవైపు, బొత్స ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఇలా క్షణం తీరికలేకుండా గడుపుతున్న డాక్టర్ అనూష విశ్లేషకులను సైతం విస్మయపరుస్తోంది. పార్టీకి పెట్టనికోటలా ఉండే ఈ మండలంలో, మొన్నటి ఎన్నికలకు ముందు, ఎన్నికల తర్వాత పార్టీలో చోటుచేసుకున్న పరిణామాలను సమీక్షించిన డాక్టర్ అనూష, మన కుటుంబం–మన కార్యకర్త పేరుతో వినూత్న కార్యక్రమాన్ని స్వయంగా రూపొందించి, దానిద్వారా పార్టీకి మునుపటి వైభవం తీసుకొచ్చేందుకు అన్నిగ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తూ, పార్టీ కమిటీలతోపాటు, అనుబంధ కమిటీలను కూడా నియమిస్తూ వచ్చే స్థానిక ఎన్నికల్లో గెలుపే ఎజెండాగా దిశానిర్దేశం చేస్తున్నారు. అనూష ఎంట్రీతో మండల వైసీపీలో కొత్త ఉత్సాహం కనిపిస్తుండగా, ప్రత్యర్థి పార్టీల్లో గుబులు రేగుతోంది. బైటకు మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నప్పటికీ లోలోపల మాత్రం ఆయా పార్టీల నేతల్లో ఆందోళన కనిపిస్తోంది. విశేషమేమంటే, డాక్టర్ అనూష ఏ గ్రామం వెళ్లినా ఎనలేని ఆదరణ కనిపించడం, తండ్రి బొత్సకు బ్రహ్మరథం పట్టిననాటి రోజులను ప్రజలు గుర్తుకు తెచ్చుకుంటున్నారు.ఏదేమైనప్పటికీ, డాక్టర్ అనూష రాక మండల వైసీపీలో నూతనోత్తేజం నింపుతున్నదనడంలో సందేహమేలేదు. తండ్రి, మేనమామ అడుగుజాడల్లో అనూష ప్రస్థానం భవిష్యత్తులో ఏ సంచలనానికి నాంది కానుందో వేచిచూడాల్సిందే.

## మోహన్ బాబుపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి.. మోహన్ బాబు యూనివర్సిటీ గుర్తింపు రద్దు చేయాలి



**విజయనగరం, ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్ :** విజయనగరం ఆర్టీసీ వద్ద మంగళవారం సాయంత్రం ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థి సంఘం నాయకులను కిడ్నాప్ చేయించిన మోహన్ బాబు యూనివర్సిటీ గుర్తింపు రద్దు చేయాలని కోరుతూ నిరసన కార్యక్రమం చేపట్టి అనంతరం మోహన్ బాబు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్.నాగభూషణం, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.రాము మాట్లాడుతూ తిరుపతి జిల్లాల్లో ఉన్నటువంటి మోహన్ బాబు యూనివర్సిటీలో తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని అనేక మార్లు విద్యార్థి సంఘాలు ఆందోళన చేసిన సందర్భంలో ఉన్నత విద్యా మండలి స్పందించి అక్రమంగా తల్లిదండ్రుల నుంచి వసూలు చేసిన 26 కోట్ల రూపాయలు తిరిగి తల్లిదండ్రులకు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసిందని చెప్పారు. అలాగే అక్రమాలకు పాల్పడినందుకు 16 లక్షల రూపాయలు జరిమానా విధించిందని తెలిపారు . అయినా మోహన్ బాబు యూనివర్సిటీ యాజమాన్యం తల్లి దండ్రుల నుంచి మళ్లీ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని తిరుపతి జిల్లాలో ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ కలెక్టరేట్ వద్ద నిరసన తెలియజేస్తున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్ ,నాయకుడు వినోద్ను మోహన్ బాబు బౌన్సర్లు కిడ్నాప్ చేశారని ఆరోపించారు. దీనిపై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, హోం మినిస్టర్ వంగలపూడి అనిత స్పందించి మోహన్ బాబు, తన బౌన్సర్లపై క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని,మోహన్ బాబు యూనివర్సిటీ గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గౌరీ శంకర్ జిల్లా ఉపాధ్యక్షులు సుమన్, చరణ్ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు శిరీష, భారతి, రూప, వంశి, రమణ,సూరిబాబు, జయ పాల్గొన్నారు.

## ఇంటర్, 5వ తరగతి, బ్యాక్ లాగ్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్ :** మహాత్మా జ్యోతిబాపూలే ఏపీ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం, 5వ తరగతి, బ్యాక్ లాగ్ ప్రవేశాలకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని కన్వీనర్ ప్రిన్సిపాల్ కెబిబి రావు కోరారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 5వ తరగతి, బ్యాక్ అడ్మిషన్లు(6,7,8) ఇంగ్లీషు మాధ్యంనకు బాలురు, బాలికలు ఈనెల 04-02-26 నుంచి 04-03-26లోగాఆన్లైన్ https//mjpapbcwreis.apcfss.in/ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. పరీక్ష 12-04-26 ఉదయం పరీక్ష ఉంటుందన్నారు. అలాగే ఇంటర్ ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు ఆన్లైన్ దరఖాస్తు 04-02-26 నుంచి 04-03-26 లోగా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. 19-04-26 ఉదయం పరీక్ష ఉంటుందని చెప్పారు. బ్యాక్ లాగ్ ఆన్లైన్ దరఖాస్తులు 04-02-2026 నుంచి 04-03-26 లోగా చేసుకోవాలని చెప్పారు. పరీక్ష 19-04-26 మధ్యాహ్నం ఉంటుందని తెలిపారు.

## రైతులకు అవసరమైన మేరకు యూరియా బస్తాలు సిద్ధం



**బొబ్బిలి, ఫిబ్రవరి 03: మేజర్ న్యూస్ :** పారాది గ్రామంలో మొక్కజొన్న మరియు వరి పంటలపై అవసరమైన నత్రజని ఎరువులు మరియు యూరియాను రైతులకు అవసరమైన మేర దగ్గర ఉండి సరఫరా చేయడం జరిగినది. దీనిలో ఇటువంటి రైతుకి ఇబ్బందులు లేకుండా రైతుకు అవసరం మేరకు సాంకేతిక సూచనల ప్రకారం ఒక ఎకరాకు ఎంత అవసరమో అంత మేరకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రైతులకు 450 యూరియా బస్తాలు అందించడం జరిగింది.

## ఈ- క్రాఫ్ బుకింగ్ తప్పనిసరిగా రైతులు చేసుకోవాలి

### - వ్యవసాయాధికారి అమరా శివ



**రామభద్రపురం, ఫిబ్రవరి 3 (మేజర్ న్యూస్) :** మండలంలోని ఈ–క్రాఫ్ బుకింగ్ రైతులు తప్పనిసరిగా చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి అమరాశివ సూచించారు. మండల పరిధిలోని నాయుడువలస గ్రామంలో మంగళవారం మొక్కజొన్న పంటకు ఈక్రాఫ్ బుకింగ్ చేశారు. ఈ రబీ సీజన్లో ఈ– క్రాఫ్ బుకింగ్ చేసుకున్న రైతులకు కనీస మద్దతు ధర పొం దవచ్చని తెలిపారు. ఈ నెల 20వ తేదీలోగా రైతులు గ్రామాల్లో ఉన్న రైతు సేవా కేంద్రాలకు వెళ్లి ఈ పంటలకు ఈ–క్రాఫ్ బుకింగ్ చేసుకోవాలని తెలిపారు. అలాగే రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం రైతుల సౌకర్యం కోసం ఏపీఎయిమ్స్ యాప్ ప్రవేశపెట్టిందని, దీనిని రైతులు వినియోగించుకోవాలని సూచించారు. దీనివలన రైతులు నేరుగా క్రాఫ్ బుకింగ్ చేసుకోవచ్చని, అలాగే ఈయాప్ ద్వారా మార్కెటింగ్ ధరలు, పురుగు నివారణ, తెగుళ్లు, యాజమాన్య పద్ధతులు, ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు పంట నష్టం పొందడం ఈయాప్లో అప్లోడ్ చేసఎకోవచ్చని సూచించారు. దీనివలన వ్యవసాయ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పనిలేదని, దీనిపై హౌత్సాహక రైతులంతా దీనిపై అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రవ ఎంలో ఏఈవో బెవర వెంకటరమణ, సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
బుధవారం 04 ఫిబ్రవరి 2026

## సిమెంటు రహదారులకు నిధులు మంజూరు

**– సంతోషపురం సర్పంచ్ అంబటి రాంబాబు**

**– గ్రామాభివృద్ధికి కృషి..సర్పంచ్ అంబటి రాంబాబు**



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 3 (మేజర్ న్యూస్) :** మండల పరిధిలోని సంతోషపురం గ్రామ పంచాయతీ పరిధిలో పలుచోట్ల సిమెంట్ రహదారుల నిర్మాణము నిమిత్తం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు మంజూరయ్యాయని గ్రామ పంచాయతీ సర్పంచ్ అంబటి తవిటి నాయుడు(రాంబాబు) పేర్కొన్నారు. మండల పరిధిలోని సంతోష పురం గ్రామంలో మంగళవారం స్థానిక విలేకరులతో పంచాయతీ సర్పంచ్ అంబటి రాంబాబు మాట్లాడారు. గ్రామ పంచాయతీ అభివృద్ధిలో భాగంగా పలు వీధులలో సిమెంట్ రహదారులు నిర్మాణము కు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులను కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి మంజూరు చేయడం జరిగిందన్నారు. వేణుగో పాలస్వామి గుడి నుంచి జి.చిట్టమ్మలు ఇంటి వరకు సిసి రోడ్డు నిర్మాణం నిమిత్తం 3 లక్షల రూపాయలు వేణుగోపాలస్వామి గుడి నుంచి నాగావళి నది వరకు సిమెంట్ రహదారి నిర్మాణం నిమిత్తం 3లక్షల రూపాయలు మండల పరిషత్తు ప్రాథమిక ఉన్నత పాఠశాల నుంచి మంత్రబుడ్డి శ్రీనువాసరావు ఇంటి వరకు సిమెంట్ రహదారి నిర్మాణం నిమిత్తం 3 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. పి.సీతయ్య ఇంటి నుంచి పి సింహాచలం ఇంటి వరకు సిమెంట్ రహదారి నిర్మాణం నిమి త్తం నాలుగు లక్షల రూపాయలు నిధులు మంజూరు జరిగాయన్నా రు.అదే విధంగా సంతోషపురం గ్రామ పంచాయతీ లోని ఆయా వీధులలో సిమెంట్ రహదారుల నిర్మాణం నిమిత్తం నిధులు మంజూ రు చేయాలని కోరిన మీదట కురు పాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి నిధులు మంజూరు చేయడం పట్ల గ్రామపంచాయతీ సర్పంచ్ మరియు రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడ మీ డైరెక్టర్ అంబటి తవిటినాయుడు (రాంబా బు)కృతజ్ఞతలు తెలియజేశారు.

## డిఎస్పీకు డైరీని అందించిన ఎన్‌జిఒ నాయుకులు




**పాలకొండ, మేజర్ న్యూస్ :** ఏపీ ఎన్జీజిఓ సంఘం డైరీని డివిజనల్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ఎమ్. రాంబాబును ఏపీ ఎన్‌జిఒ నాయుకులు మర్యాదపూర్వకంగా కలిసి అందించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీవో సంఘ గౌరవ అధ్యక్షులు లిల్లీ పుష్ప నాదం, అధ్యక్షులు పైల ఈశ్వరరావు మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## కలెక్టర్ దృష్టికి ఎనర్జీ అసిస్టెంట్లు సమస్యలు



**విజయనగరం కార్పొరేషన్, ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ విద్యుత్ ఉద్యోగుల సంఘం రిజిస్టర్డ్ నెంబర్ 1104(గుర్తింపు) విజయనగరం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ యస్.రామసుందర్ రెడ్డి బెస్ట్ ఎలక్షన్ డిస్ట్రిక్ట్ అవార్డ్ వచ్చినందుకు సత్కరించారు. 1104 యూనియన్ డైరీ, క్యాలెండర్ బహూకరించారు. ఈసందర్భంగా ఎనర్జీ అసిస్టెంట్లు యూ ఎఫ్ యస్ సర్వే విషయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వంగపండు లక్ష్మణ్, జిల్లా కార్యదర్శి సురగాల లక్ష్మణ్ ,రాష్ట్ర నాయకులు గేదెల దేముడు, గనివాడ అప్పల నాయుడు, యన్.పైడిరాజు, బెహరా కూర్మారావు, పూసపాటి సీతారామరాజు, భోగి సూరి,సారిక మురళి, పతివాడ రాము నాయుడు, పి.వి.రవి కుమార్, ఎన్.రమణ పాల్గొని నాయకత్వం వహించారు.

### మరణించిన పోలీస్ సిబ్బంది కుటుంబానికి

## కారుణ్య ఉద్యోగ నియామక పత్రాన్ని అందజేత : జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి



**పార్వతీపురం, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా పోలీసుశాఖలో ఆర్మడ్ రిజర్వు విభాగంలో పనిచేస్తూ ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందిన కానిస్టేబుల్ జి.పోలిరాజు సతీమణికి కారుణ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులును జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి ఐపిఎస్ చేతులమీదుగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఫిబ్రవరి 03న అందజేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎస్.వి. మాధవ్ రెడ్డి మాట్లాడుతూ పోలీస్ శాఖలో విధులు నిర్వహించే సిబ్బంది ప్రజల భద్రత కోసం తమ జీవితాలను పణంగా పెట్టి పనిచేస్తుంటారు. అటువంటి సిబ్బంది అకాల మరణం కుటుంబాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టేస్తుంది. మరణించిన పోలీస్ సిబ్బంది కుటుంబాలు ఎదుర్కొనే ఆర్థిక, సామాజిక సమస్యలను, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వారి కుటుంబం లోని అర్హత కలిగిన వ్యక్తులలో ఒకరికి ప్రభుత్వం కారుణ్య నియామకం కింద ఉద్యోగం కల్పిస్తూ ఉద్యోగ నియామక ఉత్తర్వులను అందజేసామన్నారు. ఇటీవల కాలంలో అనారోగ్య కారణాలతో మృతి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ జి.పోలిరాజు సతీమణి స్వాతికి కారుణ్య నియామకం కింద పాలకొండ, ప్రభుత్వ జూని యర్ కళాశాల నందు జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ (టైపిస్ట్) గా నూతనంగా ఉద్యోగం మంజూరు చేయగా, జిల్లా ఎస్పీ నియామక ఉత్తర్వులు అందజేసి, అభినందించారు. విధుల్లో తక్షణమే జాయిన్ అవ్వాలని, నిర్వర్తించాల్సిన విధుల గురించి తెలుసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. పోలీస్ శాఖాపరంగా రావాల్సిన ప్రయోజనాలు అందాయ,లేదా అని ఆరాతీసి, రావాల్సిన ప్రయోజనాలు ఏమైనా వుంటే త్వరగా అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్మ్డ్ రిజర్వ్ డిఎస్పీ థామస్ రెడ్డి, ఏఆర్ ఆర్ఐ నాయుడు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**– సీతంపేట ఐటిడిఎ పరిధిలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ – పాలనను ప్రజలకు చేరువ చేసేందుకు క్షేత్రస్థాయిలో పరిశీలన**

**– రోగులు క్యూలో నిలబడకుండా బెంచీలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు – నడవలేని రోగుల కొరకు అందుబాటులో వీల్ చైర్లు**

**– రోగులకు సహాయకులుగా హెల్పింగ్ హాండ్స్ వాలంటీర్లు – జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి స్పష్టీకరణ**





**సీతంపేట, మేజర్ న్యూస్, ఫిబ్రవరి 03 :** సీతంపేట ఐటిడిఎ పరిధిలోని ఏరియా ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ పాలనను ప్రజలకు చేరువ చేసేందుకు క్షేత్రస్థాయిలో అందుతున్న సేవలను ఆయన స్వయంగా పరిశీలించారు. ముందుగా సీతంపేట ఏరియా ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్, ఓపీ విభాగంలో రోగుల రద్దీని గమనించారు. రోగులు గంటల తరబడి క్యూలో నిలబడకుండా బెంచీలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా నడవలేని స్థితిలో ఉన్న రోగుల కోసం వీల్ చైర్లను నిరంతరం అందుబాటులో ఉంచాలని, వారికి సహాయం చేయడానికి హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సేవకుల సంఖ్యను మరింత పెంచాలని సూచించారు. వార్డులను పరిశీలించి, చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. గిరిజన ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఆసుపత్రిలో సిబ్బంది హాజరు పట్టికను తనిఖీ చేశారు. ఇన్‌పేషెంట్ వార్డులను సందర్శించి, రోగులతో నేరుగా మాట్లాడారు. వారికి అందుతున్న వైద్యం, భోజన సౌకర్యాలు మందుల పంపిణీ గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో పారిశుధ్యం బాగా ఉండాలన్నారు. ఫార్మసీలో మందుల నిల్వలను, స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించిన ఆయన అత్యవసర మందుల కొరత లేకుండా చూడాలని సూచించారు. గిరిజన ప్రాంతాల్లో మాతా శిశు మరణాలు తగ్గించడానికి ప్రాధాన్యత ఇవ్వాలని వైద్యులకు సూచించారు. 24 గంటల పాటు వైద్యులు అందుబాటులో ఉండాలని, అత్యవసర కేసులను వెంటనే స్పందించి చికిత్స అందించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి, సబ్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్, ఆసుపత్రి సూపరింటెండెంట్ బి.శ్రీనివాసరావు, డిఎం అండ్ హెచ్ ఓ భాస్కరరావు, డిప్యూటి డిఎంఅండ్ హెచ్ఓ విజయ పార్వతి, వైద్యాధికారులు, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కార్యక్రమాల పట్ల గ్రామాల్లో అవగాహన కల్పించాలి

**– వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్ – మహిళల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ..డాక్టర్ తిరుమలప్రసాద్**






**గరుగుబిల్లి, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య కార్యక్రమాలపై వెలుగు వివోఏలు, వివో ఒబిలు ప్రజలకు అవగాహన కల్పించాలని గరుగు బిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యా ధికారి డాక్టర్ ఎన్ ఎంకె తిరుమల ప్రసాద్ వెల్లడించారు. మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో మంగళవారం ఎంసీఎల్ఎఫ్ విజన్ బిల్డింగ్ 3పై వెలుగు వివోఏలు ఎంఎస్ఓబిలతో పాటు, సీసీలకు నిర్వహిస్తున్న శిక్షణా తరగతులలో భాగంగా ఆరోగ్య కార్యక్రమాలు, వ్యాధుల నివారణపై తీసుకోవల సిన జాగ్రత్తలు తదితర అంశాలపై వైద్యాధికారి డాక్టర్ తిరుమల ప్రసాద్ తెలియజేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్ మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతోందని పేర్కొన్నారు. గ్రామాల్లో వ్యాధుల నియంత్రణకు పరిశుభ్రత ముఖ్యమని ఈ విషయమును ప్రజలకు తెలియజేయాలని కోరారు. అదేవిధంగా క్యాన్సర్ వ్యాధి నేడు అత్యంత సవాళ్లతో కూడిన వ్యాధు లలో ఒకటని పేర్కొన్నారు. మహిళ లు ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబ మంతా ఆరోగ్యంగా ఉంటుందని అప్పుడే సమాజం బాగుంటుందని తెలిపారు. క్యాన్సర్ వ్యాధిపై వైద్య సిబ్బందితో పాటు వెలుగు సిబ్బంది ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని డాక్టర్ తిరుమల ప్రసాద్ కోరారు. మండల వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు మాట్లా డుతూ ఆరోగ్య కార్యక్రమాలపై వెలుగు సిబ్బందికి వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్ అవగాహన కల్పించడం పట్ల ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న పలు కార్యక్రమాలను డ్వాక్రా మహిళల సహకారంతో విజయ వంతంకు వెలుగు సిబ్బంది ఎంతో కృషి చేయడం జరుగుతుందన్నారు.

డ్వాక్రా మహిళలను లక్షాధి కారులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈకార్యక్ర మంలో వెలుగు సిబ్బంది చందాన తిరుపతిరావు, బొంగు రామి నాయుడు, వడిశాపు లక్ష్మణరావు,తోయక చంద్రమోహన్, కోటిపల్లి మరియ దాసు, కార్యాలయ సిబ్బంది ఉడమల శాంతికుమారి, కొప్పర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తోంది ద్వారా సాంకేతిక సమాచారం

**– మండల అగ్రికల్చర్ అధికారి తుమ్మనపల్లి జ్యోత్స్న**

**– జడ్పీ మాజీ వైస్ చైర్మన్ తవిటినాయుడు,టిడిపి కన్వీనర్ నారాయణస్వామి – ఉల్లిభద్రలో పొలం పిలుస్తోంది కార్యక్రమం**




**గరుగుబిల్లి, ఫిబ్రవరి 3 (మేజర్ న్యూస్) :** రైతులకు వ్యవసాయంలో సాంకేతిక సమాచారం అందించేందు కు గాను పొలం పిలుస్తోంది కార్యక్రమంను నిర్వహించడం జరుగుతోందని మండల వ్యవసాయ శాఖ అధికారి తుమ్మనపల్లి జోత్స్న పేర్కొన్నారు. మండల పరిధిలోని ఉల్లిభద్ర గ్రామంలో మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమమును నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి తుమ్మనపల్లి జ్యోత్స్న మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పొలం పిలుస్తోంది కార్యక్రమం ద్వారా రైతులకు సాగులో సాంకేతిక సలహాలు, తెగుళ్ల నివారణ, ఎరువుల వాడకంపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ మరడాన తవిటినాయుడు మాట్లా డుతూ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పొలం పిలుస్తోంది కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.వ్యవసాయంలో రైతులు ఆధునిక పద్ధతులు అవలంబిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని పేర్కొన్నారు.మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ మరడాన నారాయణ స్వామి మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు సల హాలు మేరకు రైతులు పంటలు పండిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని పేర్కొన్నారు.అదే విధంగా పంటలకు ఆశించే తెగుళ్ల నివారణకు డ్రోన్ ద్వారా పురుగుల మందులను పిచికారి చేసుకోవచ్చన్నారు.ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ శెట్టి దివ్య లక్ష్మి,రైతు సేవా కేంద్రం అగ్రికల్చర్ అసిస్టెంట్ అక్కేన వంశీకృష్ణ పాల్గొన్నారు.

# మట్టి నమూనాల సేకరణలో రైతులు బాగా స్వాములు కావాలి

**– 2500 మట్టి నమూనాల లక్ష్యం – ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ శ్రావణ్ కుమార్**



**పాచిపెంట, ఫిబ్రవరి 3 (మేజర్ న్యూస్) :** మట్టి నమూనాల సేకరణలో రైతులు భాగస్వాములు కావాలని ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్శ్రవేన్ కుమార్ అన్నారు. మండలంలోని కోస్ట్ వలస గిరిజన గ్రామంలో మట్టి నమూనాల సేకరణ ప్రక్రియను స్థానిక మండల వ్యవసాయ శాఖ అధికారి కొల్లి తిరుపతిరావు కలిసి మంగళవారం పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ మేనేజర్ శ్రావణ్ కుమార్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ స్కీం కింద సుమారు 2500 మట్టి నమూనాల సేకరణ లక్ష్యంగా తీసుకోబడిందని తెలిపారు.

ఈ పథకం ఐదు సంవత్సరాల పాటు అమలవుతుందని తెలిపారు. ఈ ఐదు సంవత్సరాలలో ప్రకృతి సేద్య పద్ధతుల ద్వారా నేల స్వభావం ఎంతవరకు మెరుగుపడింది భూసారం ఎంత పెరిగింది నేలలో జీవ వైవిధ్యం ఎంత వరకు అభివృద్ధి చెందింది అని తెలుసుకోవచ్చని అన్నారు. తద్వారా రసాయన ఎరువులపై భారం తగ్గుతుందని వ్యవసాయం లాభసాటిగా మారాలంటే దిగుబడి పెరగడంతో పాటుగా ఖర్చు కూడా తగ్గాలనే ఈ క్రమంలో నేల స్వభావం మెరుగుపడాల్సిన అవసరం ఎంతో ఉందని తెలిపారు. మట్టి నమూనాల సేకరణలో రైతులను కూడా భాగస్వామ్యం చేసినప్పుడే త్వరగా సేకరణ పూర్తవుతుందని ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రమీల, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యతోనే జీవితం భద్రత గౌరవం : ఉపవిద్యాసాఖాధికారి నారాయుడు



**సీతంపేట ఫిబ్రవరి 3మేజర్ న్యూస్ :** జిపిఎస్ పాఠశాల గోరపాడు , ఆశ్రమ పాఠశాల బాలికలు పూతిక వలస ఆశ్రమ పాఠశాల , బాలురు చిన్న బగ్గ పాఠశాలలను ఐటీడీఏ ఉప విద్యాశాఖాధికారి పి నాయుడు ఆకస్మికంగా మంగళవారం సందర్శించారుగోరపాడు జిపిఎస్ పాఠశాలలో నలుగురు విద్యార్థులు మూడో తరగతిలో ఉన్నారు ఇద్దరు అక్షరాలు గుర్తిస్తున్నారు.ముగ్గురూ చిన్న చిన్న పదాలు కూడా రాయలేకపోతున్నారు. జిఎఫ్ఎల్ఎన్ అమలు పక్కాగా అమలు చేయాలని సూచించడమైనది. రెండో తరగతి విద్యార్థులు అక్షరాలు అక్షరమాల గుర్తించగలుగుతున్నారు. సగం మంది విద్యార్థులు చిన్న చిన్న పదాలు కూడా చెప్పలేకపోతున్నారు ఓరల్ డ్రిల్లింగ్ ఇవ్వాలని సూచించడమైనది. బాలికల ఆశ్రమం పాఠశాల పూతిక వలసలో బాల్య వివాహాలు మూఢనమ్మకాలుకి దూరంగా ఉండాలని సూచించడం అయింది. ప్రేమ పెళ్లిళ్లు అనే ఆకర్షణకి లోనవ్వకుండా మంచి విలువలు అలవర్చుకోవాలని విద్యార్థులకి సూచించడమైనది విద్యతోనే మీకు స్వతంత్ర జీవితం, గౌరవం, భద్రత లభిస్తుంది. చదువు పూర్తయ్యే వరకు ఇతర విషయాలపై దృష్టి పెట్టకండి సూచించడమైనది.ఈ వయస్సులో ప్రేమ అనేది ఆకర్షణ మాత్రమే, శాశ్వతం కాదు. చదువు, లక్ష్యాలు దెబ్బతినే అవకాశం ఎక్కువ బాల్యవివాహం వల్లఆరోగ్య సమస్యలు చదువు ఆగిపోవడంజీవితం మీద నియంత్రణ కోల్పోవడంచట్టపరంగా కూడా బాల్యవివాహం నేరం.ఎవరి మాటలు నమ్మాలో, ఎవరి నుంచి దూరంగా ఉండాలో తెలుసుకోండి. మీ భద్రతే మీ మొదటి బాధ్యత. మంచి విలువలు మంచి భవిష్యత్తు నిజాయితీగౌరవంసహనంస్వీయ నియంత్రణ ఇవే మీకు జీవితంలో మార్గదర్శకాలు, ఆకర్షణలు కాదు, ఆశయాలే మీ జీవితాన్ని నిర్మిస్తాయి.పూతిక వలస బాలికల పాఠశాలలో మోటివేషనల్ క్లాస్ తీసుకోవడం జరిగింది. ఈయనతో పాటు ఏఎంఓ చిరంజీవులు, జిసిడిఓ రాములమ్మ, హెచ్ఎం శారద, పకీరు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధులను గుర్తించే లక్ష్యంగా సర్వేలు చేపట్టాలి : ఎన్‌సీడీ పీఓ డాక్టర్ జగన్ మోహన్



**పాలకొండ (మేజర్ న్యూస్) :** వ్యాదులను ముందస్తుగా గుర్తించే లక్ష్యంగా సర్వేలు చేపట్టాలని జిల్లా ఎన్సిడి అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు సూచించారు. వీరఘట్టం, బిటువాడ, అన్నవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిర్వహించిన ఆశాడే కార్యక్రమాల్లో మంగళవారం ఆయన పాల్గొన్నారు. ఆరోగ్య కార్యక్రమాలు, అందుతున్న వైద్య సేవలపై సమీక్షించారు. పిల్లలలో రక్తహీనత, పోషకాహారలోపం నివారణచర్యలు తద్వారా ఆరోగ్యకరమైన ఎదుగుదల, పౌష్టికాహారశీ, సూక్ష్మ పోషకాలు ఆవశ్యకత, విటమిన్ ఎ ద్రావణము 9 నెలలకు,అక్కడ నుండి 6 నెలలకు ఒకసారి క్రమము తప్పకుండా వేయించడము, అలాగే నులి పురుగుల సంక్రమణ నివారించడము పై దృష్టి సారించాలన్నారు. క్యాన్సర్ లక్షణాలను ముందస్తుగా గుర్తించే లక్ష్యంగా ఎన్సిడి4.0 సర్వే చేపట్టాలని, ఈ నెల 4 న ప్రపంచ క్యాన్సర్ దినోత్సవశీ సందర్భముగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. పిహెచ్సీ ప్రసవాలపై దృష్టి సారించాలన్నారు.

# మోటర్ బాగు..... ఇక మంచినీరే





**సీతంపేట ఫిబ్రవరి 3 (మేజర్ న్యూస్) :** దోనుబాయి రోడ్డులో గల మంచినీటి ట్యాంకు సంబంధించి మోటార్ రిపేర్ పనులు మంగళవారం చేయించడం జరిగిందనీ పంచాయితీ కార్యదర్శి రామక్రిష్ణ తెలిపారు పాత మోటారుస్తానే కొత్త మోటర్ బిగించి రేపటినుండి తిరిగి గ్రామానికి నిరంతరాయంగా మంచినీటి పైపుల్లో నీరు ఇవ్వటం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

# ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించండి



**పాలకొండ, మేజర్ న్యూస్ :** లేబర్ కోడ్స్ రద్దు రద్దుకై ఫిబ్రవరి 12 దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మె జయప్రదం చేయాలని కరపత్రాలు ఆవిష్కరణ పంపిణీ అని పాలకొండ అర్బన్ ఆరోగ్య కేంద్రం, అన్నవరం, ఎం.సింగపురంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాల రమణారావు, ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కే .గౌరీశ్వరి మాట్లాడుతూ 29 కార్మిక చట్టాలు రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చూస్తున్నటువంటి నేపథ్యంలో దేశవ్యాప్తంగా వచ్చే నెల ఫిబ్రవరి 12న జరుగుతున్న సమ్మెలో ఆశ కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ పాల్గొంటారు ఆశ కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు కార్మికులకు గుర్తించి కనీస వేతనం 26,000 ఇవ్వాలని ట్రేడ్ యూనియన్ హక్కులు కల్పించాలని ఈఎస్ఐ పీఎఫ్ సదుపాయం కల్పించాలని 10 లక్షలు ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కమ్యూనిటీ హెల్త్ వర్కర్లని ఆశలుగా మార్చాలని సమాన వేతనం ఇతర సౌకర్యాలు కల్పించాలని అన్ని రకాల సెలవులు ఇవ్వాలని. దహన సంస్కరణ ఖర్చులు ఇవ్వాలని. చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని నియమకాలు ప్రభుత్వమే చేపట్టాలని. సంక్షేమ పథకాలు అమలు చేయాలని. ఆరోగ్య రంగానికి జీడీపీలో ఆరు శాతం నిధులు కేటాయించాలని. ప్రభుత్వ రంగ సంస్థ ప్రైవేటీకరణ అమ్మకాన్ని ఆపాలని ప్రజా సంపదను కాపాడాలని జరుగుతున్న సమ్మెను జయప్రదం చేయాలని దానికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో బి.పార్వతి, పి.శ్రీదేవి, ఎస్.శాంతకుమారి బి.విజయలక్ష్మి, పి.జయలక్ష్మి, వి.రాజలక్ష్మి, చిట్టెమ్మ, పి.సీత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రాజాం పోలిపల్లి జాతరలో సంప్రదాయ నృత్య పోటీలకు

# దరకాస్తుల ఆహ్వానం

**తెర్లాం జనవరి 3 (మేజర్ న్యూస్) :** ఈ నెల 22 23 24 వ తేదీలలో రాజాం పొలిపల్లి అమ్మవారి 100వ జాతర మహోత్సవం సందర్భంగా సంప్రదాయ నృత్య పోటీలు నిర్వహించ నున్నట్టు సలాది వెంకట రమణ కళా పరిషత్ ప్రధాన కార్యదర్శి ఆర్నేపల్లి వెంకట నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. పోలిపల్లి అమ్మవారి జాతర మహోత్సవం ప్రాంగణం లో ఈ నెల 22 న సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు జరుగు సంప్రదాయ నృత్య పోటీలు కు ఎంట్రీలు పంపుకోవచ్చునని ఆయన తెలిపారు. ప్రథమ బహు మతి గా రూ .6 వేలు రూపాయలు ద్వితీయ బహుమతి రూ.5 వేలు మూడవ బహుమతిగా రూ.4 వేలు రూపాయలు ప్రదర్శనలో పాల్గొన్న ప్రతీ సమాజానికి 1000 రూపాయలు పారితోషికం ఇవ్వబడును. అని తెలిపారు. తమ ఎంట్రీలు పంపవలసిన చిరునామా ఆర్నేపల్లి వెంకట నాయుడు ప్రధా న కార్యదర్శి ఎస్.వి.అర్. కళా పరిషత్ అమ్మవారి కాలనీ రాజాం విజయనగరం జిల్లా ఫోన్ నెంబర్..630 321 5996కు సంప్రదించాలని ఆయన తెలిపారు.

## వైభవంగా రంగ రాయపురంలో
## శ్రీ మరిడిమాంబ అమ్మవారి తీర్థ మహోత్సవం



**లక్కవరపు కోట ఫిబ్రవరి 3 (మేజర్ న్యూస్) :** మండలం లోని రంగరాయపురం గ్రామం లో గల గ్రామ దేవత శ్రీ మరిడిమాంబ అమ్మవారి తీర్థ మహోత్సవం మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు తొలి రోజు జరిగిన ఈ తీర్థ మహోత్సవంలో మాజీ జెడ్పిటిసిప్రస్తుత టీడీపీ పార్టీ మండల అధ్యక్షులు కరెడ్ల ఈశ్వర రావు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలి రోజు జరిగిన పూజలలో గ్రామస్థులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరెడ్ల ఈశ్వరరావు గారు మాట్లాడుతూ "మరిడిమాంబ అమ్మవారి కృపతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ఈ తీర్ధ మహోత్సవం భక్తులందరి జీవితాల్లో శాంతి, సంతోషాలను తీసుకురావాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. ఈ తీర్ధం సందర్భంగా గుర్రం పరుగు పోటీలు ఎడ్ల బండి పోటీలు వివిధ సంస్కృతిక కార్యక్రమాలు నిర్వాహకులు ఏర్పాటు చేశారు.

## గ్రామాలను, కుటుంబాలను ముస్తాబుగా తీర్చిదిద్దాలి

### సీతంపేట మండల ప్రత్యేక అధికారి జి.చినబాబు





**సీతంపేట ఫిబ్రవరి 3మేజర్ న్యూస్ :** సీతంపేట మండలం లోని అన్ని గ్రామాలను, కుటుంబాలను ముస్తాబుగా తీర్చిదిద్దాలని సీతంపేట మండల ప్రత్యేక అధికారి ఐటిడిఎ ఏపీవో జి.చిన్నబాబు అన్నారు. మంగళవారం ఆయన సీతంపేట మండలంలోని పంచాయతీ ప్రత్యేక అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి పంచాయతీలోని ఒక గ్రామాన్ని ఎంపిక చేసి గ్రామ ముస్తాబుగా తీర్చిదిద్దాలని అన్నారు. అదే విధంగా ఆ గ్రామంలో ప్రజలు కూర్చునేందుకు వీలుగా వెదురు కర్రలతో బెంచీలు, కుర్చీలు ఏర్పాటు చేయించాలని అన్నారు. గ్రామంలో పరిశుభ్ర వాతావరణం నెలకొల్పాలని అన్నారు. మొక్కలను నాటాలని సూచించారు. గ్రామాల్లోని ప్రజలకు పారిశుధ్యంపై అవగాహన కల్పించాలని అన్నారు. కుటుంబాలను కూడా ఫ్యామిలీ ముస్తాబుగా తీర్చిదిద్దాలని అన్నారు. గ్రామంలో బాల్య వివాహాలను అరికట్టాలని సూచించారు. గ్రామంలో జరుగుతున్న అన్ని వివాహాలు రిజిస్టర్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను పక్కగా చేపట్టాలని సూచించారు. సచివాలయం సిబ్బంది తప్పనిసరిగా ప్రతిరోజు బయోమెట్రిక్ హాజరు వేయాలని అన్నారు. బయోమెట్రిక్ హాజరు వేయని సచివాలయ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీతంపేట ఎంపీడీవో బిబి మిశ్రా , తహసీల్దార్ శ్రీకన్య ,పంచాయతీ ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**32 మంది సచివాలయ సిబ్బందికి షోకాజ్ నోటీసులు**

మంగళవారం బయోమెట్రిక్ హాజరు వేయని 32 మంది సచివాలయ సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు సీతంపేట మండల ప్రత్యేక అధికారి ఐటీడీఏ ఏపీవో జి.చిన్నబాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా బయోమెట్రిక్ హాజరు వేయాలని అన్నారు. దీనిలో భాగంగా మంగళవారం బయోమెట్రిక్ హాజరు వేయని 32 మంది సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు ఈ సందర్భంగా తెలిపారు.

# పాఠశాల ప్రాంగణాలన్నీ "ముస్తాబు" కావాలి

- విద్యా ప్రమాణాల పెంపునకు మరింత కృషి చేయాలి - పది పరీక్షల్లో శత శాతం ఫలితాలు సాధించేలా ప్రణాళికలు రచించాలి
- పాఠశాల విద్యపై ఎంఈఓలకు కీలక ఆదేశాలు - సీతంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల సందర్శనలో జిల్లా కలెక్టర్ వెల్లడి







**సీతంపేట, ఫిబ్రవరి 03 (మేజర్ న్యూస్) :** జిల్లాలోని పాఠశాల పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉండాలని, వారంలోగా ప్రాంగణాలన్నీ ముస్తాబు కావాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి మండల విద్యా శాఖాధికారులను ఆదేశించారు. ఎంఈఓలు కేవలం కార్యాలయాలకే పరిమితం కాకుండా, క్రమం తప్పకుండా పాఠశాలలను సందర్శించి క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షించాలన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి, వారి కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించేలా చూడాలని సూచించారు. పాఠశాలల్లో త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యాల్లో ఎలాంటి లోపాలు ఉండరాదని, ఏవైనా సమస్యలుంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని తేల్చి చెప్పారు. పది పరీక్షల్లో శత శాతం ఫలితాలు సాధించేలా ప్రణాళికాబద్ధంగా ఉపాధ్యాయులకు దిశానిర్దేశం చేయాలని పేర్కొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి బిడ్డకు నాణ్యమైన విద్య అందాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు.మంగళవారం సీతంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. పాఠశాల ఆవరణ, ఆట స్థలాలు, పారిశుధ్యం, తాగునీరు వంటి సదుపాయాలను పరిశీలించారు. పాఠశాలలో ఉన్న ఆట స్థలాన్ని పిల్లలు ఆడుకోవడానికి అనువుగా తీర్చిదిద్దాలని, మైదానంలో పిచ్చి మొక్కలను తొలగించి పచ్చదనం పెంచాలని ఎంఈఓలను ఆదేశించారు. భవిష్యత్తులో అదనపు తరగతి గదుల అవసరముంటే ప్రస్తుతం ఉన్న భవనాలపైనే అంతస్తులు నిర్మించుకోవాలని, అంతేకానీ ఆట స్థలాన్ని భవన నిర్మాణాల కోసం కేటాయించకూడదని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు. పాఠశాల హాజరు పట్టికలతో పాటు, నాడు - నేడు నిధుల వినియోగానికి సంబంధించిన రికార్డులను ఆయన తనిఖీ చేశారు. పాఠశాల పనితీరు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు మరియు మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును ఆయన స్వయంగా పరిశీలించారు. అనంతరం ప్రాథమిక ప్రశ్నలు అడిగి విద్యార్థుల విద్యా ప్రమాణాలను, విద్యా స్థాయిని పరీక్షించారు. ఉపాధ్యాయుల మరియు విద్యార్థుల హాజరు పట్టికలను తనిఖీ చేసి, గైర్హాజరవుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి, సబ్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, చంద్ర రావు, ఎంఈఓ ఆనందరావు, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, ఉపాధ్యాయులు, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి

### - సిఐటియు నాయకులు పిలుపు



**సీతానగరం ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చెయ్యాలని సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు సిఐటియు నాయకులు సీతానగరం పీహెచ్‌సిలో గవర వెంకటరమణ,పెదంకలాం పిహెచ్ సి వద్ద రెడ్డి వేణు ఆధ్వర్యంలో ఆయా మెడికల్ ఆఫీసర్లకు సమ్మె నోటిసు అందజేసారులి ఈ సందర్బంగా మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మికులు, ఉద్యోగుల హక్కులను హరించే విధంగా స్వాతంత్ర పోరాటం స్ఫూర్తితో సాధించుకున్న కార్మిక చట్టాలన్నింటిని రద్దుచేసి కొత్తగా లేబర్ కోడ్ లను ప్రవేశపెడుతుందని, ఈ లేబర్ కోడ్ లు అమలు జరిగితే కార్మిక వర్గం కనీస వేతనం ఉద్యోగ భద్రత అడిగే స్వేచ్ఛ కూడా కోల్పోతారని, ఇంతవరకు అమల్లో ఉన్న ఎనిమిది గంటల పని దినం 12 గంటల పని దినంగా మారబోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్లకు అనుకూలమైన విధానాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్నాయి, ఈ విధానాలవలన కార్మిక వర్గం, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, కార్మిక చట్టాలను రద్దుచేస్తే కార్మిక సంక్షేమం, ఉద్యోగ భద్రత అందని ద్రాక్షగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపద్యంలో ఫిబ్రవరి 12 న దేశవ్యాప్త కార్మిక సమ్మెకు జాతీయ కార్మిక సంఘాల ఐక్య వేదిక పిలుపునిచ్చిందని ఈ సమ్మెను కార్మిక వర్గం అంతా ఐక్యంగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో బి.పద్మ, ఆర్, లక్ష్మి టి,జెరూషా, సారికి శోభ,జ్యోతి, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే గ్రామీణాభివృద్ధి

### పెదపెంకి గ్రామంలో 80 లక్షలతో 18 పక్కా కాలువలకు శంకుస్థాపన





**బలిజిపేట ఫిబ్రవరి 3 (మేజర్ న్యూస్) :** కూటమి ప్రభుత్వం అధికారం లోకి గ్రామాభివృద్ధికి బాటలు వేస్తూ వస్తుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. బలిజిపేట మండలంలోని పెదపెంకి గ్రామంలో ఉపాధి హామీ పథకం నిధులు 80 లక్షలతో 11 వీధుల్లో 18 పక్కా కాలువల ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలతో మాట్లాడుతూ పెదపెంకి గ్రామంలో మురుగు కాలువల దుస్థితి వల్ల దోమలు గృహాల్లోకి చేరి ప్రజల ఆరోగ్యాన్ని పాడు చేస్తున్న అన్నారు. దీని వల్ల ఎక్కువమంది గ్రామ ప్రజలు బోద వ్యాధితో మంచం పట్టారన్నారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పెదపెంకి గ్రామంలో సత్వరమే మురుగు కాలువలను ఎత్తు చేసేందుకు నిధులు మంజూరుకు సిఫార్సు చేశారని ఎమ్మెల్యే అన్నారు. ఒకేసారి ఈ 18 కాలువల నిర్మాణ పనులు ప్రారంభించి సత్వరమే పనులు పూర్తిచేయించాలని ఆయన అధికారులకు ఆదేశించారు. ఈ కాలినడకన వెళ్లిన ఎమ్మెల్యేకు ఎక్కడికి అక్కడ మహిళలు కుంకుమ తిలకాలు దిద్ది హారతులిచ్చారు. మండల తెదేపా పార్టీ అధ్యక్షులు పెంకి వేణుగోపాల నాయుడు, రాష్ట్ర కొప్పల వెలమ నాయకులు గొట్టాపు వెంకటనాయుడు, నాయకులు, రామ్మోహన్ నాయుడు, పాపినాయుడు, అప్పారావు, ఆర్డబ్ల్యూఎస్ డిఈ హనుమంతరావు, జేఈ పవన్ కుమార్, ఎంపీడీవో వాణిశ్రీ, వివిధ గ్రామాల, పట్టణ టిడిపి నాయకులు, జనసేన, భాజపా కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముందుగా గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేశారు.

# భూ వివాదాలు లేకుండా చేయడమే ప్రభుత్వ ఉద్దేశం

**– పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఎన్ఈఆర్**



**రణస్థలం, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్:** రణస్థలం మండలం పాతర్లపల్లిలో గత ప్రభుత్వ హయాంలో పబ్లిసిటీ పిచ్చితో పట్టాదారు పాసు పుస్తకాలపై జగన్ ఫొటో వేశారని ఎచ్చెర్ల శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు ఆరోపించారు. స్థానిక యువ నాయకుడు గొర్లె సాయిదీప్ నాయుడు ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ కిరణ్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమం లో రాష్ట్ర ప్రభుత్వం రాజముద్రతో ఉన్న కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వరరావు మాట్లాడుతూ రీ సర్వే పూర్తైన గ్రామాల్లో కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజముద్రతో కూడిన నూతన పాసు పుస్తకాలు పంపిణీ చేస్తోందని అన్నారు. తప్పులను సరిదిద్ది భూవివాదాలు లేకుండా చేయడమే తమ ప్రభుత్వ కర్తవ్యం అని వివరించారు. ఈ కార్యక్రమం లో, ఎంపీడీఓ ఈశ్వరరావు మండల నాయకులు లంక శ్యామలరావు, పిసిని జగన్నాధంనాయుడు, పిన్నింటి బానోజీ నాయుడు, మండపాక కనకారావు,రౌతు శ్రీనివాసరావు, దుమ్ము అశోక్, తూర్పుబడి చిన్నప్పయ్య,గొర్లె శ్రీహరి, అనంత్ మహంతి, దన్నాన రవీంద్ర, దన్నాన వంశీ, కెల్ల హేమంత్, మైలపల్లి పోలీస్, కొత్తకోట్ల సత్యం అప్పుడు,గురాన రామారావు, గొర్లె సూర్య, భాస్కరరావు, కొయ్యి రామారావు, సుగ్గు సత్తిబాబు, గొర్లె నాగు, ప్రజా రాజ్యం రాము తదితరులు పాల్గొన్నారు.

## దేశ వ్యాప్త సమ్మెకు ఆశా వర్కర్లు సమ్మె నోటీస్



**కొత్తూరు, ఫిబ్రవరి 03, మేజర్‌న్యూస్:** దేశ వ్యాప్త సమ్మె లో భాగంగా ఫిబ్రవరి 22 న పాల్గొనేందుకు ఆశా వర్కర్లు మంగళవారం కురిగాం పిహెచ్ మెడికల్ ఆఫీసర్ కు ముందస్తు సమ్మె నోటీస్ అందజేశారు. దేశ వ్యాప్తంగా కార్మికులు హక్కుల కోసం ఈ 12 న జరిగే సమ్మెలో ఆశా వర్కర్లు భాగస్వామ్యం అవుతామని ఎ పి ఆశా వర్కర్లు యూనియన్ నాయకులు కే జోత్స్న, యస్ గౌరమ్మ , పి జయలక్ష్మి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆశా వర్కర్లు సమస్యలు పరిష్కరించాలని ఆశా వర్కర్లు వేతనాలు పెంపు , గ్రూపు ఇన్సూరెన్స్ తదితర డిమాండ్లు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నేతలు జగదాంబ , లక్ష్మి , సుశీలమ్మ రమణమ్మ , పద్మ , నిర్మల శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు గ్రహీత స్టాఫ్ నర్స్ ధనలక్ష్మికి సన్మానం



**సంతబొమ్మాళి, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్:** మండలంలో నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్ నర్స్ గా విధులు నిర్వహిస్తున్న పరపటి ధనలక్ష్మికు శ్రీకాకుళం పట్టణంలో ఆర్ట్స్ కాలేజ్ మైదానంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా జనవరి 26న జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆధ్వర్యంలో డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ కె అనిత చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు. దీంతో మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పీహెచ్సీ వైద్యాధికారిణి డాక్టర్ పరిమళ ఆధ్వర్యంలో సిబ్బంది ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. జిల్లాలో ఉత్తమ స్టాఫ్ నర్స్ గా జిల్లా వైద్యాధికారి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకోవడం గర్వకారణంగా ఉందని స్టాఫ్ నర్స్ ధనలక్ష్మి అన్నారు. ఈ ప్రతిభ ప్రశంస పత్రం అందుకోవడం వెనుక వైద్యాధికారిణి డాక్టర్ పరిమళ, సిబ్బంది కృషి, ఆసుపత్రికి వచ్చిన రోగులు ఆధార్ కార్డు తెచ్చి సహకరించడం ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ ఎంవి గోవిందరావు , పీహెచ్ఎన్ రాజేశ్వరి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ ష్టవ్‌లు సిలెండర్లు పంపిణీ



**కొత్తూరు, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం నివగాం మహిళా లబ్ది దారులకు 95 శాతం సబ్సిడీ తో గ్యాస్ స్టవ్ లు సిలెండర్లు మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు యంపిటిసి ప్రతినిధి బిల్లింగి సంజీవరావు పంపిణీ చేశారు. కార్యక్రమం లో నెలపై మందికి లబ్ధిదారులకు అందజేశారు. ప్రభుత్వం అందజేస్తున్న వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కొత్తూరు మండల యూత్ ఆర్గనైజింగ్ కార్యదర్శి బూరాడ కమలహాసన్ సొంట్యాన దాలినాయుడు ,బిల్లింగి గణపతిరావు, టంకాల శ్రీనివాసరావు ,సుంకు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బూరె నరేంద్ర చక్రవర్తి



**టెక్కలి, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా యువ మోర్చా రాష్ట్ర రథసారథి సునీల్ రెడ్డి నూతన రాష్ట్ర కమిటీని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిన్ మాధవ్, రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ పర్యవేక్షణలో రాష్ట్ర పదాధికారుల ను నియమించడం జరిగింది. ఈ కమిటీలో శ్రీకాకుళం జిల్లా, టెక్కలి ప్రాంతానికి చెందిన యువనేత బూరె నరేంద్ర చక్రవర్తి కి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమిస్తూ రాష్ట్ర అధిష్టానం కీలక నిర్ణయం తీసుకుంది. ఈయన గతంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) విద్యార్థి నాయకుడుగా జిల్లా వ్యాప్తంగా అనేక ఉద్యమాలు చేసి విద్యార్థి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఉద్యమాల ఫలితంగా శ్రీకాకుళం జిల్లాలో ఉన్నా ఎన్నో విద్యార్థుల సమస్యల పరిష్కారానికి నాంది పలికిన గుర్తింపు పొందిన నేతగా, అనంతరం బిజెపి యువ నాయకుడిగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అనేక ఉద్యమాలు చేసి ప్రజాదరణ పొందిన నాయకుడుగా యువత హృదయాలలో నిలిచారు. ఆయన మాట్లాడుతూ ఒక సాధారణ కార్యకర్త స్థాయిలో ఉన్న నన్ను గుర్తించి బీజేపీ యువ మోర్చా శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులుగా రెండు పర్యాయములు పనిచేసిన అనంతరం బీజేవైఎం లో అత్యంత కీలకమైన ప్రాధాన్యత గల పదవి కలిగిన రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించినందుకు బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డి కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ, సహకరించిన బిజెపి రాష్ట్ర రథసారథి పివిఎన్ మాధవ్, రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి నూకల మధుకర్, రాష్ట్ర కార్యదర్శి కేతినేని సురేంద్ర మోహన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పట్టా ప్రసాద్ ధన్యవాదములు. అదేవిధంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు పైడి వేణి గోపాల్, రాష్ట్ర అధికార ప్రతినిధి పూడి తిరుపతిరావు శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజస్వి రావు, మరియు జిల్లా, రాష్ట్ర పెద్దలందరికీ, నాకు అండగా నిలిచిన ప్రతి ఒక్క నాయకులకి నమస్కారములు తెలియజేస్తున్నాను. ఈ పదవిని బాధ్యతగా స్వీకరించి దేశ అభివృద్ధినే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంతో రాష్ట్ర నాయకుల సారధ్యంలో పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమించి, రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలు చేసి, పార్టీ సిద్ధాంతాన్ని ప్రజలలోకి తీసుకువెళుతూ రాష్ట్ర స్థాయిలో పార్టీ బలోపేతం చేసే విధంగా యువతని మమేకం చేసి ముందుకు అడుగులు వేస్తానని అదేవిధంగా సొంత జిల్లా శ్రీకాకుళంలో భారతీయ జనతా యువ మోర్చా జిల్లా అధ్యక్షులుగా రెండు పరియములు పనిచేసి సమయంలో ఏ విధంగా జిల్లాలో యువతని మమేకం చేసి పార్టీ బలోపేతానికి కృషి చేశానో ఆదేకోణంలో రాష్ట్ర స్థాయిలో ఉన్నప్పటికీ జిల్లా పైన మక్కువతో జిల్లాలో ఉన్న యువతని పెద్ద ఎత్తున పార్టీలో మమేకం చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలియజేశారు.

## వ్యాపారస్తులు ఇష్టానుసారంగా రోడ్లపై చెత్త వేస్తే ఫైన్ వేస్తాం

**– మండల పంచాయతీ అధికారి హెచ్చరిక**



**రణస్థలం, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం జె. ఆర్. పురం పంచాయితీలో డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్ మరియు పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ మంగళవారం ఉదయం చెత్త వేస్తున్న షాపుల దగ్గర ఆగి చెత్త రోడ్లపై వేసేవారుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యాపారస్తులకి బాధ్యత ఉండాలి రోడ్లపై ఇంజక్షన్లు చెత్త వేయడం వల్ల ప్రజలకి ఇబ్బంది కలుగుతుందని ఫ్లైఓవర్ నిర్మాణం వల్ల చెత్త ఎత్తడం పారిశుధ్య కార్మికులకి ఒక సవాలుగా మారుతుందని అటువంటి పరిస్థితుల్లో కూడా ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్మికులతో రోడ్లపై చెత్త లేకుండా చూస్తున్నామని వ్యాపారస్తులు మాత్రం బాధ్యత రహితంగా రోడ్లపై చెత్త వేస్తున్నారని చెత్త వేసిన వ్యాపారస్తులపై ఇకనుంచి ఫైన్ వెయ్యడం కూడా జరుగుతుందని వ్యాపారం చేసేవారు మీ చెత్త మీ వద్ద ఒక డస్ట్ బిన్ లో పెట్టాలని ప్రజలకి ఇబ్బందికరంగా వ్యాపారస్తులు ప్రవర్తన ఉందని మున్సిపాలిటీ నగర పంచాయతీల్లో. వ్యాపారస్తుడు ఒక టీ గ్లాసు పడితే వాళ్లకి కఠినమైన చర్యలు మున్సిపాలిటీ వారు తీసుకుంటున్నారని జె. ఆర్. పురం పంచాయతీలో మాత్రం వ్యాపారస్తులు తమ వ్యాపార కార్యకలాపాలు జరుపుకొని పంచాయితీ వారికి సహకరించడం లేదని అధికారులు మాట్లాడారు. వ్యాపారస్తులతో మాట్లాడుతూ (ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం 1994 లో ని 22హా. 72. 106. 110. 111. 119. 120. 122. 123. 124 వ విభాగం మరియు ప్రభుత్వ జి. ఓ. యా. యస్. నెశీ 16( పంచాయితీలు –11 తేదీ.10.01.1996 మరియు జి. ఓ. యా. యస్. నెశీ.430 పంచాయితీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి ( పంచాయితీలు (అజ) తే.22.10.1998ది ఆదేశములు మరియు నిబంధనలను అనుసరించి ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం 1994లోని 123 వ విభాగం మరియు పై వివరించిన సెక్షన్లు మరియు ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు. మీ వ్యాపార నిర్వహణకు జె. ఆర్. పురం గ్రామ పంచాయితీ. నుండి అవసరమైన లైసెన్సు పొందకుండా మీరు. జె. ఆర్ పురం పంచాయితీ పరిధిలో వ్యాపార దుకాణాన్ని ప్రారంభించి గత కొన్ని సంవత్సరాల నుండి వ్యాపారం నిర్వహించుచున్నారు సదరు వ్యాపారమునకు ప్రారంభించుటకు మరియు ప్రతి సంవత్సరము జె. ఆర్ పురం గ్రామపంచాయతీ నుండి ట్రేడ్ లైసెన్స్ పొంది మాత్రమే వ్యాపారము చేయవలసిందిగా సంబంధిత లైసెన్స్ ఫీజులు జె. ఆర్. పురం గ్రామపంచాయతీ కార్యాలయం కు వచ్చి లైసెన్స్ ఫీజు చల్లంచవలసిన తెలియజేస్తున్నాము లైసెన్స్ ఫీజులు తగు సమయంలో చెల్లించని యెడల జరిమానా తో కలిపి చెల్లించ వలస ఉంటుంది. కావున సకాలంలో లైసెన్స్ ఫీజులు చెల్లించి గ్రామ పంచాయితీ అభివృద్ధికి సహకరించవలసిందిగా కోరుచున్నాము ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు శానిటేషన్ మేస్త్రి పని కుమార్ పాల్గొన్నారు.

## ఘణంగా నడింపల్లి లో పైడితల్లి అమ్మవారి పండగ



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలంలోని నడింపల్లి గ్రామం ప్రజల ఆరాధ్య దైవం పైడితల్లి అమ్మవారి పండగ ఘనంగా జరుగిది. ఆనవాయతీ ప్రకారం మాఘ పౌర్ణమి తరువాత వచ్చే మంగళవారం పైడితల్లి అమ్మవారి పండగ జరుపుకోవటం జరుగుతూ వస్తుంది. అదేవిధంగా ఈ సంవత్సరం కూడా మంగళవారం తెల్లవారుజాము నుండి ధూప దీప నైవేద్యాలతో పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అమ్మ వారి ఆలయాన్ని పుష్పాలతో అలంకరించి కనులు మీరుమిట్లు గొలుపే విద్యుత్ కాంతులను ఏర్పాటు చేశారు.చుట్టుపక్కల గ్రామాలను భక్తిశ్రద్ధలతో భక్తులు తమ మొక్కలు తీర్చుకున్నారు. సాయంత్రం 5 గంటలు భజనలు, కోలాటం, కర్ర సాము,ఘటాల ఊరేగింపు తో భారీ మందు గుండు తో అమ్మవారి అనుపు జరిగింది. అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులు కు ప్రసాదం వితరణ ఏర్పాటు చేశారు. అమ్మవారిని దర్శించుకునీ తీర్థ ప్రసాదం స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఉత్సవ కమిటీ సభ్యులు కోరుకున్నారు.

## నునపర్తిలో వైభావంగా నల్లమారమ్మ పండగ



**అచ్యుతాపురం, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్:** మండలంలోని నునపర్తిలో నల్లమారమ్మ పండగ మంగళవారం వైభవంగా జరిగింది. ఉద యం నుంచి అమ్మవారికి పూజలు నిర్వహించారు. పసుపు, కుంకుమ, చీర, జాకెట్లు సమ ర్పించారు. నునపర్తి మాజీ సర్పంచ్ రెడ్డి సన్యాసినాయుడు, టీడీపీ నాయకులు రెడ్డి వరాహ విశ్వేశ్వర నగేష్ కుటుంబ సభ్యులు అమ్మవారిని దర్శించుకున్నారు. సాయంత్రం పలు సంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో నూకాలమ్మ పండగ





**అచ్యుతాపురం, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్:** సెజ్ పునరావాస కాలనీ దిబ్బపాలెంలో వేలసియున్న నూకాలమ్మ తల్లి అమ్మవారి పండగ( సిద్ది వినాయక సీతా । రామలక్ష్మణ, అభయ ఆంజనేయ శిరిడి సాయిబాబా తీర్థ మహోత్సవం) భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా బైల ।పూడి శ్రీరామదాసు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉదయం నుండి వివిధ ప్రాంతాల నుండి భక్తులు వచ్చి ప్రత్యేక పూజలు చేసారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని కాపు రాక్స్ (కేఆర్) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పులిహోర, మజ్జిక తీర్థప్రసాదాలు తీసుకున్నారు. పలు సాంస్కృతిక కార్యక్ర మాలు, బారీబాణాసంచా, విధ్యుత్ దీపాలంకరణతో అమ్మ వారిని సుందరంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో తుమ్మలరాజు, సుధాకర్, మడగల శివ, శేఖర్, లాలం ।తాతారావు, రుత్తల కనకారావు పాల్గొన్నారు.

# కాపులను వంచించిన వైసీపీ పార్టీ....

**- కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మామిడి శివ అప్పారావు**




**అచ్చుతాపురం, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మామిడి శివ అప్పారావు గారు పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శివ అప్పారావు గారు మాట్లాడుతూ కాపు కులంని అడ్డుపెట్టుకొని వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో అలజడలు సృష్టించాలని చూస్తున్నాడని, దీనిని ప్రతి ఒక్కరు ఖండించాల్సిన అవసరం ఉందని, ఒక మాజీ మంత్రి హోదాలో ఉండి రాష్ట్ర ముఖ్యమంత్రిని దుర్భసలాడడం మంచిది కాదని, ఏ నాయకుడు తప్పుచేసిన తప్పు అని ఖండించాల్సిన అవసరం నేటితరం నాయకులలో ఉందని, అంతేగాని తప్పు చేసి దాన్ని రాజకీయంగా కులముకు, మతంకో ముడి పెట్టాలని చూస్తే ఎలాంటి వారినైనా ఉపేక్షించకూడదని, 2019లో కాపుల సహకారంతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి కాపు జాతిని మొత్తం ముంచేసాడని, ఇద్దరు ముగ్గురు నాయకులను చేతిలో పెట్టుకొని వారిని కీలుబొమ్మల ఉపయోగించుకుంటూ రాజకీయ పబ్బం గడుపుతున్నాడని, చంద్రబాబు నాయుడు గారి హయాంలో కాపులకు ఇచ్చిన ఐదు శాతం రిజర్వేషన్లను తుంగలోకి తొక్కి, కాపు జాతిని అణిచివేశాడని, ఇప్పుడు రాష్ట్రంలో అశాంతిని, అల్లర్లను ప్రేరేపించడానికి ఈ కులం అంశాన్ని తెరమీదకు తీసుకొస్తున్నారని, దీనిని ప్రతి ఒక్కరూ గమనించాలని, చంద్రబాబు నాయుడు గారి సారధ్యంలో కూటమి ప్రభుత్వం కాపులకు సమచితమైన ప్రాధాన్యం ఇస్తుందని, కులాలకు మరియు మతాలకు అతీతంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి పరిపాలన కొనసాగిస్తున్నారని, కాపులు మద్దతు ఎల్లప్పుడూ కూటమి ప్రభుత్వానికే ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కూనిశెట్టి రమణ, తెలుగు యువత నాయకులు కట్టుమూరి చిత్తేశ్వరరావు పాల్గొన్నారు.

# కార్మికులకి ఉద్యోగులకి నష్టదాయకమైన లేబర్ కోడ్లు రద్దు

**– కార్మికులకి ఉద్యోగులకి నష్టదాయకమైన లేబర్ కోడ్లు రద్దు చేయాలంటూ దేశవ్యాప్త కార్మిక సంఘాలు పిలుపులో భాగంగా ఫిబ్రవరి 12వ తేదీన హెల్త్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు ఆశాలు సమ్మెలో పాల్గొనాలి, సిఐటియు**



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్:** కార్మికులకు ఉద్యోగులకు నష్టదాయకమైన కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్లు రద్దు చేయాలని ఈరోజు అచ్చుతాపురం, హరిపాలెం పిహెచ్చిలో ఆశలతో సమావేషాలు నిర్వహించి వైద్యాధికారులకు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు అచ్చుతాపురం మండల కన్వీనర్ కూండ్రపు సోమునాయుడు మాట్లాడుతూ ఆశలను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం 26,000 ఇవ్వాలి చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలి అన్ని రకాల సెలవులు ఇవ్వాలి సంక్షేమ పథకాలు అమలు చేయాలి ఆరోగ్య రంగాన్ని జిడిపిలో 6 శాతం నిధులు కేటాయించాలి 10 లక్షలు ఇన్సూరెన్స్ కల్పించాలి ఏఎన్ఎం, జిఎన్ఎం శిక్షణ పొందిన ఆశలకు పర్మినెంట్ పోస్టులు భర్తీకి ప్రాధాన్యత కల్పించాలని ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో ఆశలు అందరు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మంగమ్మ, దుర్గ, సరోజినీ,సూర్యలక్ష్మి, భారతి,దేవుడమ్మ ఆశాలు పాల్గొన్నారు.

## పీహెచ్సీ వైద్యురాలికి ఆశా వర్కర్ల సమ్మె నోటీసు



**మునగపాక, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్:** ఈ నెల 12వ తేదీన దేశవ్యాప్త సమ్మెలో ఆశా వర్కర్స్ పాల్గొంటారని స్థానిక పిహెచ్సి వైద్యురాలు డాక్టర్ ఎన్ విమలగిరికి మండల ఆశా వర్కర్లు మంగళవారం సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్లు పీహెచ్సీ ఆవరణలో ప్లకార్డ్స్ పట్టుకుని నిరసన తెలియిజేశారు. ఆశ ,కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ ను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం రూ .26 వేలు ఇవ్వాలని, కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ ని ఆసాలుగా మార్పు చేయాలని, లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, చట్టపరమైన సౌకర్యాలు కల్పించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, అమ్మకాన్ని ఆపాలని, ప్రజా సంపాదన కాపాడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి ఈ పార్వతి, పిఎస్ కుమారి, ఎం మహాలక్ష్మి, కె ఆదిలక్ష్మి, ఉమాదేవి, వరలక్ష్మీ, జయ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## అనాధ బాలుడు యశ్విన్‌కు దాతల ఆర్థిక సాయం



**దేవరాపల్లి, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్:** మండలంలోని నాగయ్యపేట పంచాయితీ సీతంపేట గ్రామానికి చెందిన జంజరు అర్జున్ ఇటీవల రోడ్డు రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, భార్య రెండేళ్ల కిందట యశ్విన్ కు జన్మనిచ్చిన తొమ్మిది రోజులకే తల్లి గౌరీ మృతి చెందింది. తల్లి, తండ్రి మరణంతో యశ్విన్ తండ్రి మామ పుల్లి జామయ్య సంరక్షణలో యశ్విన్ ఉన్నాడు. తల్లి తండ్రిని కోల్పోయిన ఆ బాలుడికి ఏదైనా ఆర్థిక సాయం అందించాలి అన్న సంకల్పంతో ఇటీవల నాగయ్యపేట గ్రామం నుంచి కొంతమంది యువత సమకూర్చిన రూ.23500 రూపాయలను జామయ్యకు అందజేయగా, మంగళవారం సీతంపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పోతల చిన్నమ్మలు కుమారుడు పోతల రాము, తెదేపా నాయకుడు కర్రి శ్రీను రూ.10,000 రూపాయలను అందజేశారు. ఈ ఆర్థిక సహాయం అందజేసిన వారిలో కర్రి నాయుడు, గాడి సూర్యనారాయణ, చిటిమిరెడ్డి నర్సింగరావు, కొట్యాడ ఈశ్వరరావు, బీల నాయుడుబాబు, గొర్లి నాయుడుబాబు, గొర్లి సత్తిబాబు, కొట్యాడ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# సిక్కోలు నీటి పారుదల ప్రాజెక్టులకు మహర్దశ

**: అరవల రవీంద్ర**



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 04, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రైతు పక్షపాతి అని వంశధార ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ అరవల రవీంద్ర తెలిపారు. గురువారం నాడు అమరావతిలో జరగనున్న నీటి సంరక్షణ, భద్రత, భవిష్యత్తు అంశాలలో సాగునీటి సంఘాల పాత్ర అనే కార్యక్రమంలో పాల్గొనేందుకు శ్రీకాకుళం జిల్లా నుండి అరవల రవీంద్ర ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యవర్గ సభ్యులు, అధికారులు పయనమయ్యారు. ఈ నేపధ్యంలో మీడియాతో వంశధార ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ అరవల రవీంద్ర మీడియాతో మాట్లాడుతూ. రాష్ట్రంలో మాదిరిగానే.. శ్రీకాకుళం జిల్లాలో సైతం గత ప్రభుత్వ పాలనలో నీటిపారుదల వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయిందని. రైతు పక్షపాతి చంద్రబాబు ముఖ్యమంత్రిగా భాధ్యతలు తీసుకున్న తరువాత ప్రస్తుతం పరిస్థితులు కుదుటపడ్డాయని అన్నారు. కేంద్ర, రాష్ట్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, అచ్చెన్నాయుడుల సహకారంతో.. నిరంతరం.. జిల్లాలో ప్రాజెక్టుల పరిస్థితులను జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకువెళ్తున్నామని అన్నారు. తద్వారా ఇప్పటికే పలు ప్రాజెక్టులకు సంబంధించి భారీగా నిధుల కేటాయింపు, నిర్వహణ సంబంధ సహకారాలు అందుతున్నాయని అన్నారు. శ్రీకాకుళం జిల్లాలో తన పరిధిలోని వంశధార ప్రాజెక్ట్ కమిటీతో పాటు, వివిధ సాగునీటి సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున గురువారం జరిగే కార్యక్రమానికి హాజరుకానున్నామని అన్నారు. జిల్లాలో ప్రాజెక్టుల గత, ప్రస్తుత పరిస్థితులను వివరిస్తూ.. భవిష్యత్ లో రాష్ట్ర ప్రభుత్వం నుండి అందాల్సిన తోడ్పాటును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సమీక్షలో వివరిస్తామని తెలిపారు. గురువారం జరగబోయే ఈ సమావేశానికి శ్రీకాకుళం జిల్లా నుండి వంద మందికి పైగా సాగునీటి సంఘాల ప్రతినిధులు, అధికారులు హాజరు కానున్నట్లు స్పష్టం చేశారు.

## దేశవ్యాప్తంగా జరిగే సమ్మెను జయప్రదం చేయాలి...

**: సిఐటియు..**



**డుంబ్రిగుడ, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్:** ఈనెల 12వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కోశాధికారి ఎస్ బి పోతురాజు కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ వల్ల యజమానులకు కార్మికులు బానిసలుగా మార్చే కుట్ర అని, అనేక పోరాటాలు చేసి సాధించుకొన్న ఎనిమిది గంటల పని దినాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 12 గంటల వరకు పెంచడం ఎంతవరకు సమంజసం అని చెప్పారు. కార్మికుల కనీస వేతనాలు అమలు చేయవలసినటువంటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వేతనాలు పెంచకుండా కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్నారని చెప్పారు. పెట్టుబడి వర్గానికి కొమ్ముకాస్తున్నారని, కార్మికుడికి కష్టం వచ్చినప్పుడు అడిగే హక్కు లేకుండా ఈ లేబర్ కోడ్స్ వల్ల ఏర్పడుతుందన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలతో పాటు ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొట్టి కార్మిక ఐక్యతను విచ్చినం చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే కార్మికులకు నష్టం చేకూర్చే నాలుగు లేబర్ కోడ్స్ ను తక్షణమే రద్దు చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం 12వ తేదీన జరిగే సమ్మె జయప్రదం చేయాలని కిలో కూడా ప్రాథమిక కేంద్రంలో సూర్యనారాయణ, సత్యనారాయణ ఆధ్వర్యంలో వైద్య అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు.

## పేదల ఆరోగ్యానికి ప్రాధాన్యత

**మెలియాపుట్టి, జనవరి 3, మేజర్‌న్యూస్:** పాతపట్నంలో ఇద్దరికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మంగళవారం అందజేశారు. మెలియాపుట్టి మండలం మర్రిపాడు గ్రామానికి చెందిన ఉండ గోపాలరావుకి రూ 78,967, ఎల్.ఎన్.పేట మండలం గొట్టిపల్లి గ్రామానికి చెందిన రావడ పుష్పలతకి రూ.56,309, విలువ చేసే చెక్కులు సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయంగా అందించారు.అనంతరం ఎమ్మెల్యే ఎంజిఆర్ మాట్లాడుతూ వైద్యపరంగా ఆపదలో ఉన్న వారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకునే ఆర్థికస్తోమత లేక ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా నిలుస్తున్న ప్రభుత్వం ఈ ఎన్డీఏ ప్రభుత్వం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు నంబాల వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ బాధితుడుకు 20,000 ఆర్థిక సాయం



**సంతబొమ్మాళి, ఫిబ్రవరి 3,మేజర్ న్యూస్:** మండలంలో నౌపడ గ్రామానికు చెందిన తామాడ ప్రసాద్ బాబు అనే వ్యక్తి రెండు కిడ్నీలు చెడిపోయి వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. ఈ విషయం తెలుసుకున్న సున్నా పల్లి గ్రామస్తులు అందరూ డబ్బులు వేసుకుని బాధిత కుటుంబానికి రూ. 20,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సుగ్గు చిన్నమ్మ,జానపన దేవి, నక్క నీరజ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ విద్యార్థినికి ప్రిన్సిపాల్ అభినందన



**అరకులోయ, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్:** అంతర్రాష్ట్ర యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాంలో పాల్గొన్న విద్యార్థినిని స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పట్నాసి.చలపతిరావు, కళాశాల సిబ్బంది అభినందించారు.మేరా యువ భారత్ మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో స్థానిక డిగ్రీ కళాశాలలో చదువుతున్న కూడా. నాగశ్రీ పాల్గొని ప్రతిభ కనబరిచింది.తమిళనాడులో జరిగిన ఇంటర్ స్టేట్ యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాంలో పాల్గొన్న గిరిజన విద్యార్థిని అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి ఎంపికయ్యింది.ఈ విద్యార్థిని ఇంటర్ స్టేట్ యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాం ద్వారా కళలు నైపుణ్యాలు పరస్పర మార్పిడి తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండవచ్చని ప్రిన్సిపాల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ కె.బాలరాజు, క్లాస్ కౌన్సిలర్స్ పి.వి.వి. ప్రసాద్, పి.శోభన్ డాక్టర్.బలరాం, డి.కె. వి.ఎస్.ప్రణీత, పిడి ఎల్.జ్యోతి, కోడా.ప్రసాద్, బి.సరస్వతి, ఎన్.శ్రావణి, బి.విద్యారాణి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## 23 మంది బాలికలకు కంటి అద్దాలు పంపిణీ..



**డుంబ్రిగుడ, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్:** 23 మంది బాలికలకు కంటి అద్దాలు పోతంగి పంచాయితీ సర్పంచ్ వెంకట్రావు చేతులు మీదుగామంగళవారంపంపిణీ చేసినట్లు డుంబ్రిగుడ వైద్య అధికారిని అంబిక అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నివారణ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు గత ఏడాది జులై నుండి డిసెంబర్ వరకు ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించబడింది అన్నారు. దృష్టిలోపం కలిగిన విద్యార్థులకు రాష్ట్రంలో94,689 కంటి అద్దాలు ప్రభుత్వం ఉచితంగా మంజూరు చేసిందన్నారు. ప్రధానంగా మండల కేంద్రంలో ఉన్న బాలికల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల 23 మంది విద్యార్థినిలకు ఉచితంగా కంటి అద్దాలు ఉచితంగా పంపిణీ చేశామన్నారు. విద్యార్థులు తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలప్రధానోపాధ్యాయులు సునీత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులను బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్‌ను తిప్పికొడదాం

**– సిఐటియు నేత ఉమామహేశ్వరరావు పిలుపు**



**అరకులోయ, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్:** కార్మికులను బానిసలుగా మార్చి కార్పోరేట్ కంపెనీలకు లాభాలు చేకూర్చే లేబర్ కోడ్లను తిప్పికొడదామని అల్లూరి సీతారామరాజు జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వర రావు పిలుపునిచ్చారు. స్థానిక పర్యాటకాభివృద్ధి సంస్థ మయూరి రిసార్ట్స్ వద్ద టూరిజం కార్పొరేషన్ గిరిజన కార్మికుల సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో అల్లూరి జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ రద్దు కోసం రాజీలేని పోరాటం చేస్తామన్నారు.కార్మికులకు నష్టం కలిగించే లేబర్ కోడ్స్ రద్దుకై ఫిబ్రవరి 12వ తేదీన తలపెట్టిన సమ్మెలో కార్మికులందరూ విధిగా పాల్గొని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. టూరిజం కార్పొరేషన్ లో కోట్లాది రూపాయల ఆదాయం వస్తున్నప్పటికీ కార్మికులకు వేతనాలు పెంచడం లేదని ఆయన చెప్పారు.రేయింబవళ్లు కష్టపడి పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు ఎందుకు పెంచడం లేదో స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రోజురోజుకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాల్సిన పర్యాటకశాఖ అధికారులు ఆ దిశగా ఎందుకు ఆలోచనలు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు.భవిష్యత్తులో లేబర్ కోడ్స్ అమలు జరిగితే కార్మికులు బానిస బతుకులు బతకాల్సి వస్తుందన్నారు. కేవలం ప్రైవేట్ కార్పొరేట్ల లాభాల కోసమే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఎన్డీఏ కూటమి ఈ లేబర్ చట్టాల్లో మార్పులు తీసుకొచ్చిందని,కోడ్స్ లో కార్మికులకు నష్టం, యజమానులకు లాభాలు వచ్చే విధంగా ఉన్నాయని ఆయన వివరించారు. కోడ్ అమలయితే సమస్యల సాధన కోసం సమ్మె చేసే హక్కును కూడా యూనియన్ కోల్పోతుందన్నారు. భవిష్యత్తులో పర్మినెంట్ అనే పదాన్ని పాలకులు తీసేస్తారని అంత కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పేరుతో శ్రమని దోచేస్తారని ఆయన విమర్శించారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో కార్మికులకు ఎటువంటి ఉపయోగం లేదని కేవలం కార్పొరేట్లకి మేలు చేసే విధంగా బడ్జెట్లో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ టూరిజం కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు బాబురావు, వనాది, అంజలిరావు, ధర్మ, జాన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రైట్స్ జూనియర్ కళాశాలలో ప్రాక్టికల్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన

### – జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఎం. వినోద్ కుమార్



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండల కేంద్రంలో ఉన్న క్రైట్స్ జూనియర్ కళాశాల ప్రాక్టికల్ పరీక్ష కేంద్రాన్ని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఎం. వినోద్ బాబు ఆకస్మికంగా తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రాక్టికల్ పరీక్షలు పగడ్బందీగా జరుగుతున్నాయని, ఉదయం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం,మధ్యాహ్నం ఇంటర్మీడియట్ రెండో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎగ్జామ్ చీఫ్ సూపరింటెండెంట్ సత్యనారాయణ, కళాశాల కరస్పాండెంట్ రెడ్డి చిరంజీవి ఆయన వెంట ఉన్నారు.

## ఉత్తమ పంచాయతీ కార్యదర్శి గా

### : నువ్వుల సత్యరావుకి అవార్డు



**మునగపాక, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్:** మండలం లో తిమ్మరాజుపేట గ్రామ నివాసి తాళ్లపాలెం గ్రామపంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తున్న నువ్వుల సత్య రావు కి పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యదర్శి శ్రీ మైలవరపు కృష్ణ తేజ గారి చేతుల మీదగా తాళ్లపాలెం గ్రామపంచాయతీలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను 2025 సంవత్సరం లో ఉత్తమ కార్యదర్శిగా ఎంపిక చేసి ఈరోజు అనకాపల్లి లో జరిగిన సమావేశంలో సర్టిఫికెట్ అవార్డు ప్రధాన చేయడం జరిగింది. ఇందుకుగాను తోటి కార్యదర్శులు, తాళ్లపాలెం గ్రామ ప్రజలు, కసింకోట మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గొంతెన శ్రీనివాసరావు, పాల సంఘం అధ్యక్షులు గొంతెన ప్రకాష్ ప్రజా ప్రతినిధులు. మరియు గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమర శెట్టి శ్రీనివాసరావు, సూరిశెట్టి రాము మాజీ సర్పంచ్, నాగులపల్లి సహకార సంఘం కార్యదర్శి మల్ల స్వామి తిమ్మరాజుపేట గ్రామ ప్రజలు అభినందన తెలియజేసిరి.యన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రాక్టికల్ పరీక్షలు పగడ్బందీగా జరుగుతున్నాయని, ఉదయం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం,మధ్యాహ్నం ఇంటర్మీడియట్ రెండో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎగ్జామ్ చీఫ్ సూపరింటెండెంట్ సత్యనారాయణ, కళాశాల కరస్పాండెంట్ రెడ్డి చిరంజీవి ఆయన వెంట ఉన్నారు.

## తిమ్మరాజుపేటలో ఆధార్ క్యాంప్



**మునగపాక, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్:** మండలంలో తిమ్మరాజుపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఆధార్ అప్డేట్ క్యాంపును సర్పంచు భీమిశెట్టి మంగ లక్ష్మీ కృష్ణారావు, ఉప సర్పంచ్ కాండ్రేగుల జగన్ పర్యవేక్షించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక సంవత్సరం నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలకు ఆధార్ అప్డేట్ క్యాంపు నిర్వహిస్తున్నారని, ఈనెల ఫిబ్రవరి 6 తేదీ వరకు తిమ్మరాజుపేట గ్రామంలోనే ఉంటుందని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# వివిధ ప్రభుత్వ శాఖల అధికారుల నిర్లక్ష్యంపై సభ్యులు ఆగ్రహం



**రావికమతం, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్:** మండలంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారుల నిర్లక్ష్యంపై మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో సభ్యులు ధ్వజమెత్తారు. అధికారులు పర్యవేక్షణ లోపం వలన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు మోసపోతున్నారని సూపర్ ఎంపీటీసీ వేపాడ సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నిర్దేశించిన తూకం కన్నా అధికంగా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని, లంచం ఇవ్వనదే ధాన్యం తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. యూరియా కొరత వలన ప్రైవేటు వ్యాపారస్తులు యూరియా బ్లాక్ లో అమ్ముతున్నారని పలువురు సభ్యులు మండిపడ్డారు. అగ్రికల్చర్ సిబ్బంది పూర్తిస్థాయిలో లేకపోవడం వల్ల ఈ క్రాప్ కూడా పూర్తిస్థాయిలో నమోదు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తకోట ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది నిర్లక్ష్యం వలన నిండు ప్రాణం గాలిలో కలిసిపోయిందని, కుక్క కాటుకు గురైన విద్యార్థులకు చికిత్స అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఎంపిటిసి పూడి దేవా సభ దృష్టికి తీసుకువచ్చారు. కొత్తకోట 1, 7 గ్రామ సంఘాల స్త్రీ నిధి రుణాలలో చోటుచేసుకున్న లావాదేవీల వ్యత్యాసంలను సరిచేయాలని గత కొంతకాలంగా కోరినప్పటికీ వెలుగు ఏపీఎం పట్టించుకోలేదని కొత్తకోట ఎంపిటిసి పూడి దేవా ఆక్షేపించారు.. జిరాయితి భూములు, డిఫారం భూములు కలిసి ఉన్న రైతులకు పాస్ పుస్తకాలు జారీ అవ్వలేదని జిరాయితి భూముల కైనా పట్టాదారు పాసు పుస్తకాలు మంజూరు చేయాలని కవ్వగుంట సూపర్ సర్పంచ్ డి. వరహాలు కోరారు ఎంపీపీ పైలరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎండిఓ మహేష్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు భవాని ప్రసాద్ వెంకటరమణ, తాసిల్దార్ అంబేద్కర్‌లు పాల్గొన్నారు.

# స్లాబ్ పెచ్చులు ఊడిపడి ఇరువురికి గాయాలు



**రావికమతం, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్:** మండలంలో గుమ్మలపాడు గ్రామంలో స్లాబ్ పెచ్చులు ఊడి ఇరువురికి గాయాలైన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ఆశ కార్యకర్త తలసింగి రమణమ్మ ఇంటి స్లాబ్ పెచ్చులు కోడలు సింధు, మనవరాలు భవ్యశ్రీ పైన పడడంతో గాయలకు గురయ్యారు.. వీరికి చికిత్స అందజేయడంతో సురక్షితంగా ఉన్నారు. ప్రమాద సమయంలో ఆశా కార్యకర్త రమణమ్మ రావికమతం మీటింగ్ కు వెళ్లడం ఆమె కుమారులు ఇంటి బయట ఉండడంతో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. 25 ఏళ్ల క్రితం నిర్మించిన ఈ భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో స్లాబ్ పెచ్చులు ఊడిపోతున్నాయని రమణమ్మ వాపోయారు. ఆర్థికంగా ఇబ్బందులు వలన తన ఇంటి మారమ్మత్తులు చేయించుకోలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో వేరొక ఇల్లు అద్దెకు తీసుకొని శిథిలావస్థలో నివాసముంటున్న ఇంటిని కాళీ చేస్తామని తెలిపారు. సర్పంచ్ సన్యాసినాయుడు సంఘటనా స్థలం చేరుకొని బాధితులకు ధైర్యం చెప్పారు. ప్రభుత్వపరంగా ఆర్థిక సహాయం కు ప్రయత్నిస్తామన్నారు.

## శంభువానిపాలెంలో ఘనంగా పరదేశమ్మ తల్లి తీర్థం



**దేవరాపల్లి, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్:** మండలంలోని రైవాడ పంచాయతీ శంభువానిపాలెం గ్రామంలో మంగళవారం శ్రీ పరదేశమ్మ తల్లి తీర్థ మహోత్సవం ఘనంగా జరిగింది. ఉదయం నుంచి అమ్మవారికి భక్తులు పసుపు, కుంకాలు సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఎడ్ల పరుగుల ప్రదర్శన ఉత్సాహభరితంగా జరిగాయి. ఈ పోటీల్లో మొదట బహుమతి లక్కవరం, రెండో బహుమతి వావిలపాడు, మూడో బహుమతి దేవరాపల్లి జట్లు గెలుపొందాయి. ఈ బహుమతులను అనకాపల్లి పార్లమెంట్ మాజీ ఉపాధ్యక్షులు, కాణిపాకం బోర్డు డైరెక్టర్, అనకాపల్లి జిల్లా యాదవ సంఘం మహిళా అధ్యక్షురాలు చల్లా కృష్ణవేణి, నానాజీ, రాజాన నాయుడు, గాలి సన్నిబాబు, లెక్కల సత్యనారాయణ అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మరిడిమాంబ ఆలయం నిర్మాణానికి విరాళం




**మునగపాక, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్:** మండలంలో తోటాడ గ్రామపంచాయతీ పరిధిలో శ్రీ శ్రీ మరిడిమాంబ ఆలయ నిర్మాణం కొరకు గవర్ల అనకాపల్లి వాస్తవ్యులు కీర్తిశేషులు ఆళ్ల అప్పలరాజు భార్య ఆళ్ల వరలక్ష్మి లేటు కుమారుడు ఆళ్ల శ్రీనివాసరావు(యాక్సిస్ బ్యాంకు) అమ్మ వారి ఆలయ నిర్మాణం కొరకు(డమరుకం) 15116/ రూపాయలు విరాళముగా అందజేశారు,ఈ సందర్భంగా ఆళ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆధ్యాత్మిక దైవచింతన కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని , అలాగే తమ సంపాదనలో కొంతమేర సేవా కార్యక్రమానికి వినియోగించడం ద్వారా తృప్తి లభిస్తుందని అన్నారు, ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## నర్సీపట్నం తహసిల్దార్ సంతకం పోర్జరీ

### – ఇద్దరి అరెస్టు: నర్సీపట్నం టౌన్ సీఐ షేక్ గపూర్



**నర్సీపట్నం, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం తహశీల్దార్ ఎల్ రామారావు సంతకాన్ని పోర్జరీ చేసి నకిలీ ఎండార్స్మెంట్ లు సృష్టించిన కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు టౌన్ సీఐ షేక్ గపూర్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎరకన్నపాలెం. ధర్మసాగరం పరిధిలో గల భూములు వ్యవహారంలో నకిలీ ఎండార్స్మెంట్లు సృష్టించి రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి ప్రయత్నం చేశారని తెలిపారు. ఈ నెల 30న తహశీల్దార్ తన సంతకాన్ని పోర్జరీ చేసి రిజిస్ట్రేషన్ కు ప్రయత్నం చేసినట్లు తమకు ఫిర్యాదు చేశారన్నారు. దీనిపై కేసు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు చేపట్టి వాసిరెడ్డి హరిబాబు, గండి సత్తిబాబులను అరెస్టు చేసి యలమంచిలి కోర్టులో హాజరు పర్చామన్నారు. దీంతో కోర్టు వారికి 14 రోజుల రిమాండ్ విధించిందన్నారు. ఈ కేసు ఇంకా దర్యాప్తులో ఉందని ఇంకా ఎవరైనా ఇందులో భాగస్వాములు అయి ఉంటే చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు.

## పాతపట్నంలో వైసీపీ నియోజకవర్గ స్థాయి సమావేశం



**కొత్తూరు, ఫిబ్రవరి 03, మేజర్‌న్యూస్:** పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అధ్యక్షతన బుధవారం నియోజకవర్గం స్థాయి వైసీపీ సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు కోపరేటివ్ సొసైటీ మాజీ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ తెలియజేశారు. కేంద్ర పార్టీ ఆదేశాల మేరకు పార్టీ పటిష్టత కోసం గ్రామస్తాయి కమిటీలు ఏర్పాటు చేసేందుకు కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి దశా దిశ నిర్దేశం చేయనున్నారని ఆయన అన్నారు. భవిష్యత్ ను దృష్టి లో పెట్టుకొని గ్రామ కమిటీలు ఏర్పాటు చేసేముందు అన్నివర్గాల ప్రజలను భాగస్వామ్యం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశనికి గ్రామ మరియు మండల స్థాయి నాయకులు హాజరు కావాలని ఆయన కోరారు.

## సార్వత్రిక సమ్మెలో కార్మికులు కదం తొక్కాలి..

**- ఏఐటీయూసీ జిల్లా నాయకులు కొన్న శ్రీనివాస్ పిలుపు...**



**నరసన్నపేట, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త నాలుగు లేబర్ కోడ్స్ ను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు పాల్గొని కధశీ తొక్కాలని ఏఐటీయూసీ జిల్లా నాయకులు కోన్న శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం నరసన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడాపారిశ్రామికవేత్తలకు, కార్పొరేట్ వ్యక్తులకు కార్మికుల శ్రమను దోచి పెట్టేందుకే కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాల రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చిందని, దీనివల్ల యావత్ కార్మిక రంగానికి తీవ్రం నష్టం వాటిల్లే పరిస్థితి ఉందని ఆయన అన్నారు. అందుకే ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు ఉద్యోగులు వ్యవసాయ కార్మికులు రైతులు భాగస్వాములు అవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. కార్మికులను పర్మినెంట్ చేస్తానని గద్దెనెక్కిన లోకేష్ బాబు మాట మార్చి ఇప్పుడు ప్రైవేటు వ్యక్తులకు అప్పగించాలని కుట్ర పన్నుతున్నారని ఆయన విమర్శించారు.కార్మికులను ఇప్పుడే శ్రమ దోపిడికి గురి చేస్తున్నారని, ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తే ఉద్యోగ భద్రత కరువు అవుతుందని, సక్రమంగా జీతాలు మంజూరు చేయకుండా అరాకొర జీతాలు మంజూరు చేస్తా చేయరని, పని భారం పెంచుతూకార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తారని, ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నారాయణరావు, మధు, భాస్కరరావు, మన్మధ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన కంబకాయ జెడ్.పి. హెచ్.ఎస్ విద్యార్థి..

**నరసన్నపేట, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్:** ఎడ్యుకేషనల్ ఈపిఫానీ సంస్థవారు నిర్వహించిన రాష్ట్ర స్థాయి ప్రతిభా పరీక్షలో సుమారు 600 మండలాల నుండి పాల్గొన్న విద్యార్థులలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కంబకాయకి చెందిన పొన్నాడ సూర్య మండల స్థాయి ప్రథమ స్థానం లో నిలిచారు. కంబకాయ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న సూర్య రాష్ట్ర స్థాయికి ఎంపికైనందుకు విద్యార్థికి నగదు బహుమతి మరియు బంగారు పథకాన్ని సంస్థ వారు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బమ్మిడి మన్మధరావు, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థిని అభినందించారు.

# పంచాయతీరాజ్ లో సంస్కరణలు తెచ్చినది మేమే

**- పంచాయతీరాజ్ కమిషనర్ మైలవరపు కృష్ణ తేజ**





**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్:** పంచాయతీ రాజ్ వ్యవస్థలో అనేక సంస్కరణలతో ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పించినది మేమే అని పంచాయతీరాజ్ కమిషనర్ మైలవరపు కృష్ణ తేజ అన్నారు .మంగళవారం అనకాపల్లి నర్సీపట్నం డివిజన్ డిప్యూటీ ఎంపీడీవోలు పంచాయతీ కార్యదర్శులతో ఇంటి పన్నులు ఇతర ఫీజులు విషయాలుతోపాటు గ్రామపంచాయతీలో అమలు జరుగుతున్న కార్యక్రమాలపై ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు .ఈ సమావేశంలో కమిషనర్ కృష్ణ తేజ మాట్లాడుతూ పంచాయతీరాజ్ వ్యవస్థలో ఏళ్ల తరబడి ప్రమోషన్స్ కు నోచుకోని ఎంపీడీవోలకు పదోన్నతి కల్పించి ఆ తర్వాత ఉన్నవారికి త్వర త్వరగా ప్రమోషన్ కల్పిస్తున్నామని అన్నారు పంచాయతీ కార్యదర్శులకు సంబంధించి గ్రేడ్ 6 గ్రేడ్ 5 కార్యదర్శిలను కూడా తొందరగా ప్రమోషన్ కల్పించి గ్రేడ్ 4గా చేస్తున్నామని అంటూ గతంలో పంచాయతీ కార్యదర్శులు ఏ గ్రేడ్ లో జాయిన్ అయితే అదే గ్రేడ్ లో రిటైర్ అయ్యే పరిస్థితి ఉండేదని ఇప్పుడు ఆ పరిస్థితి లేదని అన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థలో నిస్పాక్షికతగా పరిపాలన సాగించేందుకు తాము పనిచేస్తున్నామని అన్నారు. పంచాయతీలలో ఇంటి పన్నులు నాన్ టాక్స్ ఫిబ్రవరి 15వ తేదీ లోగా 100% వసూలు చేయాలని పంచాయతీ కార్యదర్శిలను ఆదేశించారు .లేని చో తగు క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో పారిశుధ్య పరిస్థితులు తడి చెత్త ,పొడి చెత్త వంటి వాటిపై నిర్వహిస్తున్న ఐవీఆర్ఎస్ ఫోన్ కాల్స్ విషయంలో రాకపోతే పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తప్పవని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు పని చేయకపోతే సంబంధిత డిప్యూటీ ఎంపీడీవోలుపై చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో తక్కువగా పన్నులు వసూలు చేసిన పంచాయతీ సెక్రెటరీ లకు ఇదే చివరి హెచ్చరిక అని అన్నారు. జిల్లాలో పంచాయతీ పాలనలో అత్యంత ప్రతిభ కనబరిచిన డిప్యూటీ మండల పరిషత్ అధికారులు డి రాము, సోమరాజు, దీపిక తదితరులకు ప్రశంశ పత్రాలను అందజేశారు .అలాగే గ్రామపంచాయతీలో ప్రతిభ కనబరిచిన పంచాయతీ కార్యదర్శులకు కూడా ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా గ్రామ పంచాయతీ అధికారి ఈ సందీప్ ,డి ఎల్ డి వో లు నాగలక్ష్మి, మంజులవాని, డీఎల్పిఓ మూర్తి పలువురు డిప్యూటీ ఎంపీడీవోలు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# పవిత్ర తిరుమలకు అపరాధం చేసిన వైఎస్ఆర్సీపీ

**- రసాయనాలతో లడ్డు తయారు - జనసేన నేతలు కౌంటర్**




నందిగాం : పిబ్రవరి--03 మేజర్ న్యూస్: రసాయనాలతో పవిత్ర తిరుమల లడ్డూ ప్రసాదం తయారు చేసి వైసీపీ మహాపరాధం చేసింది. సిట్ నివేదికలో అంశాలను కప్పిపుచ్చి వైసీపీ విషప్రచారం చేస్తోంది, లడ్డు ప్రసాదంలో జంతు కొవ్వులేదని ఆ నివేదికలో సిట్ ఎక్కడా పేర్కొనలేదు, లడ్డూలో వినియోగించిన నెయ్యి అసలు నెయ్యేకాదని సిట్ తెల్చించింది,,అలాంటిది ఆవు నెయ్యి ఎలా ఇచ్చారు ? ఈ వాస్తవాన్ని ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత మా మీద ఉంది, వైసీపీ నేతల విద్వేషపూరిత వ్యాఖ్యల వలనే దాడులకు కారణం అని జనసేనపార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ అన్నారు, 'వైసీపీ పాలనలో తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదంలో ఉపయోగించిన నెయ్యి అసలు నెయ్యే కాదని సిట్ తేల్చింది. రసాయనాలు, పామాయిల్ ఉపయోగించి తయారు చేసిన నూనెతో లడ్డూలు తయారు చేసి శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బ తీశారని, జనసేనపార్టీ నందిగాం మండల అధ్యక్షులు తాడేల చిరంజీవి యాదవ్ అన్నారు, ప్రపంచం రాజకీయాల్లోనే నీతి, నిజాయితీ, నిబద్దత కలిగిన ఏకైక నాయకులు జనసేనపార్టీ అధ్యక్షులు,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారని, భారత ప్రజాస్వామ్య పరిరక్షణ కోశం నిరంతరం పనిచేస్తున్న అయనపై లేనిపోని అవాకులు, చవాకులు పేలుతూ దొంగ మాటలు, బొంకులు చెపుతున్న అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము నుండి తరిమి కొట్టే రోజులను తెచ్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు,. కోట్లాది మంది భక్తుల మనోభావాలను దృష్టిలో పెట్టుకొని లడ్డు ప్రసాదములో జంతువుల కొవ్వు కలిసిందా? లేదా? అనే విషయాన్ని సిట్ బహిర్గతం చేయలేదని,లడ్డూ విషయంలో వైసీపీ నేతలు చేస్తున్న గోబెల్స్, దొంగ ప్రచారం ప్రజలు నమ్మరని అన్నారు, మంగళవారం ఉదయం జనసేనపార్టీ నందిగాం మండల కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో పేర్కొన్నారు,ఈ మీడియా సమావేశంలో జనసేనపార్టీ జిల్లా కార్యదర్శి సాలషణ షణ్ముఖరావు, జిల్లా ప్రోగ్రాం కమిటీ మెంబెర్ పసుపురెడ్డి సోమేశ్వరరావు మాట్లాడుతూ "గా=జూ పోకడలు ప్రజాస్వామ్యానికి మంచిది కాదని హెచ్చరించారు. మనం ప్రజలకు చెప్పే మంచి వెళ్లే లోపు వైసీపీ నాయకులు జనాల్లో భయం క్రియేట్ చేస్తున్నారు. మళ్లీ మేము వస్తే అంటూ రకరకాలుగా బెదిరింపు కామెంట్లు చేస్తున్నారు. గతంలో ఇలాంటి కామెంట్లు చేసే"జూ పార్టీ 151 నుంచి 11కి పడిపోయింది. ఇదే ధోరణితో పోతే రానున్న ఎన్నికల్లో ఒక్క సిటుకే పరిమితం అయిపోతారని అన్నారు.

# పోతురాజు బాబు ఉత్సవాల్లో 28 కౌంటర్లు లలో అన్నప్రసాదం పంపిణీ

**- ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ రాజు**



రావికమతం ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్: మండలంలో చీమలపాడు పంచాయతీ కళ్యాణపులోవ పోతురాజు బాబు ఉత్సవాల్లో అన్న ప్రసాదం పంపిణీకి 28 కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిబ్రవరి 15 నుంచి 17 వరకు పోతురాజు బాబు ఉత్సవాలు నిర్వహిస్తున్నామని చెప్పారు.ఇ ఉత్సవాన్ని అధికారులు ప్రజా ప్రతినిధులు బాధ్యతగా స్వీకరించి విజయవంతం చేయాలని కోరారు ఈ ఏడాది పోతురాజు బాబు ఆలయం వరకు అన్ని రకాల వాహనాలు వెళ్లేందుకు అనుమతిస్తున్నామన్నారు. అన్న ప్రసాదానికి 28 కౌంటర్లు ఏర్పాటు చేసి ఉదయం 7 గంటల నుంచి పంపిణీ ప్రారంభించారని కోరారు. అనంతరం అధికారులు ప్రజా ప్రతి నిధులతో కళ్యాణపు లోవ ఆలయ పరిసరాలను పరిశీలించారు. దీనిలో భాగంగా వాహనాల పార్కింగ్ బస్సుల పార్కింగ్, దుకాణాలు సముదాయానికి స్థలం, స్థానాలు ఘాట్ వద్ద ఏర్పాటుపై పలు సూచనలు ఇచ్చారు.

## కెరియర్ నిర్మాణంపై దృష్టిసారించండి

-స్వేచ్ఛగా భావాలను పంచుకోవాలి

-నిరంతరం విద్యార్థులకు అందుబాటులో ఉంటాం



**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 03, మేజర్‌న్యూస్:** కెరియర్ నిర్మాణంపై దృష్టిసారించాలని ఏయూ వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్ సూచించారు. సాయంత్రం ఏయూ అర్ధశాస్త్ర విభాగం వద్ద నిర్వహించిన సంధ్య (నా విభాగం–నా కుటుంబం) కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ విద్యార్థులు స్వేచ్ఛగా తమ ఆలోచనలను పంచుకోవాలన్నారు. తరగతి గదిలో పాఠ్యాంశాలను వినడంతో పాటు పరిశోధన పత్రాలు రచించడం వంటి అంశాలపై దృష్టిసారించాలని సూచించారు. వర్తమాన, శాస్త్ర అంశాలపై ప్రసంగాలు ఇవ్వాలన్నారు. బడ్జెట్పై విద్యార్థులు ఒక చర్చ వేదికను ఏర్పాటు చేసి విశ్లేషన ఇవ్వాలన్నారు. ఇటువంటి కార్యక్రమాలు విభాగంలో విద్యార్థుల మధ్య సత్సంబంధాలను పెంపొందిస్తాయన్నారు. తమ ఆలోచనలు, సమస్యలు స్వేచ్ఛగా విభాగ ఆచార్యులతో పెంచుకునే వేదికగా దీనిని నిలపాలన్నారు. త్వరలో కళాశాల వారీగీ విభిన్న విభాగాలను కలుపుతూ ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించాలని విద్యార్థులు అందించిన సూచనలను వీసీ స్వీకరించారు. విద్యార్థులకు తాము నిరంతరం అందుబాటులో ఉంటామన్నారు. విద్యార్థు నుంచి విలువైన సూచలను స్వీకరించారు. హాస్టల్ మెస్ల నిర్వహణ, పారిశుధ్యం, భోజన శాలల్లో పరిశు భ్రత, మెనూ తయారీలో విద్యార్థుల భాగస్వామ్యం, ప్లేస్మెంట్స్ కల్పనలో శిక్షణ, విద్యార్థులు సహపాఠ్య కార్యక్రమాల నిర్వహణ, వైఫై సదుపాయం కల్పన,ఆర్.ఓ వాటర్ అందుబాటులో ఉంచడం తదితర అంశాలను చర్చించారు. విదేశీ విద్యార్థులతో మాట్లాడారు. విశ్వవిద్యాలయంలో తమకు సంతృప్తికరంగా బోధన, వసతులు లభిస్తున్నాయని వారు ఈ సందర్భంగా వీసీకి వివరించారు. కార్యక్రమంలో విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య ఎస్. హరనాథ్, అర్ధశాస్త్ర విభాగాధిపతి ఆచార్య బి. లిల్లీ గ్రేస్ యూనిస్, విభాగ ఆచార్యులు ఏ. ఆశాలత డాక్టర్ వి.వి.ఎస్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నర్సీపట్నం తహసిల్దార్ సంతకం పోర్జరీ

– ఇద్దరి అరెస్టు: నర్సీపట్నం టౌన్ సీఐ షేక్ గఫూర్

**నర్సీపట్నం, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం తహశీల్దార్ ఎల్ రామారావు సంతకాన్ని పోర్జరీ చేసి ఎండార్స్మెంట్‌లు సృష్టించిన కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు టౌన్ సీఐ షేక్ గఫూర్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 30న తహశీల్దార్ తన సంతకాన్ని పోర్జరీ చేసి రిజిస్ట్రేషన్ కు ప్రయత్నం చేసినట్లు తమకు ఫిర్యాదు చేశారన్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి వాసిరెడ్డి హరిబాబు, గండి సత్తిబాబులను అరెస్టు చేసి యలమంచిలి కోర్టులో హాజరు పర్చామన్నారు. దీంతో కోర్టు వారికి 14 రోజుల రిమాండ్ విధించిందన్నారు. ఈ కేసు ఇంకా దర్యాప్తులో ఉందని ఇంకా ఎవరైనా ఇందులో భాగస్వాములు అయి ఉంటే చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు.

## గ్రిగ్స్ ట్రిపుల్ జంప్‌లో ఎస్‌విఏఎం విద్యార్థికి ప్రధమస్థానం



**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్:** జాల్లా స్థాయి గ్రిగ్స్ బాలబాలికల ఆటల పోటీల ఫైనల్ మీట్‌లో ట్రిపుల్ జంప్‌లో మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన ఎస్‌విఏఎం హైస్కూల్ 9వ తరగతి విద్యార్థి అరేపల్లి చరణ్‌తేజ్ ప్రధమస్థానంలో నిలిచాడు. చరణ్‌తేజ్‌కు పాఠశాల కరస్పొండెట్ నౌపడ రామారావు, డైరెక్టర్ దుబ్బ శివాజీ నాయుడు, ప్రిన్సిపాల్ రామగోపాలరావు, నౌపడ సింహాచలంలు అభినందించారు.

## కుష్టివ్యాధి నిర్మూలనపై అవగాహన ర్యాలీ



**దేవరాపల్లి, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్:** కుష్టివ్యాధిని పూర్తిగా అరికట్టే దిశగా ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను చేపట్టి శాశ్వత నిర్మూలనే లక్ష్యంగా పనిచేస్తుందని డాక్టర్ పూజ్య మేఘన అన్నారు. జాతీయ కుష్టువ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా గత నెల 30 నుంచి ఈనెల 13 వరకు చేపడుతున్న కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు కార్యక్రమంలో భాగంగా మంగళవారం దేవరాపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారిణి డాక్టర్ ఈ. పూజ్యమేఘన ఆధ్వర్యంలో ఈ ర్యాలీలో జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ పూజ్యమేఘన మాట్లాడుతూ.. కుష్టు వ్యాధి పూర్తిగా నయం అయ్యే వ్యాధి అని, తొలిదశలో గుర్తిస్తే శాశ్వతంగా నయం చేయవచ్చని తెలిపారు. శరీరంపై మచ్చలు, స్పర్శాభావం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని సూచించారు. వ్యాధిగ్రస్తులను దాచిపెట్టకుండా చికిత్స చేయించుకోవడం ద్వారానే సమాజంలో వ్యాప్తిని అరికట్టవచ్చని పేర్కొన్నారు. వైద్య సిబ్బంది అందరూ కుష్టు వ్యాధి నిర్మూలనకు కట్టుబడి పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ ర్యాలీలో సిహెచ్ఓ ఎం. ఆనంద్, హెచ్ఎస్ జి. కె పుష్పరాజ్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో స్పీకర్ అయ్యన్నపాత్రుడు భేటీ



**నర్సీపట్నం, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు మంగళవారం న్యూఢిల్లీలో పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు తో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. పౌర విమానయాన శాఖ కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో ప్రధానంగా ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ఇరువురు నేతలు సుదీర్ఘంగా చర్చించారు. కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి దక్కిన ప్రాధాన్యత, వివిధ రంగాలకు కేటాయించిన నిధులు మరియు కేంద్రం నుంచి అందనున్న ప్రోత్సాహకాలపై వీరు అభిప్రాయాలను పంచుకున్నారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర బడ్జెట్ ఏ విధంగా దోహదపడుతుందనే అంశంతో పాటు, పౌర విమానయాన రంగంలో రాష్ట్రానికి చేకూరే లబ్ధిని గురించి చర్చించారు.

# నెయ్యిలో కల్తీ చేసి వైసిపి మహా అపరాధం చేసింది..

– సిట్ నివేదికపై వైసీపీ విష ప్రచారం.. – నీతి నిజాయితీ గల నాయకుడు పవన్.. – రాష్ట్రం నుండి వైసీపీని ప్రజలు తరిమి కొడతారు.. – జనసేన జిల్లా అధ్యక్షులు పిసిని...



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్:** రసాయనాలతో పవిత్ర తిరుమల లడ్డూ ప్రసాదం తయారు చేసి వైసీపీ మహాపరాధం చేసిందని,సిట్ నివేదికలో అంశాలను కప్పిపుచ్చి వైసీపీ విషప్రచారం చేస్తోందని,లడ్డు ప్రసాదంలో జంతు కొవ్వులేదని ఆ నివేదికలో సిట్ ఎక్కడా పేర్కొనలేదని, లడ్డూలో వినియోగించిన నెయ్యి అసలు నెయ్యేకాదని సిట్ తెల్చించింది,అలాంటిది ఆవు నెయ్యి ఎలా ఇచ్చారు ? ఈ వాస్తవాన్ని ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత మా మీద ఉందని,వైసీపీ నేతల విద్వేషపూరిత వ్యాఖ్యల వలనే దాడులకు కారణం అని జనసేనపార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ అన్నారు, వైసీపీ పాలనలో తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదంలో ఉపయోగించిన నెయ్యి అసలు నెయ్యే కాదని సిట్ తేల్చింది. రసాయనాలు, పామాయిల్ ఉపయోగించి తయారు చేసిన నూనెతో లడ్డూలు తయారు చేసి శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బ తీశారని, జనసేనపార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ అన్నారు, ప్రపంచం రాజకీయాల్లోనే నీతి, నిజాయితీ, నిబద్దత కలిగిన ఏకైక నాయకులు జనసేనపార్టీ అధ్యక్షులు,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ను, భారత ప్రజాస్వామ్య పరిరక్షణ కోశం నిరంతరం పనిచేస్తున్న అయనపై లేనిపోని అవాకులు, చవాకులు పేలుతూ దొంగ మాటలు, బొంకులు చెపుతున్న వైస్సార్సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము నుండి తరిమి కొట్టే రోజులను తెచ్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కోట్లాది మంది భక్తుల మనోభావాలను దృష్టిలో పెట్టుకొని లడ్డు ప్రసాదములో జంతువుల కొవ్వు కలిసిందా? లేదా? అనే విషయాన్ని సిట్ బహిర్గతం చేయలేదని,లడ్డూ విషయంలో వైసీపీ నేతలు చేస్తున్న గోబెల్స్, దొంగ ప్రచారం ప్రజలు నమ్మరని అన్నారు, మంగళవారం ఉదయం జనసేనపార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో పేర్కొన్నారు,ఈ మీడియా సమావేశంలో జనసేనపార్టీ ఆమదాలవలస నియోజకవర్గం సమన్వయకర్త పేడాడ రాంమోహన్,జనసేన టెక్కలి నియోజకవర్గం సమన్వయకర్త కణితి కిరణ్ కుమార్, జనసేన నరసన్నపేట నియోజకవర్గం సమన్వయకర్త బలగ ప్రవీణ్ కుమార్, జనసేనపార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యక్షులు పాత్రుని పాపారావు,జిల్లా ఉపాధ్యక్షులు భూపతి అర్జున్ కుమార్, జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి చిట్టి భాస్కర్, జనసేనపార్టీ జిల్లా నాయకులు ముంగి జగదీశ్, ఈ పత్రికా సమావేశంలో మాట్లాడుతూ వైస్సార్సీపీ పోకడలు ప్రజాస్వామ్యానికి మంచిది కాదని హెచ్చరించారు. మనం ప్రజలకు చెప్పే మంచి వెళ్లే లోపు వైసీపీ నాయకులు జనాల్లో భయం క్రియేట్ చేస్తున్నారు. మళ్లీ మేము వస్తే అంటూ రకరకాలుగా బెదిరింపు కామెంట్లు చేస్తున్నారు. గతంలో ఇలాంటి కామెంట్లు చేసే వైసీపీ పార్టీ 151 నుంచి 11కి పడిపోయింది. ఇదే ధోరణితో పోతే రానున్న ఎన్నికల్లో ఒక్క సిటుకే పరిమితం అయిపోతారని అన్నారు.

## బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి గా ధూపాన కామేశ్వర్ రెడ్డి

**టెక్కలి, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా బీజేపీ కార్యాలయం లో జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు అధ్యక్షతన కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కిల్లి లక్ష్మణరావు, జిల్లా కార్యదర్శి గా ధూపాన కామేశ్వర్ రెడ్డి నియమించడం జరిగింది.ఈ కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పైడి వేణుగోపాల్, కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అక్కడ రవి బాబి, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి అన్నెపు ఉమామహేశ్వరరావు,సీనియర్ నాయకులు పోకతోట సింహాచలం, మాజీ జిల్లా అధ్యక్షులు బిర్లంగి ఉమామహేశ్వరరావు, మహిళామోర్చా జిల్లా కన్వీనర్ పైడి సింధూర, బీజేపీ సర్పంచ్ చింతాడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# హిట్ అండ్ రన్ బాధితులకు సీపీ చొరవ

**• రోడ్డు ప్రమాద బాధితుల సహాయక కేంద్రం ద్వారా 2.50 లక్షల పరిహారం • మృతుని కుటుంబానికి 2 లక్షలు... గాయపడిన వ్యక్తికి 50 వేల ఆర్థిక సహాయం • ఇప్పటివరకు 113 మంది బాధితులకు 94 లక్షల పరిహారం**

(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)



రోడ్డు ప్రమాదాల్లో అశాంతికి గురైన బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తూ విశాఖ సిటీ పోలీస్ కమిషనరేట్ మరోసారి తన మానవతా కోణాన్ని చాటి చెప్పింది. హిట్ అండ్ రన్ కేసుల్లో నష్టపోయిన బాధితులకు న్యాయం, భరోసా కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్న రోడ్డు ప్రమాద బాధితుల సహాయక కేంద్రం ద్వారా ఇద్దరు బాధితులకు మొత్తం రూ.2 లక్షల 50 వేల రూపాయల పరిహారం మంగళవారం అందజేశారు. విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ సహాయక కేంద్రం ద్వారా, పరిహారం అందే వరకు బాధితులకు అవసరమైన మార్గదర్శకం, డాక్యుమెంటేషన్ సహాయం, ప్రభుత్వ పథకాల అనుసంధానం వంటి అంశాల్లో సంపూర్ణ సహకారం అందిస్తున్నారు. మృతుని కుటుంబానికి ఆర్థిక భరోసా ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హిట్ అండ్ రన్ ప్రమాదంలో మృతి చెందిన కొల్లి వెంకటరమణ ఆదర్శనగర్, ఓల్డ్ డైరీ ఫారం, ఇందిరానగర్ కు చెందిన కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తూ, ఆయన కుమారుడు కొల్లి అనిల్ కుమార్ కు రూ.2 లక్షల రూపాయల పరిహారం నేరుగా బ్యాంకు ఖాతాలో జమ చేశారు. గాయపడిన వ్యక్తికి తక్షణ సహాయం అదే పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన మరో హిట్ అండ్ రన్ ఘటనలో గాయపడిన దౌలపల్లి పవన్ జోడు గుళ్లపాలెం కు చెందిన వ్యక్తికి రూ.50 వేల రూపాయల పరిహారం అందజేశారు. బాధితుడి ఖాతాలో నేరుగా నగదు జమ చేయడం ద్వారా తక్షణ ఆర్థిక సహాయం అందించారు.ఇప్పటి వరకు113 మందికి రూ 94 లక్షల పరిహారం విశాఖప సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరిగిన హిట్ అండ్ రన్ రోడ్డు ప్రమాద కేసుల్లో మొత్తం 113 మంది బాధితులకు రూ.94 లక్షల రూపాయల పరిహారం అందజేశారు. ఇది రాష్ట్రంలోనే ఆదర్శప్రాయమైన చర్యగా భావిస్తున్నారు. సహాయం కావాలంటే సంప్రదించండి హిట్ అండ్ రన్ ప్రమాదాల్లో పరిహారం పొందేందుకు, లేదా అవసరమైన సహాయం కోసం బాధితులు లేదా వారి కుటుంబ సభ్యులు విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ కార్యాలయం -- గ్రౌండ్ ఫ్లోర్‌లో ఏర్పాటు చేసిన "రోడ్డు ప్రమాద బాధితుల సహాయక కేంద్రం" ను సంప్రదించవచ్చు. అలాగే టోల్ ఫ్రీ నంబర్: 7995095793 ద్వారా కూడా సమాచారం పొందవచ్చు. రోడ్డు ప్రమాద బాధితులకు అండగా నిలుస్తూ, న్యాయం-- మానవత్వం- సేవ అనే లక్ష్యాలతో విశాఖ నగర పోలీస్ యంత్రాంగం ముందుకు సాగించడం తో ప్రజలు పోలీసులు పనితీరు ను ప్రశంసుతున్నారు.

# త్రాగునీటి బావిలు మరమ్మత్తులకు క్రాస్ ప్రోగ్రాం

**• ప్రత్యేక వాహనాన్ని ప్రారంభించిన భీమిలి ఎం.పి. పి వాసు రాజు**



**భీమిలి, ఫిబ్రవరి 03, మేజర్‌న్యూస్:** రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని భీమిలి మండలంలో మరమ్మతులకు గురైన త్రాగునీటి పథకాలు బోరుబావులను క్రమబద్ధీకరించేందుకు ప్రత్యేక వాహనంతో సాంకేతిక నిపుణులు పర్యటించి మరమ్మతులు చేపడతారని మండల అభివృద్ధి అధికారి కె. రమేష్ నాయుడు తెలిపారు. బుధవారం ఉదయం మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద క్రాస్ ప్రోగ్రామ్ కింద ప్రత్యేక ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేశారు. ఇది 45 రోజులపాటు మండలంలో గల ఎక్కడైనా బోరు బాబులు త్రాగునీటి పథకాలకు సంబంధించిన కొళాయిలు నీటి సరఫరా లో అంత రాయం ఏర్పడినట్లయితే సాంకేతిక బృందం అక్కడికి చేరుకొని మరమ్మత్తులు చేసి త్రాగునీటికి ఆటంకం లేకుండా చేస్తుందని తె ల్పారు. అందుకు సంబంధించిన సమాచారాన్ని గ్రామీణ రక్షిత త్రాగునీటి పథకం ఇంజనీరింగ్ అధికారులకు కానీ మండల పరిషత్ కార్యాలయానికి కానీ లేదా పి ఆర్ వన్ యాప్ ద్వారా కానీ జల్ జీవన్ మిషన్ యాప్ ద్వారా సమాచారం తెలియజేసినట్లయితే త్రాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని ఎంపీడీవో కె. వి. నరసింహ రావు తెల్పారు. ఈ సందర్భంగా ఆర్డబ్ల్యూఎస్ జేఈ దుర్గా భవాని వివరిస్తూ మండలంలో 623 త్రాగునీటి బోరుబావులు కలిగి ఉన్నట్లు తెల్పారు. ఈరోజు అమానం పంచాయతీ పరిది గ్రామాలలో జీరు పెట్ట, నర్సియ్య పేట, నకేల్లు పేట గ్రామాల్లో బోరు బావులు మరమ్మతులు చేపట్టినట్లు ఆర్ డబ్ల్యు ఎస్ జేఈ తెలిపారు. క్రాస్ ప్రోగ్రాం వాహనాన్ని మండల అధ్యక్షులు దంతూ లూరు వాసు రాజు పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో , ఎంపీడీవో కె. వి. నరసింహ రావు,జే ఈ దుర్గా భవాని , బోర మెకానిక్ పద్మ నాభం, మూర్తి, నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్లకు బడ్జెట్ తాయిలాలు

**• ఒక్కొక్కరికి 25000 రూపాయలు గిఫ్ట్ కూపన్లు**
**• అధికారులకు, ఎమ్మెల్యే లకు**
**• బడ్జెట్ అమోదానికి 50 లక్షలు వృధా ఖర్చు**




**విశాఖపట్నం, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్:** విశాఖ మహానగర పాలక సంస్థ (జీవీఎంసీ) బడ్జెట్ సమావేశం సాక్షిగా ప్రజాస్వామ్యం అపహాస్యమవుతోంది. నగర ప్రజలపై పన్నుల భారం మోపుతూ రూపొందించిన రూ. 4,047 కోట్ల బడ్జెట్‌ను ఎటువంటి అడ్డంకులు లేకుండా ఆమోదించు కోవడానికి అధికార పక్షం 'గిఫ్ట్ పాలిటిక్స్'కు తెరలేపడం సిగ్గుచేటు. మేయర్ పీలా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కార్పొరేటర్లకు ఒక్కొక్కరికి రూ. 25,000 విలువైన షాపింగ్ వోచర్లు పంపిణీ చేయడం, ప్రజాప్రతినిధుల నైతికతను ప్రశ్నిస్తోంది. ప్రజల గొంతుకగా నిలవాల్సిన కౌన్సిల్ హాల్‌లో, తాయిళాల పేరుతో కార్పొరేటర్ల నోళ్లు మూయించే ప్రయత్నం జరగడం పాలకుల దివాళాకోరుతనానికి అద్దం పడుతోంది. ఈ 'బడ్జెట్ తాయిళాలు' కేవలం బహుమతులు కావు, అవి అంకెల గారడీతో కూడిన బడ్జెట్‌ను ప్రశ్నించకుండా ఇచ్చే 'ముడుపులు' అనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. నగరంలో రోడ్లు అధ్వానంగా ఉన్నా, తాగునీటి సమస్య తాండవిస్తున్నా, విద్య, వైద్యానికి చిల్లిగవ్వ కేటాయించని పాలకులు.. కార్పొరేటర్ల షాపింగ్‌ల కోసం వేల రూపాయల వోచర్లు ఇవ్వడం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడమే. ఈ అనైతిక సంప్రదాయాన్ని వ్యతిరేకిస్తూ జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్, సీపీఎంకు చెందిన గంగారావు, సీపీఐ కార్పొరేటర్ స్టాలిన్ ఆ వోచర్లను తిరస్కరించడం విశేషం. వారు తీసుకున్న నిర్ణయం మిగిలిన కార్పొరేటర్ల తీరును ఎండగడుతోంది. అసలు ఈ నిధులు ఎక్కడి నుంచి వచ్చాయి ఏ నిబంధనల ప్రకారం ప్రైవేట్ షాపింగ్ మాల్ వోచర్లను కార్పొరేటర్లకు పంపిణీ చేస్తున్నారు. అన్న ప్రశ్నలకు సమాధానం లేదు. బడ్జెట్‌లోని లోపాలను చర్చించకుండా, అభివృద్ధి కంటే గణాంకాలకే ప్రాధాన్యత ఇస్తూ ప్రజల కళ్లకు గంతలు కట్టే ప్రయత్నం జరుగుతోంది. ప్రజా సమస్యలను పక్కనపెట్టి, కార్పొరేటర్లను ప్రసన్నం చేసుకోవడానికే ఈ బడ్జెట్ సమావేశాన్ని వాడుకోవడం విశాఖ వాసులను వంచించడమే. ఇలాంటి వికృత రాజకీయ పోకడలు కొనసాగితే, జీవీఎంసీ బడ్జెట్ ప్రజల అభివృద్ధి కోసం కాక, కేవలం నాయకుల విలాసాల కోసమే అన్న ముద్ర పడిపోవడం ఖాయం.




## అమరావతి రిపబ్లిక్ డే పెరేడ్ క్యాంప్ లో బుల్లయ్య కళాశాల ఎయిర్ వింగ్ విద్యార్థులు



**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్:** గణతంత్ర దినోత్సవ సందర్భంగా జనవరి 26 అమరావతి, విజయవాడలో జరిగిన లోకల్ రిపబ్లిక్ డే పెరేడ్ క్యాంపులో డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల ఎన్ సి సి ఎయిర్ వింగ్ యూనిట్ విద్యార్థులు బీఎస్సీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న కెడేట్ ఎం. భరత్, కెడేట్ కే. కార్తీక్, కెడేట్ చాందిని, బిఎస్సీ తృతీయ సంవత్సరం చదువుతున్న కెడేట్ కె. పూర్ణచంద్రరావు, బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న కెడేట్ గౌతమ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి డాక్టర్ జి. మధు కుమార్ గారు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి ఎస్ కె చక్రవర్తి, ఎన్ సి సి ఆఫీసర్ ఫ్లైట్ లెఫ్టినెంట్ డాక్టర్ బి.ఆర్.ఎస్. లక్ష్మణరెడ్డి పాల్గొన్నారు.

## గోనుగుంట్ల నోరును అదుపులో పెట్టుకో..



**నరసన్నపేట, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి జగన్ పై, అంబటి పై గోనుగుంట్ల చేసిన వ్యాఖ్యలు చాలా జుగుప్సా కరగం గా ఉన్నాయని, వెంటనే ఆ వ్యాఖ్యలు వెనుకకు తీసికొని, బహిరంగ క్షమాపణ చెప్పాలని వైసీపీ నరసన్నపేట నియోజకవర్గ దివ్యాంగుల అధ్యక్షులు చల్ల తవిటయ్య డిమాండ్ చేసారు. నిజంగా దివ్యాంగుల పట్ల కోటేశ్వరరావు కు ప్రేమ ఉంటే, ప్రభుత్వం ఏర్పాడి రెండు సంవత్సరాలు కావుస్తున్న నేటికీ బ్లాక్ లాగ్ పోస్టులు గాని, సబ్సిడీ రుణాలు గాని 21రకాల ఉపకరణాల కేంద్రాలు మూసుకుని వున్నాయి వాటిని వేంటనే తెరిపించి దమ్ముంటే దివ్యాంగులకు అందించాలని కోరుకుంటూ-లేకపోతే నీ అంతు చూస్తాం.దిగజారుడు మాటలు కట్టిపెట్టు, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని తెలియజేస్తున్నాం.

## గీతం దంత కళాశాలలో ప్రోస్తోడాంటిక్స్ కార్యక్రమం



**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్:** ప్రోస్తోడాంటిక్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని గీతం దంత కళాశాల మరియు ఆసుపత్రిలో నాలుగు రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గీతం దంత కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వి.నంరసింహరావు ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఒక రోజులోనే పూర్తి దంతాలు (కంప్లీట్ డెంచర్లు) తయారు చేసి అందించే ప్రత్యేక శిభిరాన్ని నిర్వహించడం విశేషంగా నిలిచింది. పూర్తి దంతాలు లేని 20 మంది వృద్దులను ముందుగా ఎంపిక చేసి ఆహ్వానించగా, వారికి ఒకే రోజులో నాణ్యమైన పూర్తి దంతాలను తయారు చేసి అమర్చారు. ఆధునిక ప్రోస్తోడాంటిక్స్ విధానాలు నిపుణుల సేవల ద్వారా తక్కువ సమయంలోనే ఉత్తమ నాణ్యతతో దంతాలు అందించడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చింది. దంతాలు పొందిన వృద్దులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ తిరిగి చిరునవ్వుతో మాట్లాడగలగడం, ఆహారాన్ని సౌకర్యంగా తీసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం వృద్దుల జీవన నాణ్యతను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషించిందని నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రోస్తోడాంటిక్స్ దినోత్సవం సందర్భంగా అకడమిక్ ప్యానల్ డిస్కషన్ నిర్వహించారు. ఇందులో ప్రోస్తోడాంటిక్స్ రంగంలో తాజా అభివృద్దులు, ఆధునిక చికిత్సా విధానాలు మరియు క్లినికల్ అనుభవాలుపై నిపుణులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. అనంతరం నిర్వహించిన క్విజ్ పోటీలలో విద్యార్థులు ఉత్సహంగా పాల్గొని తమ విజ్ఞానాన్ని ప్రదర్శించారు. ప్రోస్తోడాంటిక్స్ విభాగం అధిపతి డాక్టర్ బి.కరుణాకర్ శెట్టి మాట్లాడుతూ సేవాభావంతో నిర్వహించిన ఈ కార్యక్రమాలు ఎంతో సంతృప్తిని ఇచ్చాయని తెలిపారు.